సండే మ్యాగజైన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

26-11-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 295 పేజీలు: 10+4 వెల: 6.50

# 3 కొత్త జిల్లాలకు పచ్చజెండా

## త్వరలో పోలవరం, మార్కాపురం, మదనపల్లె ఏర్పాటు

## రాష్ట్రంలో 26 నుంచి 29కి పెరగనున్న జిల్లాలు

## కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం.. వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్పు

## మంత్రుల కమిటీ నివేదికను ఆమోదించిన సిఎం చంద్రబాబు

## కేబినెట్ ముందుకు ప్రతిపాదనలు, అనంతరం నోటిఫికేషన్

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదాన్ని తెలియచేశారు. మార్కాపురం, మదనపల్లె జిల్లాలు, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటుకు సిఎం నిర్ణయించారు. మంత్రులకమిటీ ఇచ్చిన నివేదికపై మంగళవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సిఎం ఈ మార్పు చేర్పులకు ఆమోదాన్ని తెలియచేశారు. ఈ నిర్ణయంతో మొత్తంగా రాష్ట్రంలో 29 జిల్లాలు ఏర్పడనున్నాయి. అలాగే కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకారం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల



మంగళవారం సచివాలయంలో కొత్తజిల్లాలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు జిల్లాల భౌగోళిక స్వరూపాన్ని పరిశీలించినప్పుడు, జిల్లాకేంద్రం మండల,రెవెన్యూ డిజన్ కార్యాలయాలు ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా మంత్రివర్గ ఉపసంఘం నివేదికను పరిశీలించిన తరువాత సిఎం చంద్రబాబు ఆమోదించారు.

**పోలవరం జిల్లా**

రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో రంపచోడవరం, దేవీపట్నం, వైరామవరం,గుర్తేడు,అడ్డతీగల,గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్‌లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. రంపచోడవరం కేంద్రంగా కొత్తగా ఏర్పాటయ్యే పోలవరం జిల్లాలో 3.49 లక్షల జనాభా ఉంది.

**మార్కాపురం జిల్లా**

యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కా >>2



రాష్ట్ర పండుగగా

## జగ్గన్నతోట 'ప్రభల తీర్థం'

### -మంత్రి కందుల దుర్గేష్

**రాజోలు, నవంబరు 25, ప్రభాతవార్త:** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా నిర్వహించే 'జగ్గన్నతోట ప్రభలతీర్థాన్ని' రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సిఎం చంద్రబాబు సమ్మతించారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి కోనసీమ వాసులు ఈ అంశాన్ని తీసుకువచ్చి వినతి పత్రం అందించగా మంత్రి దుర్గేష్ స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ తెలుగు వారి పెద్ద >>2

నకిలీ మద్యం కేసు:

## పోలీసు కస్టడీకి జోగి రమేష్

**విజయవాడ, నవంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో వైఎస్సార్సీ నేత జోగి రమేష్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. రేపటి నుంచి 4 రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఎక్సైజ్ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ కేసులో జోగి రమేష్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారు. ఈ కేసులో ఏ1గా ఉన్న అద్దేపల్లి జనార్దన్ రావు, ఏ2గా ఉన్న అద్దేపల్లి జగన్‌మోహన్‌రావు కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే మొదటి నుంచి ఈవ్యవహారం వెనుక జోగి రమేష్‌ఉన్నారని, ఆయన సమక్షంలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై అధికారులు ఇప్పటికే అద్దేపల్లి బ్రదర్స్‌ను >>2

## గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారు

### ఇప్పటికే రూ. 100 కోట్లు కేటాయించిన కేంద్రం

**విజయవాడ,నవంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారయింది. 2027 జూలై 23 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాల నిర్వహణకు నిర్ణయం తీసుకుంది. కేంద్రం ముందస్తుగానే గోదావరి పుష్కరాల కోసం నిధులు కేటాయింపు జరిపినట్లు సమాచారం. ఇప్పటికే రూ 100 కోట్లను పుష్కరాల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తాజాగా రైల్వే శాఖ పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన కోసం రాజమండ్రి రైల్వేస్టేషన్‌కు రూ 271.43 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. రెండేళ్ల తరువాత వచ్చే గోదావరి పుష్కరాలు అత్యంత భద్రత చర్యల మధ్య నిర్వహించేందుకు ఎపి ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. ఘాట్‌ల పటిష్టత, కొత్త ఘాట్‌ల ఏర్పాటు,దేవాలయాల అభివృద్ధి, ప్రాచీన దేవాలయాల జీర్ణోద్ధరణ,పుష్కర యాత్రీకుల బస కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

## 29 నుంచి వాయుగుండం ప్రభావం

**విజయవాడ, నవంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:**నైరుతి బంగాళఖాతం, దక్షిణ శ్రీలంక సమీపంలో ఉపరితల ఆవర్తనం అల్ప పీడనంగా మారింది. ఈ అల్పపీడనం ఉత్తర వాయువ్య దిశగా ప్రయాణించి మరింత బలపడి వాయుగుండంగామారే ఆవకాశం ఉందని విశాఖపట్నం తుఫాను హెచ్చరికల కేంద్రం అధికారి తెలిపారు. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా ప్రాంతంలో విస్తారంగా వర్షాలు పడే అవకాశాలున్నాయన్నారు. గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది దక్షిణ అండమాన్, మలక్కా జలసంధివద్ద ఏర్పడిన ఆల్పపీడనం వాయుగుండంగా మారింది. అండమాన్ ప్రాంతానికి 750 కిలో >>2



మంగళవారం మంగళగిరి విద్యార్థిని కనకపుట్లమ్మను అభినందిస్తున్న మంత్రి లోకేష్

## ప్రభుత్వ బడుల్లో మరింత నాణ్యత

### నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్

### మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థినిని అభినందించిన మంత్రి లోకేష్

**విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** అందరూ రాజ్యాంగం కల్పించిన హక్కులు గురించి మాట్లాడతారు. కానీ బాధ్యతల గురించి ఎవరూ మాట్లాడరు. హక్కులతో పాటు బాధ్యతలు కూడా ముఖ్యమని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రేపటి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైన మంగళగిరి విద్యార్థిని కూర్మాల శ్రీ కనక పుట్లమ్మను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు ఉండవల్లి నివాసానికి సదరు విద్యార్థినితో పాటు కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడారు. మంగళగిరి బిఆర్ నగర్ లోని మున్సిపల్ హైస్కూల్‌లో 8వ తర >>2

# పూర్వోదయ నిధులతో రాయల సీమ అభివృద్ధి

## రూ. 40 వేల కోట్లతో సీమరైతుల అభివృద్ధికి కార్యాచరణ

## 50 లక్షల ఎకరాల్లో ఉద్యానసాగు లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలో డిమాండ్ ఉన్న ఉద్యాన పంటల్లో 18 రకాల పంటలు రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లోనే పండుతాయని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దీన్ని అందిపుచ్చుకునేలా ఉద్యాన పంటలు సాగుచేసే రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పూర్వోదయ నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్వోదయ స్కీంలో భాగంగా రాయలసీమ ఉద్యాన పంటల అభివృద్ధిపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలో 92 క్లస్టర్ల ద్వారా రైతులకు జీవనోపాధి పెంచేలా కార్యాచరణ రూపొందించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రహదారులు, జలవనరుల ప్రాజెక్టులు, పంచాయతీ రోడ్లు లాంటి పనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు రూ.40 వేల కోట్లతో ప్రణాళిక అమలు



చేయనున్నారు. మొత్తం 5.98 లక్షల ఉద్యాన రైతులకు మరింత లబ్ది కలిగేలా ప్రణాళికపై సమీక్షించారు. అలాగే ప్రపంచ బ్యాంకు నిధులతో రాయలసీమ అభివృద్ధికి ఏయే అంశాల్లో దృష్టి సారించాలనే అంశంపై సిఎం చంద్రబాబు చర్చించారు. నీతిఆయోగ్ సిఫార్సులతో ఉమ్మడి రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలోని 9 జిల్లాల్లోని హార్టికల్చర్, రహదారులు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఆర్ అండ్ బి రోడ్లు, పంచాయతీ రాజ్ రోడ్లు వంటి అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దటం లక్ష్యంగా పెట్టుకోవాలి. సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. రాయలసీమలో మొత్తంగా 65 రకాల ఉద్యాన పంటలు పండుతుంటే.. డిమాండ్ డ్రివెన్ హార్టికల్చర్ 18 రకాల పంటలకు మంచి డిమాండ్‌ఉంది. ఈ రకాల పంటలను పండించేలా ఉద్యాన రైతులను ప్రోత్సహించాలి. అప్పుడు సీమలో ఉద్యాన పంటల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం సులువుగా ఉంటుంది. దీనికోసం రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి. రెగ్యులర్ క్రాప్స్ కంటే... భవిష్యత్తులో ప్రజల అలవాట్లకు >>2



మగళవారం అయోధ్యలో ఆవిష్కృతమైన 'ధర్మధ్వజం'

# అయోధ్యలో ఎగిరిన 'ధర్మధ్వజం'

## సిద్ధించిన రామభక్తుల సంకల్పం: ప్రధాని మోడీ

### కాషాయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధాని

### ధ్వజారోహణం కొత్త యుగానికి శుభారంభం: సిఎం ఆదిత్యనాథ్

**అయోధ్య, నవంబరు 24:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం అయోధ్యలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ఎంతోకాలంగా వేచి చూస్తున్న రామాలయ ధ్వజారోహణం ఘనంగా జరిగింది. గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ఆర్‌ఎస్ఎస్ సర్ సంఘచాలక్ మోహన్ భగవత్, ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్‌పటేల్, సిఎం యోగి ఆదిత్యనాథ్‌తో >>2



ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ

# పత్తి రైతులకు పూర్తి భరోసా

## సిసిఐ నిబంధనల సడలింపులపై కేంద్రంతో చర్చలు వేగవంతం

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

## సత్తెనపల్లి, పేరేచెర్ల పత్తి కొనుగోలు కేంద్రాలు పరిశీలన

**సత్తెనపల్లి (పల్నాడు జిల్లా), నవంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పత్తి రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖ మంత్రి మంగళవారం పేరేచెర్ల, సత్తెనపల్లిలోని సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించి, రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పత్తి తేమశాతం నమోదుతో పాటు, కొనుగోలు విధానం, యాప్ సమస్యలు, ఎల్1 నుండి ఎల్4 గ్రేడింగ్ సమస్యలపై వివరంగా పరిశీలించారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చేస్తామని రైతులకు హామీఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు. ప్రతి కిలో పత్తి కొనుగోలు అయ్యేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుంది అని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం పత్తి రైతులకు పలు కష్టాలు వర్షాలు, దిగుబడితగ్గడం, సిసిఐ కఠిన నిబంధనలు రూపంలో వచ్చాయని తెలిపారు. ఈ సంవత్సరం రాష్ట్రంలో 5 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది. దాదాపు 8 లక్షల క్వింటాళ్ల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల పత్తి నాణ్యత దెబ్బ తింది. దిగుబడి తగ్గిన రైతులకు పైగా సిసిఐ అనేక కఠిన నిబంధనలు పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులు పెరిగాయి. ముఖ్యంగా కొత్తగా అమలు చేస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3, ఎల్4 గ్రేడింగ్ విధానం రైతులకు పెద్ద భారమవుతోంది. పంటే నష్టపోయింది.. దానిపై ఇంకా నిబంధనలు పెట్టడం సరైంది కాదు. రైతులకు అన్యాయం జరగకుండా అన్ని నియమాలను పునఃసమీక్షించాలని కొద్ది రోజుల క్రితమే కేంద్రాన్ని కోరామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**కేంద్ర ప్రభుత్వంతో చర్చలు, డిసెంబరు 1 నుండి అదనపు కొనుగోలు కేంద్రాలు**

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి మంత్రి అచ్చెన్నాయుడు ఫోన్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా వివరించారు. కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి, సిసిఐ చైర్మన్, ఎండీతో నేరుగా మాట్లాడి పత్తి >>2

## గోరంట్ల గురుకుల పాఠశాలలో ఆరుగురు విద్యార్థులకు అస్వస్థత

3లో



ప్రజల సమస్యలు వింటున్న జగన్

# అవసరమైతే న్యాయ పోరాటం

## భయపడొద్దు.. నేనున్నా: ప్రజాదర్బార్‌లో జగన్

**పులివెందుల నవంబరు 25 ప్రభాత వార్త :** అధైర్య పడకండి మీకు తోడుగా నేనున్నా, సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది మనమేనని, న్యాయం కోసం పోరాటం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా దర్బారులో వైఎస్సార్సీ శ్రేణులకు తెలిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులకు చేరుకున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి హెలిప్యాడ్ దగ్గర కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, శాసనమండలి సభ్యులు రామ సుబ్బారెడ్డి, రమేష్ యాదవ్, వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఘన స్వాగతం పలికారు పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు పోరాటం చేసే దానికి సిద్ధంగా ఉన్నామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని నాయకులకు స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి, జిల్లాలోని వైసిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిరునవ్వుతో సమస్యలు వింటూ భరోసా ఇస్తూ**

ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రజల, వైఎస్సార్సీ శ్రేణుల సమస్యలను ఓపిగ్గా వింటూ , చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ తోడుగా నేనుంటానని వారికి భరోసాఇచ్చారు. ప్రజలు ఈ సందర్భంగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తానని, మనకు అన్యాయం జరిగితే న్యాయపరంగా ముందుకు వెళ్దామని, ఎవరు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలన్నారు.



మంగళవారం అయోధ్యలో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# ఎగిరిన 'ధర్మధ్వజం'

>> కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆవిష్కరించారు. సీతారాముల కల్యాణం జరిగిన మార్గశిర మాసం శుక్లపంచమిరోజున అభిజిత్ ముహూర్తంలోధ్వజారోహణ కార్యక్రమం జరగడంవిశేషం. రామ్‌లల్లా ఆలయంపై ఏర్పాటుచేసిన కాషాయ ధ్వజం త్రిభుజాకారంలో 10 అడుగుల ఎత్తు, 20 అడుగుల పొడవు ఉంది. జెండాపై ఆధ్యాత్మిక ధ్వనికి ప్రతీకగా 'ఓం' అక్షరాన్ని రాముడి సూర్యవంశ వంశానికి సూచికగా 'సూర్యుడు, కశ్యప మహర్షి మందార, పారిజాత మొక్కలను కలిపి సృష్టించిన 'కోవిదార్ చెట్టు' చిహ్నాలను ఉంచారు. వాల్మీకి రామాయణం అయోధ్య కాండలోనూ ఈ జెండా గురించి ప్రస్తావన ఉందని ప్రముఖ సాంస్కృతిక వ్యవహారాల పరిశోధకుడు లలిత్ మిశ్రా గుర్తించారు. ఆ సమాచారం మేరకే ఈ జెండాను రూపొందించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోగల పారాచ్యూట్ తయారీ సంస్థ ఈ జెండాను తయారుచేసింది. సుదీర్ఘకాలం మన్నేలా పారాచ్యూట్ గ్రేడ్ వస్త్రంతో, పట్టుదారాలతో 25 రోజుల పాటు శ్రమించి దీన్ని తీర్చిదిద్దారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తయ్యిందనే దానికి సంకేతంగా ఈ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. గతేడాది జనవరి 22న ఈ ఆలయంలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ చేశారు.

**500 యేళ్ల నాటి కల నెరవేరింది: ప్రధాని**

అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోడీ జై శ్రీరామ్ నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. శతాబ్దాల గాయాలు, బాధలు నేడు నయమైనట్లు, 500 ఏళ్ల నాటి కల నెరవేరినట్లు తెలిపారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మధ్వజం కేవలం జెండాకాదని.. భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోడీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. 2047 నాటికి దేశానికి స్వాతంత్రం వచ్చి వందేళ్లు పూర్తవుతాయని అప్పటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని మోడీ ఆకాంక్షించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోడీ అభినందనలు తెలిపారు. రామజన్మభూమి ఆలయంలో శేషావతార్ మందిరంలో మోడీ ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ప్రధాని మోడీ గర్భగుడిలో బాలరాముడికి హారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు అయోధ్యలో ధ్వజారోహణం కొత్త యుగానికి శుభారంభమని యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రామభక్తులకు ఇది ఎంతో శుభదినమని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణంతో అయోధ్యకు అనుసంధానం పెరిగిందన్నారు. అయోధ్య బాలరాముడి గర్భగుడిపై కాషాయ వర్ణంలోని ధర్మ ధ్వజాన్ని ఎగురవేసిన ప్రధాని మోడీకి, ఉత్తర్‌ప్రదేశ్ ప్రజల తరఫున యోగి ఆదిత్యనాథ్ అభినందనలు తెలిపారు.

**ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును ఇచ్చిన ధ్వజం శిఖరమెక్కింది: ఆర్ఎస్ఎస్ చీఫ్**

భారతీయుల కల నెరవేరిన రోజు అని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. రామ మందిరం కోసం ఎంతో మంది త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఈ నిర్మాణం కోసం ఎంతో మంది ఆశతో ఎదురుచూశారని, వారి సంకల్పం నేటితో నెరవేరిందన్నారు. ప్రపంచానికి శాంతి, శ్రేయస్సును వ్యాపింపజేసిన రామరాజ్య ధ్వజం ఇప్పుడు శిఖరంపై కూర్చుందని అన్నారు. ధ్వజం అనేది ఒక చిహ్నం అని పేర్కొన్నారు.

# కొత్త జిల్లాలకు పచ్చజెండా

>> పురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. మార్కాపురం రెవెన్యూ డివిజన్ లోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు,తర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్ లోని హనుమంతుని పాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాల్లో ఉండనున్నాయి. మొత్తం 11.42 లక్షల జనాభాతో ఈ జిల్లా ఏర్పాటు కానుంది.

**మదనపల్లి జిల్లా**

మదనపల్లి, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల్లోని మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా మదనపల్లి జిల్లా ఏర్పాటు కానుంది. మదనపల్లి రెవెన్యూ డివిజన్ లోని మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం, తంబళ్లపల్లె, ములకల చెరువు, పెదమండ్యం, కురబలకోట, పీటీ సముద్రం, బీరొంగి కొత్తకోట, చౌడేపల్లె, పుంగనూరు మండలాలు, అలాగే పీలేరు డివిజన్ లోని సదుం, సోమల, పీలేరు, గుర్రంకొండ, కలకడ, కంభంవారి పల్లె, కలికిరి, వాల్మీకిపురం మండలాలు ఉండనున్నాయి. మొత్తం 11.05 లక్షల జనాభాతో కొత్త జిల్లా ఏర్పడనుంది.

**రెవెన్యూ డివిజన్లలో మార్పు చేర్పులు**

శ్రీకాకుళం జిల్లా పలాస డివిజన్‌లోని నందిగాం మండలాన్ని టెక్కలి డివిజన్‌లో కలిపేందుకు మంత్రుల కమిటీ చేసిన సిఫార్సుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని పాయకరావు పేట యలమంచిలి నియోజకవర్గాల్లోని మండలాలతో కొత్తగా నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. కాకినాడ డివిజన్‌లోని సామర్లకోట మండలాన్ని పెద్దాపురం డివిజన్‌లో విలీనం చేసేందుకు ఆమోదం తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గంలోని మండపేట, రాయవరం, కపిలేశ్వరపురం, మండలాలను రాజమహేంద్రవరం డివిజన్‌లో కలపాలని నిర్ణయం తీసుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని పెనుగొండ మండలాన్ని ఇక నుంచి వాసవీ పెనుగొండ మండలంగా పేరు మార్చనున్నారు. బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపనున్నారు. దీంతో పాటు అద్దంకి, దర్శి నియోజకవర్గాల్లోని మండలాలను కలుపుతూ కొత్తగా అద్దంకి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. ప్రస్తుతం కనిగిరి రెవెన్యూ డివిజన్‌లో ఉన్న మర్రిపూడి, పొన్నలూరు మండలాలను కందుకూరు రెవెన్యూ డివిజన్‌లో కలపనున్నారు. కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో విలీనంచేయనున్నారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూర్, సైదాపురంలను తిరుపతి జిల్లా గూడురు డివిజన్‌లో విలీనం చేయనున్నారు. పలమనేరు డివిజన్‌లోని బంగారుపాళ్యంను చిత్తూరు డివిజన్ లో కలుపనున్నారు. సదుం, సోమల, పీలేరు, గుర్రం కొండ, కలకడ, కేవీ పల్లి, కలికిరి, వాల్మీకిపురం మండలాలతో పీలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది. పలమనేరు డివిజన్‌లోని చౌడేపల్లి, పుంగనూరు మండలాలను మదనపల్లి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయనున్నారు. కడప జిల్లాలోని ఒంటిమిట్ట, సిద్ధవటంలను రాజంపేట రెవెన్యూ డివిజన్‌లో కలపనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిరను కొత్త రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయనున్నారు. కదిరి డివిజన్‌లోని ఆమడగూరు మండలాన్ని పుట్టపర్తి రెవెన్యూ డివిజన్‌లో విలీనం చేయనున్నారు. పుట్టపర్తి డివిజన్ లో ఉన్న గోరంట్ల మండలాన్ని పెనుకొండ డివిజన్‌లో కలపనున్నారు. నంద్యాల జిల్లా డోన్ రెవన్యూ డివిజన్‌లోని బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల నంద్యాల డివిజన్‌లోని సంజామల, కొలిమిగుండ్ల మండలాలతో కొత్తగా బనగానపల్లె రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కానుంది.

**తొమ్మిది జిల్లాల్లో ఎలాంటి మార్పులూ లేవు.**

మంత్రుల కమిటీ సిఫార్సులతో కొత్తగా ఏర్పాటు చేసే జిల్లాలు, రెవెన్యూ డివిజన్లతో ప్రస్తుతం ఉన్న 17 జిల్లాల్లో మార్పు చేర్పులు చోటు చేసుకున్నాయి. మిగతా 9 జిల్లాలు విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పలనాడు, అనంతపురం జిల్లాల్లో ఎలాంటి మార్పులు జరగలేదు. మంత్రుల కమిటీ చేసిన ఈ ప్రతిపాదనలు వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చించనున్నారు. మంత్రివర్గం ఆమోదం అనంతరం కొత్త జిల్లాల ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ల మార్పు చేర్పులపై అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది.

# పోలీసు కస్టడీకి జోగి రమేష్

>> రెండు సార్లు విచారించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఈ స్కామ్‌లో జోగి రమేష్ పాత్రపై జనార్దన్ రావు, జగన్‌మోహన్ రావు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేశారు. ఈ పరిణామల నేపథ్యంలో జోగి రమేష్‌ను 10 రోజుల పాటు కస్టడీ కోరుతూ ఎక్సైజ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. విచారించిన న్యాయస్థానం 4 రోజుల పాటు విచారించేందుకు అనుమతి ఇచ్చింది.

ఎపి లిక్కర్ స్కామ్‌లో జోగి రమేష్ కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఎపి ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు జోగి రమేష్ నకిలీ మద్యం గురించి వార్తలను లీక్ చేసినట్లు తేలింది. దీంతో పోలీసులు దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారు. జోగి రమేష్ నకిలీ మద్యం తయారీకి ఆదేశించారని, ఆ సమాచారాన్ని వైఎస్సార్సీ మీడియాకు లీక్ చేశారని అధికారులు నిర్ధారించారు. జోగి రమేష్ సూచనల మేరకే తాము నకిలీ మద్యం తయారు చేసినట్లు జనార్దన్ రావు పోలీసుల ముందు అంగీకరించాడు.



మంగళవారం రాజోలు పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్‌కు వినతపత్రం అందజేస్తున్న దృశ్యం

# జగ్గన్నతోట 'ప్రభల తీర్ధం'

>> పండుగగా జరుపు కునే సంక్రాంతిని పురస్కరించుకొని ఏటా లక్షలాది మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే జగ్గన్న తోట ప్రభల తీర్థ మహోత్సవానికి ప్రత్యేకత ఉందన్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, పర్యాటక మంత్రిగా తాను, సృజనాత్మక, సాంస్కృతిక సమితి ఛైర్ పర్సన్ తేజస్విని పొడపాటి వేర్వేరు సందర్భాల్లో 450 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రభల ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని సిఎం దృష్టికి తీసుకెళ్లామని గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రభల తీర్థాన్ని త్వరలోనే పూర్తిస్థాయిలో రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సిఎం వెంటనే సమ్మతించారని స్పష్టం చేశారు. ప్రతి ఏటా కన్నుల పండువగా జరిగే ఈ ఉత్సవానికి రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి భక్తి పారవశ్యంలో మునిగి తేలుతారన్నారు. ఎన్నో తరాల నుండి సంప్రదాయంగా వస్తోన్న ఈ ప్రభల తీర్థం జరిగేసమయంలో పండుగ వాతావరణం నెలకొని అధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు. వీటన్నింటితో పాటు కోనసీమ వాసుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఏకాదశ రుద్రులతో పాటు వివిధ రూపాలతో తీసుకువచ్చే జగ్గన్నతోట ప్రభల తీర్థ అద్భుత ఘట్టాన్ని అందరం కలిసి ఘనంగా నిర్వహించుకుందామని, అదే విధంగా ప్రపంచానికి చాటి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# పత్తి రైతులకు పూర్తి భరోసా

>> కొనుగోలు నిబంధనల సడలింపులు చేయాలని కోరినట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా కేంద్రమంత్రి స్థాయిలో మాట్లాడి, ఒకసారి ప్రభుత్వం ఎంఎస్పీ ప్రకటించిన తర్వాత రైతుకు కొత్త నిబంధనలు పెట్టే అవకాశం ఉండకూడదు అంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న మిల్లులతో పాటు అదనంగా మరిన్ని మిల్లులు తక్షణం ఓపెన్ చేయండి అని సిసిఐ ఎండికి కేంద్ర మంత్రి రామ్మోహన్ కోరడంతో కొనుగోలు వేగవంతానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని, ప్రతిస్పందనగా సిసిఐ ఎండి నుంచి డిసెంబరు 1 నుంచి అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ చేస్తాం అన్న హామీ ఇచ్చటినట్లు తెలిపారు. పేరేచెర్ల సెంటర్‌లో ఒక మిల్ అదనంగా, సత్తెనపల్లిలో అన్ని మిల్లులు పూర్తిగా ఓపెన్ కానున్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరం తడిసిన పత్తి కారణంగా తేమ శాతం పెరగడంతో, 12 నుండి 18 వరకు తేమ ఉన్న పత్తిని కూడా సిసిఐ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు, ప్రతి రైతుకి న్యాయం జరుగుతుందనే పూర్తి హామీ ఇచ్చారు. పత్తి విక్రయం కోసం ఎవరూ ఇబ్బంది పడకుండా అన్ని శాఖలతో సమన్వయం చేస్తున్నారు. రైతులు కూడా నాణ్యమైన పంటలు పండించాలి, డిమాండ్ ఉన్న పంటల వైపు ముందుగా ప్రణాళికతో వెళ్లాలి అని సూచించారు.

# 29 నుంచి వాయుగుండం ప్రభావం

>> మీటర్ల దూరంలో ఈ వాయుగుండం కొనసాగుతోంది. రాబోయే రెండురోజుల్లో పశ్చిమ వాయువ్య దిశగా పయనించి, మరింతగా బలపడుతుంది. దీని ప్రభావంతో నవంబరు 29 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు విశాఖపట్నం తుఫాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. ప్రస్తుతం ఈ వాయుగుండం మలేసియాలోని జార్జ్‌టౌన్‌కు 70 కి.మీ. దూరంలోనూ, ఇండోనేసియాలోని కుటామక్మూర్‌కు 290 కి.మీ. దూరంలోనూ, అండమాన్ నికోబార్ దీవులకు 750కి.మీ. దూరంలోనూ కేంద్రీకృతమై ఉంది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తమై వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌కు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌తో సహా ఏడుగురు నిందితులకు విజయవాడ ఏక్సైజ్ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. నకిలీ మద్యం కేసులో వైకాంగ్రెస్ పార్టీ నేత,మాజీ మంత్రి జోగి రమేష్, అతని సోదరుడు జోగి రాము,. అద్దేపల్లి జనార్దన్‌రావుతో మరో నలుగురు నిందితు రిమాండ్ మంగళవారంతో ముగిసింది.దాంతో ఇవాళ వారిని విజయవాడ ఏక్సైజ్ పోలీసులు కోర్టులో హాజరు పరిచారు.దీంతో నిందితుల రిమాండ్‌ను డిసెంబరు 9 వరకు పొడిగిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# రాయల సీమ అభివృద్ధి

>> అనుగుణంగా పంటలు పండించాల్సి ఉంటుంది. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో ఉత్పత్తి, టేబుల్ వెరైటీలను పండించి ఆ పంటలకు విలువ జోడించాలి. అప్పుడే రైతులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. మైక్రో ఇరిగేషన్‌ద్వారా ఈ ఉద్యాన పంటలకు నీటిని అందించాలి. హార్టికల్చర్ జోన్లుగా తీర్చిదిద్ది ప్రోత్సాహకాలు కల్పించాలి. ఆర్గానిక్ సేద్యం ద్వారా ఉద్యాన పంటలు పండించాలి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఉద్యాన పంటలు పండిస్తే అది రైతులకు మేలు కలుగుతుంది. ఆక్వా రంగం తరహాలోనే ఉద్యాన రంగం కూడా భవిష్యత్తులో అగ్రస్థానానికి చేరుతుంది. ఈ 9 జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న 10 రకాల ఉద్యాన పంటలతో పాటు...డిమాండ్ ఉన్న మరో 8 పంటలను కూడా పండించేలా చర్యలు తీసుకోండి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**అంతర్జాతీయ మార్కెట్‌కు సీమ ఉత్పత్తులు..**

"50 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల ద్వారా పెద్ద ఎత్తున రైతులకు ప్రయోజనం కలుగుతుంది. 18 ముఖ్యమైన పంటలను లక్ష్యంగా చేసుకుని వాటికి మంచి సాగు సదుపాయాలు కల్పించటం, రవాణా, లాజిస్టిక్స్, మార్కెటింగ్, కోల్డ్ చైన్‌లాంటి మోలిక సదుపాయాలుకల్పించాలి. దుబాయ్ లాంటి ప్రాంతాలకు ఎయిర్ కార్గోద్వారా రవాణా చేయగలగాలి. దుబాయ్ నుంచి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు పండ్లను రవాణా చేసే అవకాశం ఉంటుంది. స్పెషల్ కార్గోగా ఈ పండ్లను అంతర్జాతీయ మార్కెట్లకు తరలిస్తే రైతులు, ఈ ప్రాంత భవిష్యత్ మారిపోతుంది. రాయలసీమ ప్రాంతంలో ఇంకా కవర్ కానీ గ్యాప్స్‌ను గుర్తించి అక్కడకూ నీటి సరఫరా కోసం ఎంత వ్యయం అవుతుందో అంచనా వేయండి. రాయలసీమకు మంచి రహదారులువచ్చాయి. మారుమూల ప్రాంతాలను కలుపుతూ మరికొన్ని రహదారులు రావాల్సి ఉంది. తద్వారా మార్కెటింగ్ మెరుగుపడుతుంది. ఉద్యాన పంటల సాగు మొదలుకుని మార్కెటింగ్ వరకు వివిధ ప్రాజెక్టులను చేపడుతున్నాం. ఈమేరకు మొత్తంగా రూ.14,800 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఖర్చు పెట్టబోతున్నాం. ఇందులో సబ్సిడీ రూపంలో రూ.9,000 కోట్లు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఈ విషయం రైతులకు అర్థమయ్యేలా చెప్పాలి. అరటి, చీనీ, బొప్పాయి, దానిమ్మ, మామిడి, ఉల్లి, టమోటా, మిరప, నిమ్మ లాంటి వివిధ ఉద్యాన పంటలపై ఫోకస్ పెట్టాలి"అని సీఎం వివరించారు. ఈ సమీక్షలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల భూగర్భ జలాలు రాయలసీమలో మెరుగ్గా ఉన్నాయనే ప్రస్తావన వచ్చింది. హంద్రీనీవా సహా వివిధ ప్రాజెక్టుల ద్వారా నీటిని సరఫరా చేస్తుండడం వల్ల సీమలో ఉద్యాన సాగు గతంతో పోల్చుకుంటే సులభతరం అయిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అభిప్రాయపడ్డారు. పంటలు చక్కగా పండడం వల్ల ఓవైపు రైతులకు ఆదాయం రావడంతోపాటు... భూముల రేట్లు పెరిగాయని దానికి తమ ప్రాంతమైన ఉమ్మడి అనంతపుర జిల్లానే ప్రత్యక్ష ఉదాహరణ అని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక, వ్యవసాయ, హార్టికల్చర్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**వారం - వర్జ్యం**

26-11-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
షష్ఠి రా.11.59
శ్రవణ రా.1.30,అనూరాధ కార్తె
వర్జ్యం : తె.5.40-7.20
దు.ఉ.11.33-12.18
రాహుకాలం - మ.12.00-1.30

**వార్తాఫలం**

**మేషం:** బంధువులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహనాలు, స్థలాలు, గృహం కొనుగోలు యత్నాలు సాగిస్తారు.

**వృషభం:** ప్రముఖులను కలుసుకుని ముఖ్యమైన విషయాలపై సంప్రదింపులు జరుపుతారు. మీరు చెప్పిందే వేదంగా ఉంటుంది.

**మిథునం:** శత్రువర్గం మరింత విజృంభించకుండా జాగ్రత్తలు తీసుకోగలుగుతారు. నరఘోష అధికంగా ఉంటుంది.

**కర్కాటకం:** బాధ్యతలు నెరవేర్చి ప్రశంసలు పొందుతారు. విద్యార్థులు అదిక శ్రమను కనబరచ వలసి ఉంటుంది.

**సింహం:** వివాదాలతో కన్నా సామరస్యంగా వ్యవహరించడం వల్లనే పనులు సానుకూల పడతాయి. వాహన యోగం కలదు.

**కన్య :** మరుగున పడిన సమస్యలు ఒక్కొక్కటిగా ముందుకు వస్తాయి. అయితే పరిష్కార మార్గాలు వెనువెంటనే లభిస్తాయి.

**తుల :** దూరప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవడం మంచిది. అపురూపమైన వస్తువులు సేకరిస్తారు. వస్త్రలాభం కలుగుతుంది.

**వృశ్చికం:** కీలకమైన వ్యవహారాలలో తీసుకునే నిర్ణయాలు, పెట్టుబడులు వంటి అంశాలు వాయిదా వేయండి.

**ధనుస్సు:** ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. వ్యవహారాలలో పురోగతి ఉంటుంది. స్థిరాస్తిని వృద్ధి చేసుకుంటారు.

**మకరం:** ఉద్యోగంలో చికాకులు తొలగుతాయి. కారణం లేకపోయినా మనస్సు మారుమూలలో అప్రశాంతత.కాంట్రాక్టులు చివరిలో దక్కించు కొంటారు.

**కుంభం:** ప్రకటనలు లాభిస్తాయి. ప్రచార మాధ్యమాలకు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తారు. ప్రయాణాలు సౌకర్యంగా వుంటుంది.

**మీనం:** ఏదో సాధించాలి ! ఎంతో చేయాలనే తపనను కలిగి ఉంటారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి. వస్త్రలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కంగుతిన్న కర్రెగుట్టలు!

## 10 వేల మంది భద్రతా బలగాలతో రెండు మూడు నెలలపాటు ఉధృతంగా 'సెర్చ్'

## ఎన్‌కౌంటర్లలో 30 మంది పైగా మృతి

## లొంగిపోయిన కొన్ని డజన్ల మంది

**చర్ల,నవంబరు 25,(ప్రభాతవార్త):** చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన నారాయణపూర్ కాంకేర్ దంతెవాడ బీజాపూర్ సుకుమా జిల్లలో గత నాలుగు దశాబ్దాలుగా ఎదురులేని శక్తుగా ఏకచక్రాదిపత్యంతో అక్కడి ప్రభుత్వంతో పాటు జనతర ప్రభుత్వం ఏర్పాటు సామాంతర పాలన సాగించిన మావోయిస్టులకు నేడు గడ్డు పరిస్థితులు ఎదురౌతున్నాయి.కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టుల నిర్మూలన చివరి అంఖానికి చేరిందని చెప్పవచ్చు గత రెండేళ్ల కాలంలో మావోయిస్టుల ఏరివేతకు ప్రణాళికా బద్దంగా అడుగులు వేసింది.నక్సల్స్ ప్రభావిత జిల్లాలలో ప్రతి మూడు కిలోమీటర్ల కు ఫార్వడింగ్ ఆపరేషన్ బేస్ (ఎఫ్ ఓ బి)లను ఏర్పాటు చేసారు.ఆయా క్యాంపుల ద్వారా నిత్యం సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది.మరోవైపు మావోయిస్టు ప్రభావిత ప్రాంతలైన అబూజ్ మఢ్ నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో వరుస సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.మరోవైపు తెలంగాణా సరిహద్దు ప్రాంతాలలో బేస్‌ల ఏర్పాటు చేసి మావోయిస్టులపై ముప్పేట దాడిచేసారు.ఈ క్రమంలో వరుస ఎన్ కౌంటర్లు జరిగి అనేక మంది మావోయిస్టు కేంద్రకమిటి సభ్యులు అగ్రనేతలు మృతిచెందారు.ఉద్యమాన్ని నడిపించే ముఖ్యనేత నంబాల వంటి నాయకులు మృతిచెందారు.ఇక ఒకే ఒక్క షెల్టర్ జోన్ గా ఉన్న కర్రిగుట్టల్లో మావోయిస్టు నేతలు కేడర్ తలదాచుకోవాల్సిన పరిస్దితులు ఉత్పన్న అవ్వడంతో ఆపరేషన్ కర్రిగుట్టలు చేపట్టారు.ఆపరేషన్ కర్రిగుట్టలుమావోయిస్టులే లక్షంగా చేసుకోని కేంద్ర బలగాలు రంగంలోకి దిగాయి.కర్రిగుట్టలను టార్గట్ చేసి సిఆర్ పిఎఫ్ కోబ్రా డిఆర్జీ ఎస్టీఎఫ్ బలగాలు సూమారు మూడు రెండునెలలపాటు 10 వేల మంది భద్రతా బలగాలతో భారీ ఆపరేషన్ చేపట్టింది.

కర్రిగుట్టలు 280 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం చత్తీసగఢ్ తెలంగాణ రాష్రాలలో విస్తరించి ఉండటం నిటారైన గుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్‌గా మారింది.ఆపరేషన్ జరిగిన రెండు నెలలపాటు హెలికాప్టర్లు డ్రోన్లు ధర్మల్ ఇమేజింగ్ వంటి అత్యాధుని పద్దతిలో నిఘా ఉంచి ఆపరేషన్ నిర్వహించారు. ఆ ఆపరేషన్ వేసవికాలం కావడంతో అక్కడ కూబింగ్ భద్రతా బలహాలకు సవాల్ గా మారింది.ఎంతో మంది అనార్యంపాలైనా సెర్చ్ ఆపరేషన్ కొనసాగించారు.ఎన్ కౌంటర్లో ముప్పైకి పైగా మావోయిస్టులు మృతిచెందారు.ఆపరేషన్ కొనసాగుతుండగానే పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టింది.కేంద్ర ప్రభుత్వం దీంతో కర్రిగుట్టల్లో ఉన్న భద్రతా బలగాలను వెనక్కి రప్పించింది.దీని వలన మావోయిస్టులకు కొంత ఉపశమనం కలిగింది.కర్రిగుట్టల్లోని గుహల్లో దాగి ఉన్న నక్సల్స్ ఇక మనుగడ కష్టతరం అని భావించి లొజగుబాటు ఉపక్రమిజచారు.మరికొందరు అనేక ధఫల్లో జరిగిన ఎన్ కౌంటర్లలో మృతిచెందగా కేంద్ర కమిటి సభ్యులు ఆశన్న మల్లోజులు రాష్ట్ర కమిటి సభ్యులు చంద్రన్న బండి ప్రకాష్ ఆజాద్ మరికొందరు ముఖ్యనేతలు వివిధ కేడర్లకు చెందిన నాయకులు సభ్యులు భారీగా లొంగిపొయారు.అయితే ఆపరేషన్ కర్రిగుట్టల సమయంలో అక్కడ బేస్ క్యాంపుల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో సాధ్యపడలేదు.

వర్షాకాలంలోను సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన బలగాలు సత్ఫలితాలు సాదించారు.కర్రిగుట్టలను షెల్డర్ జోన్ ఏర్పాటు చేసుకొని మరికొంత మంది మావోయి స్టులు ఉన్నారని వారిని సైతం కట్టడి చేసేందుకు నూతనంగా రెండు బేస్‌ల నిర్మాణం చేపట్టగా నూతనంగా వాజేడులో మరోబేస్‌ను ఏర్పాటుచేసింది కేంద్ర ప్రభుత్వం ఆయా బేస్‌ల ద్వారా కర్రిగుట్టల్లో సెర్చ్ ఆపరేషన్ భద్రతా బలగాలకు సులభతరం కాగా మావోయిస్టుల మనుగడ మరింత ప్రశ్నార్థకంగా మారనుంది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 30 నాటికి మావోయిస్టు రహిత దేశం చూస్తారని ప్రకటించిన గడువులోపే మావోల అంతం తప్పగా అన్న సందేహాలు విష్లేషకుల్లో వ్యక్తం అవుతుండగా మావోల అంతం సాద్యంకాదని ఉద్యమానికి అంతం ఉండదని మారో మార్గంలో నూతన విప్లవానికి నాంది పలుకుందని మేధావి వర్గాల వాదనలు వినిపిస్తున్నారు.

# తెలంగాణలో మోగిన పంచాయతీ నగారా

## డిసెంబరు 11,14,17 తేదీల్లో ఎన్నికలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు 25:** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగరా మోగింది. ఈ మేరకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలుల్లోకి వచ్చింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలను వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాల్లో 564 మండలాల్లో 12,728 సర్పంచ్ స్థానాలకు, 1,12,242 వార్డు స్థానాలకు మొత్తం 3 విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు ఎస్ఈసీ చెప్పారు. పంచాయతీ ఎన్నికలను డిసెంబర్ 11, 14, 17వ తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లుగా రాణి కుముదిని వివరించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించి, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని వెల్లడించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నియమావళి (కోడ్)అమల్లోకి వస్తుందని రాణి కుముదిని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1 కోటీ.66 లక్షల 55వేల 186 మంది ఉన్నారు. అందులో 81లక్షల 42వేల 231 మంది పురుషులు, 85లక్షల 12వేల 455 మంది మహిళలు,ఇతరులు 500 మంది ఉన్నారు.

# ప్రభుత్వ బడుల్లో మరింత నాణ్యత

>> గతి చదువుతున్న శ్రీ కనకపుట్లమ్మ పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికైంది.

**నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్**

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. "రాజ్యాంగ దినోత్సవం రోజున విద్యార్థులతో మాక్ అసెంబ్లీ నిర్వహణకు సిఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకోవడం జరిగింది. నేటి విద్యార్థులే రేపటి మా భవిష్యత్. సిఎం చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ కూడా యువశక్తి గురించి మాట్లాడుతున్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషిచేస్తున్నాం. అమ్మకు చెప్పకూడని పనులు చేయకూడదని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు విలువల విద్యాసదస్సు కార్యక్రమంలో చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తాం. విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులుగా మారాలి. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. ప్రతి ఏడాది స్టూడెంట్ మాక్ అసెంబ్లీ నిర్వహిస్తాం. మిమ్మల్ని చూసి మరో పదిమంది విద్యార్థులు స్ఫూర్తి పొందుతారు" అని మంత్రి అన్నారు. రేపటి మాక్ అసెంబ్లీలో మాకేమైనా సలహాలు, సూచనలు ఇస్తున్నారా అని మంత్రి సరదాగా వ్యాఖ్యానించారు. రేపటి కార్యక్రమానికి సిఎం, స్పీకర్ హాజరవుతున్నారని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్టూడెంట్ మాక్ అసెంబ్లీకి ఎంపికకావడం పట్ల చాలా ఆనందంగా ఉందని, ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని విద్యార్థిని పేర్కొన్నారు. గతంలో కంటే ప్రభుత్వ పాఠశాలలో భోజనం బాగుందని తెలిపారు. మంత్రి స్పందిస్తూ.. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుచేస్తామని చెప్పారు.

**మంగళగిరి నా కుటుంబంలా మారిపోయింది**

ఈ సందర్భంగా విద్యార్థిని కుటుంబ యోగక్షేమాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంగళగిరి 11వ వార్డులో నివాసం ఉండే విద్యార్థిని తండ్రి రాము పుట్టుకతో దివ్యాంగుడు. ట్రై స్కూటీపై కూరగాయలు విక్రయిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన ఇద్దరు కుమార్తెలకు తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం అందిందని, తనకు రూ.6 వేల పెన్షన్ వస్తోందని విద్యార్థిని తండ్రి రాము తెలిపారు. కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి తన కుటుంబంలా మారిపోయిందని, మరింత బాధ్యత పెరిగిందని చెప్పారు. విద్యార్థిని శ్రీ కనకపుట్లమ్మ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షి ంచారు. మంత్రి నారా లోకేష్‌ను కలవడం పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం



## మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు.. సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మగౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలా కాలం తర్వాత కూడా.. ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం (జెండా ఎగురవేయడం) కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

## అన్ని సంక్షేమ హాస్టళ్లలో ఆర్వో ప్లాంట్లు



**సంక్షేమశాఖలకు ప్రత్యేకంగా కమాండ్ కంట్రోల్ రూమ్**
**ప్రతి విద్యార్థి బ్లడ్ శాంపిల్స్, హాస్టల్లలో వాటర్ శాంపిల్స్ తీసుకోండి**
**: సిఎం చంద్రబాబు ఆదేశం**

**విజయవాడ, నవంబర్ 25, ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లల్లో తనిఖీలను మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు తమ విధి నిర్వహణలో భాగంగా చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లోని మంచి నీటి సరఫరా, పారిశుధ్యం, ఇతర సదుపాయాలపై మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్షి ం చారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి మాట్లా డుతూ "సంక్షేమ శాఖ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో పారిశుద్ధం నూటికి నూరు శాతం నిర్వహించాలి. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదన్నారు. ఇటీవల కాలంలో హాస్టళ్లల్లో జరిగిన తప్పిదాలు మళ్లీ రిపీట్ కాకూడదు. అలాంటివి పునరావృతమైతే... ఏం జరిగిందని తెలుసుకునేది ఉండదన్నారు.. నేరుగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. 20 శాతం హాస్టళ్లల్లో టాయిలెట్ల నిర్మాణం ఇంకా జరపాల్సి ఉంది. ఈ టాయిలెట్ల నిర్మాణం కోసం అవసరమైన రూ.40 కోట్లు విడుదల చేస్తాం. టాయిలెట్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్లు లేకుండా హాస్టళ్లు ఉండడం సరి కాదు. గత ప్రభుత్వం చేసిన నిరక్ష్యం వల్ల ఇవన్నీ జరిగాయి. ఆర్వో ప్లాంట్లు లేని ప్రతి హాస్టల్లోనూ... ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. డాక్టర్లతో విద్యార్థులకు రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించాలి. హాస్టళ్లలోని 4.17 లక్షల మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి సమస్యలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి చికిత్సలు అందించాలి. బడుగు విద్యార్థులకు చేసే సాయాన్ని బాధ్యతగా తీసుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో హాస్టళ్లు పెట్టారు. దీనికి విఘాతం కల్గించేలా అలక్ష్యం చేస్తే ఊరుకునేదే లేదు. హాస్టళ్లల్లో పరిస్థితి పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటనల చేపట్టడంతో పాటు పరిస్థితులపై నిత్యం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించుకోవాలి. సంక్షేమ రంగానికి చెందిన శాఖలన్నీ కలిపి ఉమ్మడిగా ఓ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలి. అన్ని హాస్టళ్లల్లోని విద్యార్థులకు డిజిటల్ హెల్త్ రికార్డ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వైద్య పరీక్షలు నిర్వహించే సందర్భంగా విద్యార్థు ల్లో ఏమైనా ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే... ఆ అనారోగ్య సమస్యలకు గల మూలాలను విశ్లేషించాలి. దానికి అనుగుణంగా వైద్యం అందేలా చూడాలి. ఏజెన్సీ ప్రాంతాల్లోని హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా ప్రత్యేక కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇప్పించండి. బాలుర హాస్టళ్లల్లోని వారికి మగ కౌన్సిలర్ల ద్వారా... బాలికల హాస్టళ్లోని వారికి మహిళా కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునే ఆత్మ స్థైర్యంతో

## ఉద్యాన పంటలు ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరులు - మంత్రి పయ్యావుల



**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:**'రాయలసీమ రైతులకు మరింత ఆదాయం పెరగాలంటే ఉద్యాన పంటల సాగును మరింత విస్తృతం చేయాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.ఉద్యాన పంటలు ప్రభుత్వ ఆదాయానికి కీలక వనరులేనని చెప్పారు. .ఉద్యాన పంటల సమాచారం అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని పయ్యావుల మీడియాతో మాట్లాడుతే తెలిపారు. కోనసీమలో వరి సాగు చేసే రైతుల కన్నా రాయలసీమలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు ఆదాయం ఎక్కువ వస్తోంది.రెండు ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేసి రూ.కోట్లలో ఆదాయం పొందిన వారూ ఉన్నారు. రూ.లక్షల్లో ఆదాయం పొందిన రైతులూ ఉన్నారు. ఆర్గానిక్ పంటలతో రాబడి ఎంతో బాగుంది..తెలంగాణ,తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాలను అనుకుని రాయలసీమ ఉంది. ఇది ఎంతో అనుకూలాంశం ఉద్యాన పంటల ఉత్పత్తులను ఆయా రాష్ట్రాలకు ఎగుమతి చేయవచ్చు. కొన్ని ఉద్యాన పంటలకు విదేశాల్లో ఎంతో డిమాండ్ ఉంది. ఆ పంటల సాగు చేపట్టడం వల్ల విదేశాలకు ఎగుమతి చేస్తే మంచి ఫలితాలు వస్తాయిఇప్పటికే సీమలో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో సాగునీటిని అందిస్తున్నాం. ఆ నీటిని సద్వినియోగం చేసుకొని పంటలే కాదు పండ్ల తోటల పెంపకం చేపట్టాలి. అధికారులు సైతం ఈ విషయంలో అక్కడి రైతులకు అవగాహన కల్పించాలి సీమలో మరింత అభివృద్ధి జరిగేందుకు అవసరమైన అనిన వనరులూ ఉన్నాయి. ఇప్పటికే అనేక పరిశ్రమలు,కంపెనీలను ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తోంది. దీనికి తోడు పండ్ల ఎగుమతుల ద్వారా చక్కని ఆదాయం పొందొచ్చు' అని. సోమవారం ఆయన రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక,ఇతర శాఖల అధికారులతో సమావేశమయ్యారు. రాయలసీమ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు..కియా పరిశ్రమ వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలో జీఎస్‌డీపీ పెరిగింది. పరిశ్రమల వల్లే కాదు.

## సిమ్‌కార్డులు దుర్వినియోగమైతే కఠిన చర్యలు : టెలికాం శాఖ

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మొబైల్ వినియోగదారులకు టెలికం శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. తమ పేరుతో ఉన్న సిమ్ కార్డుల దుర్వినియోగం జరిగితే అందుకు వినియోగదారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సైబర్ మోసాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సిమ్ కార్డులను వాడినట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. తమ గుర్తింపుతో అనుసంధానమైన సిమ్ కార్డులు, పరికరాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఐఎంఈఐ నంబర్లను మార్ఫింగ్ చేసిన ఫోన్లను వాడకూడదని కోరింది.

## హోంగార్డు అసభ్య ప్రవర్తన - సస్పెన్షన్ వేటు

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** హోం గార్డ్ (304) బి.అజయ్ కుమార్ అసభ్య నృత్యాలు చేస్తూ అనుచిత ప్రవర్తన కలిగి పోలీస్ శాఖ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించడంతో అతడిపై క్రమశిక్షణ చర్యలకు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో పాల్గొనవలసిన హోం గార్డ్ అసభ్య నృత్యాలు చేస్తూ ఆ వీడియోలు సామాజిక మాధ్యమాల వేదికగా విస్తృతంగా వ్యాప్తి చేయడంతో ఆ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. వాటిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఆ వీడియోల ద్వారా ప్రచురితమవుతున్న వార్త నిజ నిర్ధారణ కావడంతో మంగళవారం హోం గార్డు అజయ్ కుమార్ ను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతి పోలీస్ సిబ్బంది, అధికారుల ప్రవర్తన పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేలా ఉండాలి కానీ అప్రతిష్టకు గురి చేసేలా ఎవరు వ్యవహరించినా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడేదిలేదని, మంచి విధి నిర్వహణ కనపరిస్తే ఏ విధంగా అభినందిస్తామో, అలాగే విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరించినా అంతే కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ హెచ్చరించారు.

## మరో గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలి : సిపిఎం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాత వార్తప్రతినిధి:** పాలనా సౌలభ్యం, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని చింతూరు, రంపచోడవరం, పోలవరం రెవెన్యూ డివిజన్లను కలిపి ప్రత్యేక గిరిజన జిల్లాగా ఏర్పాటు చేయాలనే తీర్మానాన్ని సిపిఐ(యం) కమిటీ ఆమోదించింది. విజయవాడలో మంగళవారం నిర్వహించిన సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సమావేశానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం అధ్యక్షత వహించారు. జిల్లాలు, మండలాల సరిహద్దుల పునర్విభజన కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం కొత్తగా రెండు కొత్త జిల్లాలను (మదనపల్లె, మార్కాపురం) ప్రతిపాదించినట్లు మీడియాలో వార్తలొచ్చాయి. గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చింతూరు, రంపచోడవరం, పోలవరం ప్రాంతాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దాని గురించి స్పష్టత ఇవ్వకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని కమిటీ పేర్కొంది. ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్న చింతూరు, రంపచోడవరం డివిజన్లు తూర్పుగోదావరి జిల్లాలో కలపాలనుకోవడం సరైంది కాదనీ.. ఈ మూడు డివిజన్లు ఆదివాసీ మెజారిటీ ప్రాంతమే కాదు పోలవరం మునక ప్రాంతం కూడా. దీర్ఘకాలం కొనసాగే ప్రత్యేక సమస్యలున్నాయని తెలిపింది. చింతూరు, రంపచోడవరం ఈ రెండు రెవెన్యూ డివిజన్లతోపాటు, పోలవరం నియోజకవర్గాన్ని కూడా కలిపి ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలన్నది అక్కడ ప్రజల వాంఛగా ఉంది అని వివరించింది. ఆ మేరకు గతంలో సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది కాబట్టి కొత్తగా మరో గిరిజన జిల్లా ఏర్పాటు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తోందని కమిటీ పేర్కొంది. ఈ సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కర్నూలు - విజయవాడ కొత్త రైలు

### - రైల్వే మంత్రికి రాష్ట్ర మంత్రి టిజి భరత్ వినతి

**విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమైన విధంగా పూర్తి సహకారం అందించాలని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి భరత్ చెప్పారు. ఢిల్లీలో మంగళవారం కేంద్ర మంత్రిని కలిసినట్లు టిజి భరత్ కలిశారు. పారిశ్రామిక లాజిస్టిక్‌లను బలోపేతం చేయడానికి, రాష్ట్ర ప్రధాన పారిశ్రామిక పార్కుల పోటీతత్వాన్ని పెంచడానికి ఓర్వకల్, శ్రీ సిటీ వద్ద రైల్వే సైడింగ్‌ల విషయంపై ఆయనతో చర్చించినట్లు తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు టిజి భరత్ పేర్కొన్నారు. అంతేకాకుండా కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైలు సౌకర్యం కల్పించాలని కోరినట్లు తెలిపారు. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు, వ్యాపార వర్గాలకు రైలు సౌకర్యం ఉండటం వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు వివరించినట్లు తెలిపారు. దీనిపై కర్నూలు ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

## ప్రవాసాంధ్రుల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ధ్యేయం

### : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,నవంబర్ 25,ప్రభాతవార్త :** మయన్మార్ సైబర్ క్రైమ్ ముఠాల చెర నుండి విముక్తి పొంది,స్వదేశానికి తిరిగివచ్చిన భారతీయులకు ఏపి ప్రభుత్వం భంసా కల్పించిందని,మయన్మార్ నుండి 370మంది భారతీయులతో కూడిన మూడు ప్రత్యేక విమానాలు ఢిల్లీచేరుకోగా అందులో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ,విశాఖపట్నం ప్రాంతాలకు చెందిన 43మంది బాధితులను స్వస్థలాలకు చేర్చామని రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన , ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

## మొదటి మూడురోజులు ఎలక్ట్రానిక్ డిప్‌ద్వారానే 'వైకుంఠ'దర్శన టోకెన్లు జారీ

### - రేపటి నుండి ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం - జనవరి 2 నుండి 8 వరకు సాధారణ సర్వదర్శనం - ఆ పదిరోజులు ఎస్‌ఎస్‌డి టోకెన్లు రద్దు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి మొదటిమూడురోజులు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారానే టిటిడి టోకెన్లు జారీచేస్తుంది. డిసెంబర్ 30,31, 2026 జనవరి 1వతేదీ దర్శన టోకెన్ల కోసం ఈనెల 27వతేదీ (రేపు)గురువారం నుండి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేందుకు డిసెంబర్ 1వతేదీ వరకు అవకాశం కల్పించింది. జనవరి 2వతేదీ నుండి 8వరకు పూర్తిగా ఎలాంటి టోకెన్లు, టిక్కెట్లు లేకున్నా సాధారణ సర్వదర్శనంలో వైకుంతమ్ 2క్యూకాంప్లెక్స్ నుండి భక్తులను అనుమతించి వైకుంతమార్గం దర్శనం చేయిస్తారు. డిసెంబర్ 30వతేదీ నుండి జనవరి 8వరకు పదిరోజులు పూర్తిగా ఆఫ్‌లైన్‌లో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీని నిలుపుదలచేశారు. ఆన్‌లైన్‌లో కుటుంబసభ్యులకు 1+3 విధానంలో టోకెన్లు నమోదు చేసుకోవడానికి టిటిడి అవకాశం కల్పించింది.

**-రేపటి నుండి ఆన్‌లైన్‌లో డిప్ నమోదు:** మొదటిమూడురోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి ఈనెల 27వతేదీ ఉదయం 10గంటల నుండి డిసెంబర్ 1వతేదీ సాయంత్రం 5గంటల వరకు టిటిడి వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి,ఇన్//,మొబైల్‌యాప్ యాప్స్.ఆపిల్.కామ్/ఇన్/యాప్/టిటిదేవస్థానమ్స్/,వాట్సాప్‌లో ఏపి ప్రభుత్వబాట్‌లో టిటిడి ఆలయాల విభాగంలో ఎలక్ట్రానిక్ డిప్‌కు వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. డిసెంబర్ 2వతేదీ మధ్యాహ్నం 2గంటలకు ఎలక్ట్రానిక్ డిప్ వివరాలు భక్తులకు అందించబడతాయి.

**-వాట్సాప్‌లో నమోదుకు:** వాట్సాప్‌బాట్‌ద్వారా ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ నమోదు చేసుకునే భక్తులు ఏపి గవర్నమెంట్ సర్వీసెస్ నంబ్ 9552300009కు ముందుగా గోవింద, హాయఅని మెసేజ్ చేయాలి. ఆ తరువాత ఆంగ్లం, తెలుగుభాషలను సెలక్ట్ చేసుకోవాలి. ఇంగ్లీష్‌కోసం ఇన్ అని, తెలుగుకోసం టిఇ అని జవాబివ్వాలి.అనంతరం డిసెంబర్ 30,31,జనవరి 1వతేదీల్లో దర్శనం కావాల్సిన రోజును లేదా మూడురోజులను ప్రయారిటీగా ఎంపిక చేసుకోవచ్చు. తరువాత భక్తులు ఆధార్‌కార్డులో ఉన్న మేరకు పేరు, వయస్సు, లింగం,ఆధార్‌నంబర్, మొబైల్‌నంబర్‌ను నమోదు చేయాలి. వివరాలను సరిచూసుకుని సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.


**-మొదటి మూడురోజులు ఎస్ఇడి ,శ్రీవాణి రద్దు:** వైకుంఠద్వార దర్శనాల్లో మొదటి మూడురోజులు డిసెంబర్ 30,31,జనవరి 1తేదీల్లో ఎస్ఇడి, శ్రీవాణి ,ఇతర ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. జనవరి 2నుండి 8వరకు ఎస్ఇడి, శ్రీవాణి ఆన్‌లైన్‌లో జారీచేస్తారు. కాగా స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తారు. ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించారు.

**-ఆన్‌లైన్‌ద్వారా దాతలకు దర్శనాలు:** కోటిరూపాయలు ఆపై విరాళమిచ్చిన దాతలకు వారి కుటుంబసభ్యులకు డిసెంబర్ 30నుండి జనవరి 8వరకు రోజుకు 125మందికి, లక్షరూపాయల నుండి 99లక్షలు రూపాయల వరకు విరాళం ఇచ్చినదాతలకు డిసెంబర్ 30,31న వెయ్యిమందికి , జనవరి 1నుండి 8వరకు రోజుకు రెండువేల మందికి దర్శనం కల్పించనున్నారు. వీరు కూడా ఆన్‌లైన్‌లోనే అప్లికేషన్‌లో డిసెంబర్ 5వతేదీ విడుదల చేస్తారు.

## దుష్టచతుష్టయం కుట్రతోనే విచారణకు పిలిచారు

### - పరకామణి చోరీకేసులో ఎలాంటి సంబంధంలేదు :టిటిడి మాజీ ఛైర్మన్ భూమన ఆగ్రహం

**తిరుపతి,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** 2023లో తిరుమల పరకామణిలో జరిగిన చోరీ కేసులో తదనంతరం పరిణామాలతో తనకెలాంటి సంబంధం లేదని,ఈ కేసులో తనను ఇరికించాలని దుష్టచతుష్టయం ప్రయత్నిస్తోందని టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఈ కేసులో ఇరికించేందుకు కుట్ర జరుగుతోందని అన్నారు. టిటిడి పరకామణి చోరీ కేసు దర్యాప్తులో భాగంగా రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో సిఐడి అధికారులు విచారణ చేస్తున్న విషయం విదితమే. ఇందులోభాగంగా మంగళవారం విచారణకు రావాలని ఉదయం ఆయన నివాసంలో సిఐడి అధికారులు నోటీసులిచ్చారు. సాయంత్రం 3.30గంటలకు తిరుపతి పద్మావతి విశ్రాంతి గృహంలో సిఐడి విచారణకు హాజరు కావడానికి ముందు న్యాయవాదితో కలసి భూమన మీడియాతో మాట్లాడారు. పరకామణిలో డాలర్ల చోరీ కేసులో దర్యాప్తు వేగవంతంగా సాగుతున్న పరిణామాల్లో భూమన హాజరయ్యారు.



సిఐడి విచారణకు ముందు మీడియాతో భూమన

# తిరుమల సమాచారం

## గోవిందుని సారెకు తిరుపతిలో పూజలు



**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సిరులతల్లి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పట్టపురాణి పద్మావతిఅమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరిదైన పంచమీతీర్థం రోజు శ్రీవారి నుండి సారెను పంపడం ఆనవాయితీ. ఈ సారెను టిటిడి అధికారులు భక్తిశ్రద్ధలతో తలపై పెట్టుకుని కాలినడకన ఆధ్యాత్మిక నగరం తిరుపతి అలిపిరి నుండి నగరవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళతారు. ఆ సమయంలో సారెకు తిరుపతివాసులు భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికి కర్పూర హారతులిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. మంగళవారం ఉదయం అలిపిరి మీదుగా తిరుపతిలోని బజారువీధి, గాంధీరోడ్డు, గోవిందరాజ స్వామి ఆలయ ఉత్తరమాఢవీధి, బండ్లవీధి, నెహ్రూవీధి,టిపి ఏరియా మీదుగా సాగిన పద్మావతి అమ్మవారి సారెకు రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, తొండమనాటి సుబ్రమణ్యం రెడ్డి, కొట్టేసుబ్రమణ్యంరెడ్డి, జేజిరెడ్డి, పొన్నాల సుధాకర్ ,మహిళలు స్వాగతం పలికి సారెతో కలసి ఊరేగింపుగా వెళ్లారు. అత్యంత భక్తిశ్రద్ధలతో తిరుపతిలో భక్తివాతావరణం ఉట్టిపడింది.

## శ్రీవారి నుండి దేవేరి పద్మావతికి సారె

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి నుండి దేవేరి తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారికి సంప్రదాయంగా పంచమితీర్థంరోజు సారెను సమర్పించడం ఆనవాయితీ. అత్యంత పవిత్రమైన పంచమి ఘడియల్లో మంగళవారం మధ్యాహ్నం తిరుచానూరు పద్మపుష్కరిణిలో జరిగిన పంచమీతీర్థం మహోత్సవానికి వేకువజామున 2.30గంటలకు తిరుమలేశుని ఆలయం నుండి సాంప్రదాయంగా సారెను తీసుకెళ్ళారు.. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరిపసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధంపొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం విమానప్రాకారంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గర్భాలయంలో శ్రీవారి వక్షస్థల లక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం చేపట్టారు. ఉదయం 4.30గంటలకు తిరుమల ఆలయం నుండి పసుపు, కుంకుమ, 51పెద్దలడ్డూలు, వడలు, దోసెలు, ప్రసాదాలు, తులసి, పట్టువస్త్రాలు,ఆభరణాలు సారె మంగళవాయిద్యాల నడుమ గజరాజులతో కలసి ఊరేగింపుగా మొదలైంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ తదితరులు కాలినడకన సారెను తిరుపతి నగర వీధుల మీదుగా తిరుచానూరుకు చేర్చారు. తిరుచానూరు పసుపుమండపం వద్ద భక్తులు భక్తితో సారెకు కర్పూరహారతులిచ్చారు. అనంతరం పద్మావతిఅమ్మవారి ఆలయంలోనికి చేర్చి ఆ తరువాత పంచమీతీర్థంకు తీసుకెళ్ళారు.అలిమేలుమంగమ్మ తిరుచానూరు పద్మావతిఅమ్మవారు అవతరించిన పంచమి తిధిన కార్తీకబ్రహ్మోత్సవాల్లో చివరిదైన పంచమీతీర్థం మంగళవారం ఉదయం పద్మపుష్కరిణిలో అత్యంతం వైభవంగా జరిగింది. శుభముహూర్తాన మధ్యాహ్నం.


**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
Corporate Office, P&T Colony, Seethammadhara, Visakhapatnam-13.

**e-Tender Notice**

The APEPDCL invites e-Tender for the work of Construction of new office building for accommodating Rajamahendravaram Rural Division, Sub-division and ERO-Rural of Operation Circle, Rajamahendravaram from the registered GST Contractors. Further details can be viewed in **www.apeprocurement.gov.in**. Contact Phone No: **0891-2582107**.

Advt-117 Sd/- Chief General Manager/OCS & Civil

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండరు ప్రకటన
నెం. 501/2025/డి.ఎమ్. తేది: 21.11.2025
శ్రీ డివిజనల్ అటవీశాఖాధికారి, వన్యప్రాణి యాజమాన్య విభాగము, ఏలూరు, ఏలూరు జిల్లా వారి పరిధిలో అవనిగడ్డ రేంజ్‌లోని సార్లగొంది బీటు నందు (22) బౌండరీ పిల్లర్లు నిర్మించుటకు ఇ-టెండర్లు కోరడమైనది. అంచనా వ్యయం: రూ.5,82,994/-. టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ తేది: 26.11.2025 ఉ.10.00గం.ల నుండి ముగింపు తేది: 03.12.2025 మ.3.00గం.ల వరకు. వివరములకు: http://www.apeprocurement.gov.in ఫోన్: 9491979899, 9515643466.
సం/-. డివిజనల్ అటవీశాఖాధికారి, వన్యప్రాణి యాజమాన్య విభాగము, ఏలూరు.
DIPR.NO. 18159/CL/ADVT/1/1/2022-23 తేది: 25.11.2025

Paper Publication (Substituted Service)
**FORM NO.14** [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-I
**DEBTS RECOVERY TRIBUNAL**
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**DEMAND NOTICE**
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/399/2024 12.11.2025

Bank of Baroda, Tanuku Branch, West Godavari District
Versus
Sri. Vasireddy Syam Prasad & another

To,
(CD-1) Sri. Vasireddy Syam Prasad, S/o Satyanarayana, D No.35-68-1, Gurazada Street, Tanuku, West Godavari District-534211.
(CD-2) Sri. Bothela Nageswara Rao, S/o Venkateswara Rao, H No.1, Bank Colony, Library Street, Tanuku, West Godavari District-534211.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Vishakhapatnam in **OA/535/2018** an amount of **Rs.62,29,228/- (Rupees Sixty Two Lakhs Twenty Nine Thousand Two Hundred and Twenty Eight Only)** along with pendentellite and future interest @ 12.25% p.a. compounded with Yearly rests from the date of application i.e. **02.04.2018** till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day of 12th November, 2025)
(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
గవరవరం బ్రాంచ్, ఇ.నెం.27-1-36/3, అమీనపేట, ఏలూరు, ఏలూరు జిల్లా - 534006. ఫోన్: 08812 -251722

**డిమాండ్ నోటీసు**
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

**ఋణగ్రహీత: శ్రీ తలారి జోషిబాబు,** తండ్రి: తల్లారి అబ్రహం, హెచ్.నెం.8-81/1, మానూరు, శ్రీపర్రు, ఏలూరు మండలం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-534004. **హామీదారు: శ్రీ మండపాటి కిషోర్ ప్రసాద్,** తండ్రి: మండపాటి యేసురత్నం, హెచ్.నెం. 1-70, అంబేద్కర్ నగర్, సత్రంపాడు ఏలూరు, ఆంధ్రప్రదేశ్-534007. (**హోమ్‌లోన్ అకౌంట్ నెం.: 18980600004692, టాప్ అప్ లోన్ అకౌంట్ నెం.:18980600015801**)

**విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, గవరవరం బ్రాంచ్ మీకు మంజూరు చేసిన ఆర్థిక సహాయం-హోమ్ లోన్ & టాప్ అప్ లోన్ అసలు మరియు వడ్డీ, మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్ పోస్ట్ ద్వారా **తేది.04-11-2025**న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచికు తిరుగు రసీదులు వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది: మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ **తేది.03-10-2025** నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది. ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు బకాయి మొత్తం **రూ.27,69,372.64 పై.** (అక్షరాల ఇరవై ఏడు లక్షల అరవై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై రెండు రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) + **తేది.01.11.2025** నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఛార్జీలు, ఇతర ఖర్చులు, మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

**స్థిరాస్తి వివరములు:**

ఎ) (పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా), ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.48/2 & 48/3లోని 144.79 చ॥గ॥ల (305.00 చ॥గ॥లలో) నివాస ప్లాటు **శ్రీ తలారి జోషి బాబు గారి పేరున కలదు. హద్దులు: (CERSAI Security Interest Id:400021138707): హద్దులు : తూర్పు:** రోడ్డు-25.0 అ॥లు, **పడమర:** దామరి కుమార్-25.0 అ॥లు, **ఉత్తరం:** ఇతరులకు అమ్మిన స్థలం-52.3 అ॥లు, **దక్షిణం:** పి.వి.శంకరరావు గారి స్థలం-52.0 అ॥లు.

బి) (పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా), ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, తంగెళ్ళమూడి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.48/6 & 7లోని అవిభాజ్య 30 చ॥గ॥లు **శ్రీ తలారి జోషి బాబు గారి పేరున కలదు. హద్దులు: (CERSAI Security Interest Id:400021138707): హద్దులు : తూర్పు:** రోడ్డు-30.0 అ॥లు, **పడమర:** ప్లాటు నెం.7 & 8-05.0 అ॥లు, **ఉత్తరం:** ప్లాటు నెం.10-54.0 అ॥లు, **దక్షిణం:** టి.ఝాన్సీరాణిగారికి అమ్మిన స్థలం-54.0 అ॥లు.

తేది : 04-11-2025 సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్
ప్రదేశం : ఏలూరు బ్యాంక్ ఆఫ్ బరోడా


వార్త

నిన్ను నీవు మోసగించుకున్నంతగా ఇంకొకరెవరూ నిన్ను మోసగించరు.

-గోథె

# 'సర్' ప్రకంపనలు

'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ వంటి మీద జెర్రిలు పాకుతున్నాయి. నిన్నగాక మొన్న ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిల పడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడుతున్నాయి. బ్యాలెట్ బాక్స్‌లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్నికల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ ప్రక్రియలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పించేవారు. వారు వీరుగా, వీరు వారుగా అధికార విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. బీహార్‌లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ పార్టీ విపరీతంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్‌లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో 'ఓట్ చోరీ' ర్యాలీకి సిద్ధమవుతున్నాయి. డిసెంబరు 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ ర్యాలీ నిర్వహించే ఏర్పాట్లు చేస్తోంది. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూభావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి. కర్ణాటక నుంచే బిజెపి 'ఓట్ చోరీ'కి మద్దతు ఇస్తోందని, తాజాగా బీహార్ ఎన్నికల ఫలితాలు 'ఓట్ చోరీ' ప్రభావమేనని కాంగ్రెస్ తమ పార్టీ శ్రేణుల్లో నమ్మకం కలిగించింది. కర్ణాటక కాంగ్రెస్ 1.12కోట్ల సంతకాలు సేకరించగా పంజాబ్,కాంగ్రెస్ యూనిట్ 27 లక్షల సంతకాలను సేకరించి పార్టీకి సమర్పించింది. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్‌పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. బీహార్‌లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్‌ఓలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. వివిధ రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియ బిఎల్‌ఓల పాలిట మృత్యుపాశంలా తయారయ్యిందని కాంగ్రెస్ జాతీయ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా ఇసి నిర్ణయాలపై ఆరోపించారు. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమబెంగాల్‌లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డాయి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్‌లో ఉండేవారి పత్రాలను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీలించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్‌తో బెంగాల్ పోలీసులు సతమతమవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడలాంటి ఎన్నీ బయ టపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున ఎంతోమంది బంగ్లాదేశీయులు ఇక్కట్ల పాలవుతున్నారు. తాత్కాలికంగా నైనా ఆ వారికి భద్రత కల్పించడం పోలీసులకు అంతే తేలికైన పనిలా లేదు. ఎస్ఐఆర్ కారణంగా అసాధారణ వలస దారులను పట్టుకోవడం సాధ్యమౌతోంది.



జీవితంలో స్వయంగా పైకి వెళ్లినవాడు వినమ్రంగా ఉంటాడు. అణుకువగా జీవించేవాడే పైకి వెళ్లగలడు.

షేక్స్పియర్



జీవితం ఒక తరంపాటే ఉంటుంది. మంచిపేరు చిరకాలం ఉంటుంది.

ఎమర్సన్

# చట్టం ముందు అందరు సమానులే

**జాతీయ న్యాయ దినోత్సవం, న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో అవగాహనను పెంపొందించే వేదికగా మారింది. చట్టం ముందు అందరూ సమానము అన్న రాజ్యాంగ స్ఫూర్తిని సమాజం సార్థకంగా ఆచరించేటపుడు ఈ దినం నిజమైన ఉద్దేశ్యం నెరవేరుతుంది. ప్రజలకు న్యాయం చేరేటట్లు, న్యాయ సహాయం అందుబాటులో ఉండేటట్లు వ్యవస్థ కృషి చేస్తూనే ఉండాలి. జాతీయ న్యాయ దినోత్స వం మన దేశంలో చట్టపరమైన చైతన్యాన్ని పెంపొందిం చేందుకు ఒక విలువైన సందర్భం. న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి, చట్టంముందు సమానత్వం అమ లులో ఉండాలి, న్యాయస్ఫూర్తి సామాజిక జీవనంలో ప్రతి ఫలించాలి ఇవి ఈదినం ఇచ్చే ప్రధాన సందేశాలు. రాజ్యాంగ విలువలను మనం మన జీవనంలో ఆచరిస్తూ, న్యాయా నికి గౌరవం చూపుతూ సమాజంలో న్యాయం మరియు సమానత్వం పెంపొందించే ప్రయత్నం కొనసాగిం చినప్పుడే ఈ దినోత్సవం నిజమైన అర్థాన్ని పొందుతుంది.**

సొప్పరి నరేందర్

మన భారతదేశంలో న్యాయవ్యవస్థ రాజ్యాంగ వ్యవస్థ ఎంతో ముఖ్యమైనవి. ఈ వ్యవస్థలు భారతీయ ప్రజలకు అవగాహన పెరిగే అవకాశాన్ని ఇస్తుంది. సమాజంలో హక్కులు, బాధ్యతలు ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. ఈ రోజు విద్యార్థులు, యువత, సామాన్యులు, చట్టం, న్యాయం, సమానత్వం రాజ్యాంగ విలువలపై ప్రయోగాత్మకంగా ఆలోచించాలి. న్యాయవాదులు, న్యాయసంస్థలు ఈ రోజును వినియోగించి చట్టం ముందు అందరూ సమానత్వం అనే సందేశాన్ని వినిపించాలి. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రమే న్యాయవయ్వస్థకు పునాది. రాజ్యాంగం అనేది కేవలం న్యాయవాదుల పత్రం కాదు ఇది జీవితానికి వాహనం,దాని స్ఫూర్తి ఎల్లప్పుడూ యుగ స్ఫూర్తి. స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థంగా నవంబర్ 26 న భారత రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సంవత్సరం ఇది 1949 లో కొత్త శకానికి నాంది పలికిన చారిత్రాత్మక సంఘటన. 76వ వార్షికోత్సవాన్ని సూచించడం జరుగుతుంది. ఈ రోజును జాతీయ న్యాయ దినోత్సవం లేదా జాతీయ రాజ్యాంగ దినోత్సవం అని కూడా పిలుస్తారు, దీనిని భారత రాజ్యాంగం గురించి అవగాహన పెంచడానికి కూడా జరుపుకుంటారు. రాజ్యాంగ నిర్మాతల సహకారాన్ని గుర్తించి గౌరవించడానికి రాజ్యాంగం కల్పించే ప్రముఖ విలువలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించింది. 1949లో ఈ రోజున భారత రాజ్యాంగంఆమోదించబడింది ఇది జనవరి 26, 1950న అమలులోకి వచ్చింది. భారత దేశంలో న్యాయ వ్యవస్థ ముందు పెండింగ్ కేసుల సంఖ్య ఇంకా భారీగా ఉంది. ప్రజలలో చట్టపరమైన అవగాహన ఇంకా పూర్తిగా లేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి కార్యక్రమాలు సరిగా జరగకపోవడం ఒక విషయం. న్యాయ సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు వారి వినియోగంపై కూడా దృష్టి అవసరం పెట్టాలి. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగసభ భారత రాజ్యాంగాన్ని అధికారికంగా ఆమోదించింది. ఇది జనవరి 26, 1950న అమల్లోకి వచ్చింది. రాజ్యాంగ దినోత్సవం రాజ్యాంగం,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగాపెట్టుకుంది. ముసాయిదా కమిటీ ఛైర్మన్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పిగా పరిగణిస్తారు. ఆయనను భారతరాజ్యాంగ పితామహుడు అని కూడా పిలుస్తారు. భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభ సభ్యులు రూపొందించారు. రాజ్యాంగం అనేది భారత ప్రభుత్వం లిఖిత సూత్రాలు. ఇది ప్రభుత్వం దేశ పౌరుల ప్రాథమికరాజకీయ సూత్రాలు, విధానాలు, హక్కులు, నిర్దేశక సూత్రాలు, పరిమితులు విధులను రూపొందిస్తుంది. భారత రాజ్యాంగం దేశాన్ని సార్వభౌమ, లౌకిక, సోషలిస్ట్ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ప్రకటిస్తుంది. ఇది దాని పౌరుల సమానత్వం, స్వేచ్ఛ న్యాయాన్ని నిర్ధారిస్తుంది. ప్రవేశిక అనేది భారత ప్రజల లక్ష్యాలు ఆకాంక్షలను నమోదు చేసే ఒక సంక్షిప్త ప్రకటన. భారత రాజ్యాంగం ఇలా చెబుతోంది భారతదేశ ప్రజలమైన మేము, భారతదేశాన్ని సార్వభౌమ,



లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటు చేయాలని,దాన్ని పౌరులందరికీ న్యాయం, సామాజిక, ఆర్థిక రాజకీయ స్వేచ్ఛ, ఆలోచన, వ్యక్తీకరణ, నమ్మకం, విశ్వాసం,ఆరాధన స్వేచ్ఛ, హోదా, అవకాశాల సమానత్వం, వారందరిలో సోదరభావాన్ని పెంపొందించడం, వ్యక్తి గౌరవాన్ని దేశం ఐక్యత సమగ్రతను నిర్ధారించడం. 1949 నవంబర్ ఇరవై ఆరవ రోజున మన రాజ్యాంగ సభలో ఈ రాజ్యాంగాన్ని ఇందుమూలంగా స్వీకరించి, అమలు చేసి మాకు మేము ఇచ్చుకుంటున్నాము. రాజ్యాంగాన్ని అనేక వనరుల నుండి తీసుకోబ డింది,అయితే భారతదేశ అవసరాలు పరిస్థితులకు అత్యం త ప్రాముఖ్యత ఇవ్వబడింది. బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించే ముందు 60కి పైగా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేశారు. ఇప్పుడు దేశవ్యాప్తంగా అంబేద్కర్ ఆలోచనలను వ్యాప్తి చేయడానికి మంత్రిత్వ శాఖలు విభాగాలు ఏడాది పొడవునా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. నవంబర్ 25, 1949న రాజ్యాంగ సభ తన కార్యకలాపాలను ముగించే ముందు అంబేద్కర్ ఒక హృదయ స్పర్శి ప్రసంగం చేశారు. ఇది భవిష్యత్తు కోసం మూడు హెచ్చరికలతో ముగిసింది. మొదటిది ప్రజాస్వామ్యంలో ప్రజా నిరసన స్థానం గురించి. పౌర అవిధేయత, సహాయ నిరాకరణ, సత్యాగ్రహ పద్ధతులను వదిలివేయాలి అని ఆయన అన్నారు, రెండవ హెచ్చరిక ఆలోచన లేకుండా సమర్పించడం గురించి చర్చించింది. ఆకర్షణీయమైన అధికారం, మతంలో భక్తి అనేది ఆత్మ మోక్షానికి మార్గం కావచ్చు, కానీ రాజకీయాల్లో భక్తి లేదా హీరో ఆరాధన అనేది అధోకరణానికిచివరికి నియంతృత్వానికి ఖచ్చితంగా మార్గం అని అంబేద్కర్ అన్నారు. భారతీయ సమాజంలో అసమానత సోపానక్రమం ఇప్పటికీ పాతుకుపోయినందున భారతీయులు రాజకీయ ప్రజాస్వామ్యంతో సంతృప్తి చెందకూడదని ఆయన చివరి హెచ్చరిక. మనం దానిని ఎక్కువ కాలం నిరాకరిస్తూనే ఉంటే మన రాజకీయప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేస్తాము. భారత రాజ్యాంగం ఇప్పుడు ప్రతి భారతీయుడికి అర్థమయ్యేలా ఉంది, వారు ఏ భాష లేదా మాండలికం మాట్లాడినా. విదేశాంగ మంత్రిత్వ శాఖ అన్ని విదేశీ భారతీయ పాఠశాలలను నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశించింది. రాజ్యాంగాన్ని ఆ దేశ స్థానిక భాషలోకి అనువదించి వివిధ అకాడమీలు, గ్రంథాలయాలు, ఇండాలజీ ఫ్యాకల్టీలకు పంపిణీ చేయాలని రాయబార కార్యాలయాలను ఆదేశించింది. వాస్తవానికి, అధికారికంగా భారతదేశంలో 22 కంటే ఎక్కువ భాషలుమాట్లాడబడుతున్నాయి. భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశంగా వాస్తవానికి రాజ్యాంగంలో తన పౌరుల హక్కులను వివరించింది, దానిని ఎల్లప్పుడూ తదనుగుణంగా పాటించాలి. అందువల్ల ప్రతి పౌరుడు తమ హక్కులను తెలుసుకోవాలి. భారత రాజ్యాంగ ఆవిష్కరణ వార్షికోత్సవంగా ఆవిర్భవించిన జాతీయ న్యాయ దినోత్సవం, న్యాయ వ్యవస్థ పట్ల ప్రజల్లో అవగాహనను పెంపొందించే వేదికగా మారింది. చట్టం ముందు అందరూ సమానము అన్న రాజ్యాంగ స్ఫూర్తిని సమాజం సార్థకంగా ఆచరించేటపుడు ఈ దినం నిజమైన ఉద్దేశ్యం నెరవేరుతుంది. ప్రజలకు న్యాయం చేరేటట్లు, న్యాయ సహాయం అందుబాటులో ఉండేటట్లు వ్యవస్థ కృషి చేస్తూనే ఉండాలి. జాతీయ న్యాయ దినోత్సవం మన దేశంలో చట్టపరమైన చైతన్యాన్ని పెంపొందించేందుకు ఒక విలువైన సందర్భం. న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి, చట్టంముందు సమానత్వం అమలులో ఉండాలి, న్యాయస్ఫూర్తి సామాజిక జీవనంలో ప్రతిఫలించాలి ఇవి ఈదినం ఇచ్చే ప్రధాన సందేశాలు. రాజ్యాంగ విలువలను మనం మన జీవనంలో ఆచరిస్తూ, న్యాయానికి గౌరవం చూపుతూ సమాజంలో న్యాయం మరియు సమానత్వం పెంపొందించే ప్రయత్నం కొనసాగించినప్పుడే ఈ దినోత్సవం నిజమైన అర్థాన్ని పొందుతుంది. •

# ఎఐ రంగంలో పెరుగుతున్న పెట్టుబడులు

సయ్యద్ నిసార్ అహ్మద్

సుస్థిర, శాశ్వత ఉపాధి రంగాలలో పెట్టుబడులు పెరిగితేనే భారత్ లాంటి దేశాలకు ప్రయోజనకరం. కానీ నేడు అందుకు విరుద్ధమైన రీతిలో మనదేశంలో పెట్టుబడుల తీరు సాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకీ ఏఐ ప్రభావం విపరీతంగా పెరుగుతోంది. మరోవైపు ఏఐ వల్ల చాలా మంది నిరుద్యోగులవుతున్నారు. ఈ క్రమంలో ఓ ఆసక్తికర నివేదిక వెల్లడైంది. భారతదేశంలో దాదాపు సగం అంటే 47శాతం కంపెనీలు బహుళ జనరేటివ్ ఏఐని ఉత్పత్తిలో వినియోగిస్తున్నట్లు ఈవైసీఐఐ సంయుక్తంగా రూపొందించిన నివేదిక వెల్లడించింది. 'ది ఏఐడియా ఆఫ్ ఇండియా' అవుట్ లుక్ 2026' పేరుతో ఈ నివేదికను రూపొందించారు. దీనికోసం 200 భారతీయ సంస్థల ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ క్రమంలో 95శాతం కంటే ఎక్కువసంస్థలు మొత్తం ఐటీ వ్యయంలో 20 శాతం కంటే తక్కువగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) బడ్జెట్‌లను నిర్వహిస్తున్నాయి. ఇక్కడితో ఆగని ఎంతోమంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు విపరీతమైన ఆసక్తిని ప్రదర్శిస్తున్నట్లు తేలింది. ఆ రంగంలోకి పెట్టుబడుల వరద సాగిస్తున్నారు. అయితే ఇదెంత వరకు సేఫ్? మన దేశంలో ఈ పరిణామం ఎంత వరకు మేలు చేస్తుందన్నది. ఇప్పుడు చర్చగా మారుతోంది. మన దేశానికి మనవ వనరు భారీ స్థాయిలో ఉంది. అంటే మన దేశంలో యువత సంఖ్య అధికంగా ఉంది. ఇది ఏ దేశానికైనా పురోగతి కోసం ఉపయోగపడుతుంది. కానీ ఈ యువతకు పూర్తి స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరికినప్పుడే. ఇప్పటికే మన దేశంలో చాలా మంది యువతకు ఉపాధి అవకాశాలు పూర్తి స్థాయిలో లేవు. ఈ క్రమంలో ఉపాధి అవకాశాలు పెంచే దిశగా పరిశ్రమల ఏర్పాటు, కార్పొరేట్ కంపెనీ స్థాపన, ఇలాంటి రంగాల్లో పెట్టుబడులు పెరగాలి. కానీ తాజాగా తేలిన అధ్యయనంలో ఆందోళనకరమైన వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఏఐ ప్రభావం వల్ల ఉద్యోగల కల్పన కంటే సాంకేతికత కారణంగా ఉద్యోగాలు ఊడిపోతున్న సంఖ్యయే అధికంగా ఉంది. ఈ తరుణంలో పెట్టుబడులు ఉపాధి కల్పన రంగాల్లో జరగాల్సి ఉండిపోయి ఏఐ రంగంలోకి మళ్లడం మన భారత్ లాంటి దేశాలలో ఓ శాపమే. ఏఐ రంగంలో పెట్టుబడులపై ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఏఐ రంగంలో పెట్టుబడులు పెడితే ఆశించినంత రాబడులు రాని పక్షంలో ఆశలు రేకెత్తిస్తున్న ఈ బుడగ బద్దలయ్యే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. ఏఐ రంగంలో పెట్టుబడులు ఏ మాత్రం శ్రేయస్కరం కాదన ఏఐ అనేఆశల బుడగ బద్దలయ్యే రోజు దగ్గర్లోనే ఉందని పలువురువ్యాఖ్యానిస్తున్నారు. అదే జరిగితే డాట్‌కామ్ సంక్షోభం నాటి రోజులు మళ్లీ వస్తాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఏఐ రంగం వైపు పెట్టుబడులు పెరగడానికి కారణాలు కూడా ఉన్నాయి. ఇతర రంగాలలో పెట్టుబడులు పెట్టాలంటే ప్రస్తుతంకంపెనీ మార్కెట్ విలువ అమాంతం పెరిగిపోవటం. అసాధారణంగా పెరిగిన అంచనాల నేపథ్యంలో నిధుల సేకరణ జరగటమే ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఈ కారణం చేతనే ప్రస్తుతం ఏఐరంగంలో భారీగా పెట్టుబడులు వచ్చి పడుతున్నాయి. అయితే ఇదెంతో కాలం సాగదని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ఏమైనా ఏఐ రంగంలో పెట్టుబడులు పెట్టేవారంతా ఆచితూచి అడుగులు వేయటం మంచిదని ఆర్థిక నిపుణుల మాట. ఈపరిస్థితుల నేపథ్యంలో మన దేశ ఆర్థిక వ్యవస్థకు ఏది మంచిది, మన దేశంలో ఉపాధి అవాశాలు పెరిగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి. పెట్టుబడిదారులను ఏ వైపు ప్రోత్సహించాలి, ఏ రకమైన ప్రోత్సాహకాలు అందించి మన దేశంలో ఉపాధి కల్పన రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించాలి అన్నది ప్రభుత్వం వైపు నుంచి కూడా ఆలోచన చేయాలి. దేశంలోని ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పన బాధ్యత ప్రభుత్వానిదే. •

# ప్రజావాక్కు



## పాత చట్టాల విలీనం

భారత దేశంలో భూమి, కార్మిక విధానాల సంస్కరణలు ఎన్నో దశాబ్దాలుగా చర్చలో ఉన్నా, అమలులో మాత్రం నెమ్మదిగా ముందుకువచ్చాయి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 29 పాత చట్టాలను విలీనం చేస్తూ నాలుగు కొత్త కార్మిక నియంత్రణ వ్యవస్థలను అమలు చేయాలని ప్రకటించడం ఈదిశలో ఒక ముఖ్యమైన అడుగు. ఇవి నియమాల క్లిష్టత తగ్గించి, కార్మికుల భద్రతను విస్తరించి, సంస్థలకు స్పష్టమైన, ఆధునిక విధానాలను అందించడమే లక్ష్యం. ఒక్క సంస్థ నడిపేందుకు వేలకొద్దీ నియమాలను అనుసరించాల్సి రావడంవల్ల వ్యాపారాలకు భారీఖర్చులు, ఆలస్యం, అపనమ్మకం ఏర్పడింది. తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులతోసమానహక్కులు ఇవ్వడంవంటి నూతనచర్యలు ఉద్యోగ వాతావరణాన్ని సమానంగా మార్చగలవు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ప్రయత్నం తప్పనిసరి

మనదేశంలో అభ్యర్థులు ఉన్నత విద్యాభ్యాసం తరువాత ఉద్యోగ ప్రయత్నాలకు వారిసమర్థత, అభిలాష బట్టి దేశ వ్యాప్తంగా ప్రయత్నాలు సులువుగా చేయొచ్చు. ఒక నిర్దేశ వ్యవధి దాటినాక ప్రయత్నం తప్పనిసరి. మరి ఏదైనా, కేవలంఇతరదేశంలోని ఉద్యోగమేవిలువ, గౌరవం, డబ్బుకు ప్రజలు గుర్తిస్తారనుకోవడం సరికాదు. అది మన భవిష్యత్తు, జీవనం, తృప్తికోసమని గుర్తించాలి. మనో భావాలు మన సొంతం. ఆత్మగౌరవం, పనిలోతృప్తి ఉంటేనే సంపాదనకు పరమార్థం. ఈ ప్రాథమిక భావన విస్మరించి విదేశీ విద్యాలయంలో కాలు పెట్టేందుకే కోట్ల ధనం అప్పులు చేసి చివరికి అనుమతి రాలేదని నిండు జీవితం అంతం చేసుకోవడం వ్యక్తిగతమైనప్పటికీ అభిలషణీయం కాదు.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## ప్రత్యేక రైళ్లు నడపాలి

ప్రకాశం జిల్లాలోని కంభంఇంకా పూర్తిస్థాయిలో అభివృద్ధి కాలేదు. కంభంలో చాలా వీధులలో సిసి రోడ్ల నిర్మాణం జరగాల్సి ఉంటుంది. ఆసియాఖండంలోనే ప్రసిద్ధి గాంచిన చెరువు ఈ గ్రామంలో ఉంది. ఈ చెరువును సైతం పర్యాటక ప్రదేశంగా పూర్తిస్థాయి హంగులతో తీర్చిదిద్దాలి. ఈ ఊరి మీదుగా ఎక్కువగా రైళ్లు నడుపుటకు దక్షిణ మధ్య రైల్వేవారు చర్యలుతీసుకోవాలి. ప్రత్యేక రైళ్లను నడపాలి.

- సాగర్, కంభం

## సాక్ష్యాలు ముఖ్యం

ఈమధ్య సుప్రీంకోర్టు సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా హత్యానేరం మోపబడిన వారిని విడుదల చేయడం జరిగింది. మరి ఈ హత్యలు ఎవరు చేసినట్టు? ఏళ్లు గడుస్తున్నా వివేకానందరెడ్డి కేసు తెమలటంలేదు. సాక్షులు కాలక్రమంలో చనిపోవడమో లేక హత్య చేయబడడమో జరుగుతున్నది. తిరుపతి పరకామణిలోకోట్లసొమ్మును దొంగిలించినవారిని బయటపెట్టిన పోలీసు అధికారి రైలులో హత్య చేయబడ్డారు. సాక్ష్యాలు దొరకటం లేదు. కోర్టుకున్న గంతలు తొలగించినా అవి కనలేవు. వాటికి సాక్ష్యాలే కావాలి. అవి దొరకవు. సాక్ష్యాలకు దొరకకుండా పకడ్బందీగా నేరాలు చేయడం నేర్చుకున్నారు. ఈ కారణంగా దొంగలు, హంతకులుహాయిగా, హుందాగా బయట తిరుగుతుంటా రు. అవినీతి ఆరోపణలు చేయబడ్డవారు ఏళ్ల తరబడి బెయిల్ మీద ఉంటారు. వేలకొలది వాయిదాలు ప్రసాదిస్తాయి.

- డా.ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

## ధైర్యానికీ దృఢసంకల్పానికీ నిదర్శనం

అంధ మహిళల టీ20 క్రికెట్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవడం భారత మహిళా క్రీడా చరిత్రలో ఒక గర్వ కారణమైన ఘట్టంగా నిలిచింది. శారీరక పరిమితులు ఉన్నా కూడా అజేయ సంకల్పంతో, నిరంతర సాధనతో, అపారమైన ఆత్మవిశ్వాసంతో ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తూ సాధించిన ఈవిజయం సాధారణమైనది కాదు. ఇది కేవలంఒక క్రీడా టైటిల్ గెలుపు మాత్రమే కాదు. అంధుల సామర్థ్యాన్ని ప్రపంచానికి రుజువుచేసిన శక్తివంతమైన సందేశం. అంధ మహిళా క్రీడాకారిణులు ఎదుర్కొనే సవాళ్లుఎన్నో. వారికి ఆటను అర్థం చేసుకోవడం, శబ్ద సంకేతాలను అనుసరించడం, బంతి ధ్వనిని గ్రహించడం వంటి ప్రతి దశలోని కఠినతరమైన సమస్యలను దాటుకుని టీ20 ఫార్మాట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరచడం విశేషం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ప్లాస్టిక్‌పై నిషేధం విధించాలి

ఇప్పటికి గ్రామాలలో, మున్సిపాలిటీలలో ప్లాస్టిక్‌ను యధేచ్ఛగా వాడుతున్నారు. విద్యావంతులు సైతంప్లాస్టిక్‌కవర్‌లను వినియోగించడం విస్మయానికి గురి చేస్తుంది. ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి ముప్పుఉందని చెబుతున్నప్పటికీ వాటిని వినియోగించకుండా ఉండలేకపోతున్నాం. ప్లాస్టిక్ కవర్‌ల స్థానంలో బట్ట సంచులు, జూట్ బ్యాగులు వినియోగించడం అలవాటు చేసుకోవాలి. ప్లాస్టిక్‌పైప్రభుత్వ యంత్రాంగం ఉక్కుదపాదం మోపాలి.

- షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# శ్రామిక చట్టాలకు నూతన శకం



వాసం శెట్టి సుభాష్

భారతదేశంలో శ్రామిక చట్టాలకు కొత్త శకం ఆరంభమైంది. కేవలం చారిత్రక సంస్కరణ మాత్రమే కాదు, దేశంలోని ప్రతి శ్రామికుడికి గౌరవాన్ని, భద్రతను కల్పించే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం హర్షణీయం. కేంద్రప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయంతో కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపనున్నాయి. దశాబ్దాలుగా అమలులో ఉన్న కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కార్మిక కోడ్‌లను అమలు చేయడంవల్ల దేశ వ్యాప్తంగా కార్మికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. నూతన కార్మిక చట్టాలు దేశాభివృద్ధికి బాటలు వేసే సంస్కరణలు. దేశంలోని కార్మిక చట్టాల చరిత్రలో ఇది ఒక గొప్ప సంస్కరణగా నిలుస్తుంది. సరళత, పారదర్శకత, సమర్థత, కార్మికుల సంక్షేమానికి నాలుగు నూతన కార్మిక చట్టాలు దోహదపడతాయి. నూతన చట్టాల వల్ల కీలక మార్పులతో అందరికీ సాంఘీక భద్రత, అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లు, ప్లాట్‌ఫార్మ్ వర్కర్లవంటి వర్గాలకు కూడా రక్షణ పొందే అవకాశం లభించింది. నూతన కార్మిక చట్టాలతో పరిశ్రమలకు సరళీకృత విధానాలు, పెట్టుబడులు, ఉత్పత్తి, ఉద్యోగావకాశాలు పెరిగేలా వ్యవస్థను రూపొందించారు. అంతేకాకుండా వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, తదితర అంశాలు ఈ చట్టాలతో మెరుగైన పద్ధతిలో అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ చట్టాలు కాగితాలపైనే కాకుండా కార్మికుల జీవితాల్లో మార్పు తీసుకువస్తాయి. ఇప్పటివరకు ఉన్న 29పాత కార్మిక చట్టాలను సరళతరం చేస్తూ, దేశంలోని 40కోట్ల మందికి పైగా కార్మికులకు కనీస వేతనం, సామాజిక భద్రత, గ్రాట్యుటీ వంటి కీలక ప్రయోజనాలకు హామీ లభిస్తున్నది. దేశంలోని 40 కోట్ల మంది, మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సంఘటిత, అసంఘటితక రంగాల్లోని లక్షలాది మంది కార్మికులకు కనీసవేతనం, సామాజిక భద్రత, గ్రాట్యుటీ వంటి కీలక ప్రయోజనాలను లభించనున్నాయి. తాజా కోడ్‌లలో మహిళలకు హక్కులు, భద్రతను మరింత పెంచడం, ప్రమాదకరమైన ప్రాసెసింగ్ కేంద్రాలు సహా అన్ని చోట్లా దేశవ్యాప్తంగా ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం, సింగిల్ రిజిస్ట్రేషన్, లైసెన్స్, రిటర్న్ వ్యవస్థలు ఏర్పాటు చేయడం వంటి ప్రధాన సంస్కరణలు ఉన్నాయి. ఈ నాలుగు స్మృతులతో ఉపాధిని సంఘటితం చేయడం, కార్మికుల సంరక్షణను బలోపేతం చేయడం, కార్మిక నిర్వహణ వ్యవస్థను సులభతరం, సురక్షితం చేయడంతోపాటు అంతర్జాతీయంగా అనుసంధానించవచ్చు. మనదేశంలో 1930–50 మధ్య రూపొందించిన కార్మిక చట్టాలే నేటికి అమలులోఉన్నాయి. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో ప్రస్తుత తరానికి ఆ చట్టాలు సరిపోవనే ఆందోళనలు ఉన్న సంగతి విదితమే. దశాబ్దాల నాటి పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన చట్టాలను అమలు చేయడం వల్ల ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారాలు, ఫ్యాక్టరీలకు కష్టంగా మారింది. అలాగే కార్మికులకు సరైన భద్రత, సంక్షేమం




అందడం లేదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఈ సమస్యలను అధిగమించేందుకు నూతన కార్మిక కోడ్‌లను కేంద్రం రూపొందించడం ద్వారా కార్మికులకు ఎంతో మేలు చేసింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న కార్మిక చట్టాలను సమీక్షించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా నాలుగు కొత్త లేబర్ కోడ్లను ప్రకటించింది. వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రతా కోడ్ 2020, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, వృత్తి భద్రత,ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 ఇందులో ఉన్నాయి. ఇవి ఈ నెల 21 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇప్పటి వరకు అమల్లో ఉన్న కార్మిక చట్టాలను సమీక్షించిన కేంద్ర ప్రభుత్వం తాజాగా నాలుగు కొత్త లేబర్ కోడ్లను ప్రకటించింది. వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రతా కోడ్ 2020, పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020, వృత్తి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 ఇందులో ఉన్నాయి. ఇవి ఈ నెల 21 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇవి అన్ని రంగాలకూ వర్తించనున్నాయని...కార్మికుల భద్రత మెరుగుపర్చడానికి, అలసటను తగ్గించడానికే కాక భద్రత, అదనపు ప్రయోజనాలు లభిస్తాయని చెబుతున్నారు. దీంతో ఇప్పటి వరకు అమల్లో ఉన్న 29 కార్మిక చట్టాలను హేతుబద్ధం చేసినట్లు అవుతుందని కేంద్ర ప్రభుతం చెబుతోంది. దీని ద్వారా మెరుగైన కార్మిక, ఉద్యోగ విధానాలు అమలల్లోకి రానున్నాయి. కొత్త కార్మిక నియమావళి ప్రకారం అతిపెద్ద మార్పులలో ఒకటి రోజువారీ పని పరిస్థితులు, ఉద్యోగులు ఎంత కాలం పని చేస్తారు, వారు ఎప్పుడు వేతనంతో కూడిన సెలవులకు అర్హులు, వారు ఎంత ఓవర్ టైం తీసుకోవచ్చు, వారు ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలకు అర్హులు లాంటివి నిర్ణయిస్తుంది. ఇప్పటివరకు, ఉద్యోగులు వార్షిక వేతనంతో కూడిన సెలవుకు అర్హత సాధించడానికి ముందు ఒక క్యాలెండర్ సంవత్సరంలో 240పని దినాలను పూర్తి చేయాల్సి ఉండేది. కొత్త కోడ్‌లు ఆ అవసరాన్ని 180రోజులకు తగ్గించాయి. అంటే ఇప్పుడు ఒక కార్మికుడు ఏడాదిలో చాలా ముందుగానే సెలవుకు అర్హుడు అవుతాడు. ఇది తయారీ, వస్త్రాలు, రిటైల్, నిర్మాణం, హాజరు నియమాలు సాంప్రదాయకంగా కఠినంగా ఉండే ఇతర రంగాలలోని వారికి పెద్ద మార్పు అని చెప్పవచ్చు. కొత్త కోడ్‌ల ప్రకారం రోజుకు ఎనిమిది గంటలు, వారానికి 48 గంట లు పనిచేయాలనే నియమం అలానే ఉంటుంది. కానీవాటిని ఎలా ఏర్పాటు చేసేకోవచ్చనేది మాత్రం మారుతుంది. దీనిని వారంలో నాలుగు రోజులు 12గంటలు, ఐదు రోజులు వారాంలో దాదాపు 9.5 గంటలు, ఆరు రోజులు వారంలో రోజుకు ఎనిమిది గంటలు కింద విభజించుకోవచ్చును. దీంతో పాటూ ఓవర్‌టైమ్ పరిమితిని స్థానిక అవసరాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమసొంత పరిమితులను నిర్ణయించుకోవచ్చు. కొత్త కోడ్‌లలో మరో ప్రధాన మార్పుఆరోగ్యం, వైద్యకవరేజ్. 40 ఏళ్లు పైబడిన ప్రతి ఉద్యోగికి ఇప్పుడు ఉచిత వార్షిక ఆరోగ్య తనిఖీ లభిస్తుంది. ముఖ్యంగా ఎక్కువ గంటలు, ప్రమాదకర వాతావరణాలు లేదా శారీరకఒత్తిడి సాధారణంగా ఉండేరంగాలలో, నివారణ ఆరోగ్య సంరక్షణ వైపు విస్తృత ప్రయత్నంలో ఇది భాగంగా ఉంటుంది. ముఖ్యంగా, తోటల కార్మికులకు ఇప్పుడు గతంలో ఒకేవిధంగా అందుబాటులో లేని వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఈ నిబంధన కార్మికులకు అనుకూలంగా ఎన్డీయే ప్రభుత్వం ఈ కోడ్‌లను రూపొందించింది. ఈ కోడ్‌లతో కార్మికులందరికీ కనీస వేతనాలు లభిస్తాయి. యువతకు నియామక పత్రాలు అందుతాయి, మహిళలకు సమాన వేతనాలు, గౌరవం లభిస్తుంది. 40కోట్లమంది కార్మికులకు సామాజిక భద్రత లభిస్తుంది, ఫిక్స్‌డ్ టెర్మ్ ఉద్యోగులకు ఏడాది పనిచేసిన తర్వాత గ్రాట్యుటీ వంటివి దక్కుతాయి. 2047కల్లా అభివృద్ధి చెందిన భారత్‌గా నిలవాలన్న లక్ష్యానికి ఊతం. •

(రచయిత : కార్మికశాఖ మంత్రి)

# ఆ సైనికాధికారి తొలగింపు సరైనదే

## - ఆర్మీ నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** తన రెజిమెంట్‌లోని సైనికులతోపాటు గురుద్వారాలో మతపరమైన ఆచారాలలో పాల్గొనడానికి నిరాకరించిన క్రైస్తవుడైన సైనిక అధికారి శామ్యూల్ కమలేసన్‌పై క్రమశిక్షణ చర్య కింద ఆర్మీ తొలగించింది. ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థిస్తూ మంగళవారం సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విస్పష్ట తీర్పునిచ్చింది. అంతేగాక సదరు సైనికాధికారి ఆర్మీకి పనికి రాడు అంటూ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అతడిని అసమర్థుడిగా ముద్ర వేసింది. తన తోటి సిక్కు సైనికులు విశ్వాసాన్ని గౌరవించనందుకు అతడిని తొలగిస్తూ ఆర్మీ తీసుకున్న నిర్ణయాన్ని అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. అతను ఎలాంటి సందేశం పంపుతున్నాడు? ఒక ఆర్మీ అధికారి చేసిన తీవ్రమైన క్రమశిక్షణారాహిత్య చర్య. అతడిని తొలగించాలి. ఇలాంటి వ్యక్తులు సైన్యంలో ఉండటానికి అర్హులా? అని ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. అతను అత్యుత్తమ అధికారి కావచ్చు కానీ అతను భారత సైన్యానికి సరిపడడు అని అభిప్రాయపడింది. కమలేసన్ తరపున న్యాయవాది గోపాల్ శంకరనారాయణ వాదించారు. కమలేసన్ హోలీ, దీపావళి వంటి పండగల్లో పాల్గొనడం ద్వారా ఇతర మతాల పట్ల గౌరవాన్ని ప్రదర్శించారని అన్నారు. అతను గురుద్వారా వెలుపల ఉండీ చేయాల్సింది అంతా చేశాడని, కానీ గురుద్వారాలోకి ప్రవేశించడం తన విశ్వాసానికి విరుద్ధమని వారితో చెప్పాడని శంకరనారాయణ కోర్టుకు తెలిపారు. తన ఉన్నతాధికారితోనే కమలేసన్‌కు సమస్య ఉందని చెప్పాడు. అయితే సుప్రీంకోర్టు ఈ వాదనలతో ఏకీభవించలేదు. ఇక కేసు వివరాలను పరిశీలిస్తే, 3వ అశ్వికదళ రెజిమెంట్‌లో గతంలో లెఫ్టినెంట్‌గా ఉన్న శామ్యూల్ కమలేషన్‌ను సైనిక క్రమశిక్షణను ధిక్కరించినందుకు ఆర్మీ తొలగించింది. పూజ నిర్వహించడానికి గురుద్వారాలోకి ప్రవేశించాలని తన ఉన్నతాధికారి ఆదేశాలను పట్టించుకోకుండా తిరస్కరించాడు. ఇది తన క్రైస్తవ ధర్మాన్ని ప్రభావితం చేస్తుందని వాదించాడు. మే నెలలో ఢిల్లీ హైకోర్టు ఈ కేసును విచారించింది. కమలేసన్ తన ఉన్నతాధికారి నుంచి వచ్చిన ఆదేశాల కన్నా మతాన్ని ఎక్కువగా చూస్తున్నారని, ఇది స్పష్టంగా క్రమశిక్షణారాహిత్య చర్య అని తీర్పు చెప్పింది. ఇది సైనిక ధర్మాన్ని ఉల్లంఘించడమే అని చెప్పింది. సుప్రీంకోర్టు కూడా ఇదే తరహా తీర్పును వెల్లడించింది. కమలేసన్ పిటిషన్‌ను తిరస్కరించింది.





## ఖోస్ట్ ప్రావిన్స్‌పై పాక్

# వైమానిక దాడులు

### 9 మంది చిన్నారులు సహా పది మంది మృతి

**కాబూల్, నవంబరు 25:** ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య మరోసారి ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అర్ధరాత్రి ఆఫ్ఘన్‌లోని ఖోస్ట్ ప్రావి న్స్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ డ్రోన్ దాడుల్లో నివాస గృహాలు ధ్వంసం కాగా, 9 మంది చిన్నారులు సహా మొత్తం 10 మంది మరణించినట్లు తాలిబన్ ప్రభుత్వం ధ్రువీకరించింది. పలు ఇతర ప్రావిన్స్‌లపైనా ఈ దాడుల ప్రభావం ఉందని పేర్కొంది. ఆఫ్ఘనిస్థాన్ వాణిజ్య మంత్రి అల్హాజ్ నూరుద్దీన్ అజీజ్ ప్రస్తుతం భారత పర్యటనలో ఉండగా ఈ దాడులు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాకిస్థాన్‌లోని పెషావర్‌లో నిన్న జరిగిన ఆత్మాహుతి దాడికి ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. తెహ్రీక్ఇతాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులకు ఆఫ్ఘనిస్థాన్ ఆశ్రయం ఇస్తోందని పాక్ ప్రభుత్వం చాలా కాలంగా ఆరోపిస్తోంది. గతంలోనూ ఆఫ్ఘన్ విదేశాంగ మంత్రి అమీర్‌ఖాన్ ముత్తాఖీ భారత్‌లో పర్యటిస్తున్న సమయంలో పాకిస్థాన్ ఇలాంటి దాడులకే పాల్పడింది. అప్పుడు టీటీపీ చీఫ్ స్థావరాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు పాక్ ప్రకటించింది. కీలకమైన సందర్భాల్లో పాక్ ఇలా దాడులకు దిగడం ఇరు దేశాల మధ్య వైరాన్ని మరింత పెంచుతోంది. ఇటీవల ఖతార్, తుర్కియేల మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయితే, తాజా దాడులతో ఆ ఒప్పందం నీరుగారిపోయింది. ఈ ఘటనతో సరిహద్దుల్లో మళ్లీ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# డిసెంబర్ 1నుంచి పార్లమెంటు

## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

## శీతాకాల సమావేశాలకు సర్వం సిద్ధం



**న్యూఢిల్లీ, నవంబరు 25:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబరు 1 నుంచి 19వ తేదీ వరకు జరుగనున్నాయి. సభా కార్యకలాపాలు సజావుగా సాగేలా చూసేందుకు నవంబరు 30న అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఈ భేటీలో ప్రభుత్వం చర్చకు తీసుకురావాలనుకుంటున్న బిల్లులు, ఇతర ముఖ్యమైన అంశాలపై విపక్షాలకు వివరించి, వారి సహకారం కోరనుంది. ఈ శీతాకాల సమావేశాల్లో మొత్తం 15 సిట్టింగ్‌లు ఉంటాయి. పది కీలక బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి మోడీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే, ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)పై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని సభలో బలంగా ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సభలో అనుసరించాల్సిన వ్యూహం, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయడం వంటి అంశాలపై చర్చించేందుకు విపక్షాలు కూడా ప్రత్యేకంగా సమావేశమయ్యే అవకాశం ఉంది. మొత్తం మీద, ఈ సమావేశాలు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధానికి వేదికగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

# 'ముస్లిం బ్రదర్‌హుడ్' సంస్థలకు ట్రంప్ సీరియస్ షాక్

## విదేశీ ఉగ్రవాద సంస్థలుగా ముద్ర వేసిన అమెరికా



**వాషింగ్టన్, నవంబరు 25:** అరబ్ ప్రపంచంలో అత్యంత పురాతనమైన, ప్రభావవంతమైన ఇస్లామిక్ ఉద్యమంగా పరిగణించే 'ముస్లిం బ్రదర్‌హుడ్' సంస్థలకు అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు గట్టి షాక్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సంస్థను 'విదేశీ ఉగ్రవాద సంస్థ'గా ముద్ర వేసేందుకు అవసరమైన చర్యలను చేపట్టారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం కారణంగా అరబ్ ప్రపంచంలో ఈ సంస్థ కార్యకలాపాలపై తీవ్ర ఆంక్షలు పడే అవకాశం ఉంది. వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ద్వారా వెల్లడైన వివరాల ప్రకారం ఈ నిర్ణయానికి సంబంధించి విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్లకు ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. లెబనాన్, ఈజిప్ట్, జోర్డాన్ వంటి దేశాలలో ఉన్న ముస్లిం బ్రదర్‌హుడ్ అనుబంధ సంస్థలపై చర్యలు తీసుకునే విధంగా ఒక సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. ఈ నివేదిక అందిన తర్వాత 45 రోజుల్లోపు ఆ సంస్థలపై ఎలాంటి ముద్ర వేయాలనే అంశంపై మంత్రులు ముందుకు వెళ్లాలని కార్యనిర్వాహక ఉత్తర్వుల్లో ట్రంప్ స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వులపై ఇప్పటికే ఆయన సంతకాలు చేశారు. ట్రంప్ నిజంగానే ముస్లింలందరినీ ద్వేషిస్తారా బెర్నీ సాండర్స్ కామెంట్ల వెనుక కారణం ఏంటంటే ముస్లిం బ్రదర్‌హుడ్ నెట్‌వర్క్‌పై చర్యలు తీసుకోవడానికి ట్రంప్ పరిపాలన గట్టి కారణాలను చూపిస్తోంది. ఈ సంస్థ అనుబంధ విభాగాలు ఇజ్రాయెల్, అమెరికా భాగస్వాములపై హింసాత్మక దాడులకు మద్దతు ఇవ్వడం, ప్రోత్సహించడం వంటి కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నాయని ట్రంప్ ప్రభుత్వం ఆరోపించింది. ముఖ్యంగా ఈ సంస్థ మిలిటెంట్ గ్రూప్ హమాస్‌కు మద్దతుగా వ్యవహరిస్తోందని పేర్కొంది.

వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ప్రకారం..“ఈ ముస్లిం బ్రదర్‌హుడ్ నెట్‌వర్క్‌పై చర్యలు తీసుకోవాలని ట్రంప్ నిర్ణయించుకున్నారు. ఇది పశ్చిమాసియాలో అమెరికా ప్రయోజనాలు, మిత్ర దేశాలకు వ్యతిరేకంగా ఉగ్రవాదం, అస్థిరత ప్రచారాలకు ఆజ్యం పోస్తుంది“ అని వివరించింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఈజిప్ట్‌తో సహా అనేక అరబ్ ప్రభుత్వాలు స్వాగతించే అవకాశం ఉంది. ముస్లిం బ్రదర్‌హుడ్ సంస్థను 1920లలో ఈజిప్ట్‌లో స్థాపించారు. ఇస్లామిక్ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం, ఇస్లామిక్ చట్టాల ఆధారిత పాలనను స్థాపించడం దీని ప్రధాన లక్ష్యం. ఇది అరబ్ దేశాలకు వేగంగా వ్యాపించింది. అలాగే ఈ సంస్థ తరచుగా రహస్యంగా పని చేస్తోంది.

# ఉక్రెయిన్‌లోశాంతిస్థాపనను 19 పాయింట్లకు కుదించిన అజెండా!



**వాషింగ్టన్, నవంబరు 25:** ఉక్రెయిన్‌రష్యా మధ్యజరుగుతున్న యుద్ధాన్ని నివారించి కాల్పుల విరమణ, శాంతిస్థాపనకు అమెరికా నిర్దేశించిన 28 పాయింట్ల అజెండాను ఎట్టకేలకు కుదించారు. ఇది కేవలం రష్యా రూపొందించి ఇచ్చిన పత్రాన్నే ఇచ్చారని అటు ఉక్రెయిన్‌తోపాటు ఐరోపాదేశాలు కూడా తీవ్రస్థాయి విమర్శలుచేయడంతో అమెరికా పునరాలోచనలోప డింది. 28 పాయింట్ల అజెండాను 19 పాయింట్లకు కుదించినట్లు సమాచారం. ఇందుకోసం జెనీవాలో అమెరికా, ఉక్రెయిన్‌ప్రతినిధులు భేటీ అవుతారని అంచనా. వివాదాస్పదమైన అంశాలను సవరించడం లేదా కొంత తీవ్రతను తగ్గించడం వంటి చేసారని అంచనా. అమెరికా అధ్యక్షుడు నిజానికి గురువారమే డెడ్‌లైన్ విధించారు. అయితే 28 పాయింట్ల అజెండాను 19 పాయింట్లకు కుదించడంతో వీటిని పునఃపరిశీలన కూడా చేయాల్సి ఉంటుందని ఉక్రెయిన్ అధికారి ఒలెక్జాండర్ బెవ్జ్ అన్నారు. ఉక్రెయిన్ ఫస్ట్ డిప్యూటీ విదేశాంగమంత్రి సెర్గి కిస్లిస్త్యా మాట్లాడుతూ మొదటి అజెండా కంటే కొంతమేర తగ్గినట్లు కనిపించిందని అన్నారు. ఇపుడున్న కొత్త అజెండాలో కూడా ఉన్న వివాదాస్పద అంశాలను అటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్, ఇటు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలు మాత్రమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. తూర్పు ఉక్రెయిన్‌ప్రాంతాన్ని రష్యాకు వదిలివేయడం, మిలిటరీని ప్రస్తుతం ఉన్న 8 లక్షలనుంచి ఆరులక్షలకు కుదించడం, నాటోలోసభ్యత్వం తీసుకోకూడదని ఇలా రష్యా నిబంధనలు ప్రతిపాదించింది. నాటో సైనికస్థావరాలు ఉండకూడదని, నాటో సైనిక, ఆయుధ సాయాలు అందించకూడదన్న షరతులు అన్నీ కూడా రష్యారూపొందించినవేనని అప్పట్లో ఐరోపాకూటమి ఇతర అగ్రరాజ్యాలు తీవ్రస్థాయిలో విమర్శించాయి. ఇపుడు 19 పాయింట్ల కొత్త అజెండాపై అమెరికా, రష్యాల స్పందన ఏమిటన్నది తేలాల్సి ఉంది.

# ఢిల్లీలో ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం!


**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకోవడంతో ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించింది. గాలి నాణ్యత సూచి (ఏక్యూఐ) 300 పైగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బందికి హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. ప్రతిరోజూ 50 శాతం మంది ఉద్యోగులు మాత్రమే కార్యాలయాలకు రావాలని, మిగిలిన సిబ్బంది ఇంటి నుంచే పనిచేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు చర్యలు చేపట్టాలని సంబంధిత ప్రభుత్వ విభాగాల అధిపతులను ఆదేశించింది. ఢిల్లీతో పాటు నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సీఆర్) పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో సిబ్బంది హాజరును తగ్గించాలని సూచించింది. అత్యవసర సిబ్బంది మినహా మిగిలిన ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోం ఇవ్వాలని ప్రైవేటు కంపెనీలను ఆదేశించింది. ఎన్విరాన్ మెంట్ (ప్రొటెక్షన్) యాక్ట్ 1986 లోని సెక్షన్ 5 ప్రకారం పర్యావరణ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఢిల్లీలో రోజురోజుకూ వాయు కాలుష్యం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. శీతాకాలం కావడం, ముంచు దట్టంగా కురుస్తుండటంతోప్రజలకు శ్వాసకోస ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

గ్రాప్-3 స్టేజి కార్యాచరణలు అమలుచేయాలని నిర్ణయించినప్పటికీ రోజురోజుకూ పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారవుతోంది. అందుకోసమే ఉద్యోగులకు కొంత మినహాయింపునిస్తూ వర్క్‌ఫ్రంహోమ్ వెసులుబాటు కల్పించింది.

# 'బూడిద మేఘాల' ఎఫెక్ట్

## పలు విమాన సర్వీసులు రద్దు

## 12 వేల యేళ్ల తర్వాత పేలిన అగ్నిపర్వతం



**అడ్డిస్‌అబాబా, నవంబరు 25:** 12వేల ఏళ్ల తర్వాత తొలిసారిగా ఇథియోపియాలో అగ్నిపర్వతం బద్దలవ్వడంతో వెలువడిన బూడిద మేఘాలు ఉత్తర భారతంపైకి విస్తరించాయి. ఈ పరిణామంతో దేశంలో పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. విమానయాన సంస్థలు, విమానాశ్రయాలు అప్రమత్తంగా ఉండాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డీజీసీఏ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఇథియోపియాలోని హేలీ గుబ్బి అగ్నిపర్వతం దాదాపు 12,000 ఏళ్ల తర్వాతత ఆదివారం బద్దలైంది. దీని నుంచి వెలువడిన దట్టమైన బూడిద మేఘాలు ఎర్ర సముద్రం మీదుగా యెమెన్, ఒమన్ వైపు ప్రయాణించి, ప్రస్తుతం ఉత్తర అరేబియా సముద్రం మీదుగా భారత్‌లోకి ప్రవేశించాయి. ఈ బూడిద మేఘాలు ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై కేంద్రీకృతమై ఉన్నాయి. అయితే, ఈ మేఘాలు వాతావరణంలో చాలా ఎత్తులో ఉండటంతో ఢిల్లీ గాలి నాణ్యతపై ప్రభావం చూపే అవకాశాలు తక్కువని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముందుజాగ్రత్త చర్యగా ఆకాశ ఎయిర్, ఇండిగో, కేఎల్ఎం వంటి విమానయాన సంస్థలు తమ సర్వీసులను రద్దు చేశాయి. నిన్న, ఈరోజు జెడ్డా, కువైట్, అబుదాబికి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేసినట్లు ఆకాశ ఎయిర్ ప్రకటించింది. కేఎల్ఎం రాయల్ డచ్ ఎయిర్‌లైన్స్ కూడా ఆమ్‌స్టర్‌డామ్‌ఢిల్లీ రాకపోకల సర్వీసులను నిలిపివేసింది.

# జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మరోసారి దాడి!


## ప్రాణహానిలేదన్న పాకిస్థాన్ పోలీస్



**క్వెట్టా, (పాకిస్తాన్), నవంబరు 25:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు మరోసారి దాడికి గురైంది. క్వెట్టా, సిబి మధ్య గత నెలన్నర రోజుల్లో ఈ ప్రయాణికుల రైలుపై దాడి జరగడం ఇది ఆరోసారిగా అధికారులు చెపుతున్నారు. ఈ వరుస దాడులతో ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని బోలన్ పాస్ సమీపంలోని ఆబ్‌ఇగమ్ వద్ద సాయుధులు కాల్పులకు తెగబడ్డారు. రైలులో ఉన్న రైల్వే పోలీస్, ఇతర భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు జరిపారు. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని, అందరూ సురక్షితంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. గతంలోనూ ఇదే రైలుపై అనేకసార్లు దాడులు జరిగాయి. అక్టోబర్ 7న సింధ్ ప్రావిన్స్‌లో జరిగిన బాంబు పేలుడులో ఏడుగురు గాయపడ్డారు. సెప్టెంబర్ 24న బలూచిస్థాన్‌లోని మస్తుంగ్ ప్రాంతంలో జరిగిన మరో పేలుడులో 12 మంది గాయపడగా, రైలుకు చెందిన ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఏడాది మార్చిలో బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ)కి చెందిన ఉగ్రవాదులు ఇదే రైలును హైజాక్ చేసి, 400 మందికి పైగా ప్రయాణికులను బందీలుగా పట్టుకున్నారు. 24 గంటల తర్వాత ఈ హైడ్రామా ముగియగా, 20 మంది భద్రతా సిబ్బందిని చంపినట్లు ఉగ్రవాద సంస్థ ప్రకటించింది.

# సంక్షిప్తంగా..

## గ్రహాంతరవాసుల ఉనికి గుర్తింపుకోసం భారీ టెలిస్కోప్



**టోక్యో, నవంబరు 25:** గ్రహాంతర వాసుల ఉనికిని గుర్తించేందుకు జరుగుతున్న పరిశోధనల్లో జపాన్ తాజాగా సరికొత్త టెలిస్కోప్ నిర్మాణం తలపెట్టింది. థర్టీ మీటర్ టెలిస్కోప్ (టీఎంటీ) పేరుతో చేపట్టిన ఈ ప్రాజెక్టులో భారత దేశానికీ భాగస్వామ్యం ఉంది. ప్రపంచంలోనే అత్యంత భారీ టెలిస్కోప్ ల సరసన చోటు సంపాదించుకునేలా నిర్మించాలని ప్రయత్నిస్తోంది. ఈ టెలిస్కోప్ తో గ్రహాంతరవాసులు ఉన్నారా అనే ప్రశ్నకు సమాధానం కనుగొనేందుకు ఇరు దేశాలు పరిశోధనలు ప్రారంభించాయి. 40 ఏళ్ల క్రితం అంతరిక్షంలోకి రేడియో సిగ్నల్స్ జపాన్ ఖగోళ శాస్త్రవేత్తలు 40 సంవత్సరాల క్రితం అంతరిక్షంలోకి రేడియో సిగ్నల్స్ పంపించారు. వాటికి ప్రతిస్పందనను గుర్తించేందుకు తాజాగా ఈ టెలిస్కోప్ తో ప్రయత్నిస్తున్నారు. జపాన్‌లోని హ్యోగో యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్త షిన్యా నరుసావా నేతృత్వంలోని బృందం గ్రహాంతరవాసుల నుంచి వచ్చే ప్రతిస్పందనను వినడానికి సిద్ధమవుతోంది.

## మూడోసారి వాయిదాపడిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పర్యటన



**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు భారత పర్యటన మరోసారి వాయిదా పడింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన పేలుడు, తదనంతర భద్రతా కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాదిలో ఆయన పర్యటన రద్దు కావడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది సెప్టెంబర్ 9న నెతన్యాహు భారత్‌లో పర్యటించాల్సి ఉంది. కానీ, సెప్టెంబర్ 17న ఇజ్రాయెల్ పార్లమెంటులో ఓటింగ్ జరగడంతో ఆ పర్యటన రద్దయింది. అంతకుముందు ఏప్రిల్‌లో కూడా ఆయన పర్యటన ఇదే విధంగా వాయిదా పడింది. ఇప్పుడు ఢిల్లీ పేలుడు కారణంగా మూడోసారి పర్యటనను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.

## ఎల్టీటిఇ మహిళ వద్ద భారత్ ఓటర్ ఐడికార్డు




**న్యూఢిల్లీ, నవంబరు 25:** నిషేధిత ఉగ్రవాద సంస్థ ఎల్‌టీటీఈతో సంబంధాలున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీలంక మహిళ వద్ద భారత ఓటర్ ఐడీ ఉన్నట్టు తేలడం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), భారత ఎన్నికల సంఘాన్ని అప్రమత్తం చేసింది. గుర్తింపు పత్రాల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని కోరింది. మేరీ ఫ్రాన్సిస్కా అనే శ్రీలంక మహిళను 2022లో ఓ బ్యాంకు మోసం కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ఆమెను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో భాగంగా అధికారులు ఆమె నుంచి భారత ఓటర్ ఐడీ, పాన్ కార్డు, ఆధార్ కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఇవన్నీ ఇంకా యాక్టివ్‌గా ఉండటంతో అధికారులు ఆశ్చర్యపోయారు.

## భర్తపై గృహహింస కేసు పెట్టిన బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ



**ముంబయి, నవంబరు 25:** బాలీవుడ్ నటి సెలీనా జైట్లీ తన భర్త పీటర్ హాగ్ పై గృహ హింస ఫిర్యాదుచేయడంతో కేసు నమోదయింది. తన భర్త నుంచి గృహ హింస, క్రూరత్వం, మానిప్యులేషన్ ఎదుర్కొంటున్నానని ఆరోపిస్తూ ఆమె ముంబై కోర్టును ఆశ్రయించారు. డొమెస్టిక్ వయొలెన్స్ యాక్ట్ కింద కేసు దాఖలు చేయగా, న్యాయస్థానం పీటర్ హాగ్ కు నోటీసులు జారీ చేసింది. ఆస్ట్రియాకు చెందిన వ్యాపారవేత్త, హోటలియర్ అయిన పీటర్ హాగ్ ను సెలీనా 2011లో వివాహం చేసుకున్నారు. వీరికి 2012లో కవల కుమారులు జన్మించారు. ఆ తర్వాత 2017లో మరోసారి కవలలకు జన్మనివ్వగా, వారిలో ఒకరు గుండె సంబంధిత సమస్యతో మరణించారు. సెలీనా జైట్లీ ప్రస్తుతం ఒకేసారి రెండు వైపులా న్యాయపోరాటం చేస్తున్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేను వెంటాడుతున్న లైంగిక వేధింపుల కేసులు!



**తిరువనంతపురం, నవంబరు 25:** కేరళలోని పాలక్కాడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే రాహుల్ మామ్కూటతిల్‌ను లైంగిక ఆరోపణల వివాదం వీడటం లేదు. ఇప్పటికే ఇలాంటి ఆరోపణలతో పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ఆయనపై తాజాగా మరిన్ని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆయనకు సంబంధించినవిగా చెబుతున్న ఓ వాట్సాప్ చాట్ స్క్రీన్‌షాట్, ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో కలకలం రేపుతున్నాయి. లీకైన ఆడియోలో రాహుల్ ఒక మహిళతో మాట్లాడుతున్నట్లు ఉంది. గర్భం దాల్చిన మొదటి నెలలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ఆ మహిళ వివరిస్తుండగా, 'హాస్పిటల్‌కు వెళ్లు' అంటూ ఆయన కఠినంగా మాట్లాడినట్లు ఆ క్లిప్‌లో ఉంది. అంతేకాకుండా, నిన్ను గర్భవతిని చేయాలి, మన బిడ్డ కావాలి అని రాహుల్ సందేశం పంపినట్లుగా ఉన్న వాట్సాప్ చాట్ స్క్రీన్‌షాట్ కూడా బయటకు వచ్చింది. అయితే ఈ ఆడియో, చాట్‌ల వాస్తవికత ఇంకా నిర్ధారణ కాలేదు. ఈ కొత్త ఆరోపణలపై రాహుల్ మామ్కూటతిల్ స్పందించారు. తాను విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని, ఈ ఆరోపణలపై చట్టపరంగా ముందుకెళ్తానని తెలిపారు. నా ఫొటో పెట్టి ఆడియోను విడుదల చేశాక, అది నా గొంతు అవునో కాదో నన్ను అడగటంలో అర్థం లేదు. దేశంలోని ఏ చట్టాన్నీ నేను ఉల్లంఘించలేదు. విచారణ సరైన దశకు చేరుకున్నాక నేను చెప్పాల్సింది చెబుతానని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై కేరళ కాంగ్రెస్ నేత కె. మురళీధరన్ స్పందిస్తూ, రాహుల్‌పై చర్యలు తీసుకోవాల్సింది ప్రభుత్వమేనని అన్నారు. రాహుల్ ప్రస్తుతం పార్టీలో లేరు. ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకుంటే, పార్టీ తదుపరి అడుగు వేస్తుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక నటి, రచయిత్రి చేసిన లైంగిక ఆరోపణల నేపథ్యంలో రాహుల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి, పార్టీ నుంచి సస్పెండైన విషయం తెలిసిందే.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## సంఘసేవకుడు రంగసాయిని పరామర్శించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ

భీమవరం నవంబర్ 25ప్రభాతవార్త : హార్ట్ స్ట్రోక్ రావడంతో భీమవరం వర్మ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్, సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయిని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పరామర్శించారు. సోమవారం హాస్పిటల్ వెళ్లిన ఆయన ధైర్యంగా ఉండాలని రంగ సాయికి, ఆయన కుటుంబసభ్యులకు భరోసా కల్పించారు. రంగ సాయి ఆరోగ్య పరిస్థితిపై హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పి.ఆర్.కె. వర్మ ను వివరాలు ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. రంగసాయి సమాజానికి అందిస్తున్న సేవలు, ఆయన నిబద్ధత ఎందరికో ఆదర్శప్రాయం అని ఆయన త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ ప్రజాసేవలో పాలుపంచుకోవాలని కోరుకుంటున్నట్లు శ్రీనివాస వర్మ తెలిపారు. కేంద్రమంత్రి వెంట బీజేపీ జిల్లా కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, సీనియర్ నాయకులు పేరిచర్ల సుభాష్ రాజు తదితరులు ఉన్నారు.



# జిల్లా కేంద్రంగా మళ్ళీ నరసాపురం..

### జనంలో చిగురిస్తున్న ఆశలు... - తీర ప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకునే నిర్ణయం...
### - కూటమి వైపే కోస్తా కోటి ఆశలు

ప్రభాతవార్త నరసాపురం : మనకు ఎక్కడ జిల్లా ఇస్తారు... మనం పోరాడిన భీమవరం ముందు ఆగలేం... అక్కడి నాయకుల తీరు వేరు. ఇక్కడ ఆమరణ నిరాహార దీక్ష చేసిన పట్టించుకునేవారు ఎవరు...? న్యాయంగా రావలసిన జిల్లాను వైసీపీ తన్నుకు పోయిందనే బాధ లక్షల మంది గుండెల్లో ఉన్న ఆనాడు ఏమీ మాట్లాడలేని పరిస్థితి. న్యాయం ధర్మం.. ఎటువంటి అటే మేము అని చెప్పుకునే కూటమి నేతల వల్ల ఏమైనా జరుగుతుందేమోననే కొంచెం ఆశ. కోస్తా ప్రజల్లో కోటి ఆశలు కూటమి నేతల మీదే. మంగళవారం జరిగిన జిల్లాల సబ్ కమిటీ మీటింగ్లో నరసాపురం జిల్లా కేంద్రం కావటానికి మళ్లీ ఆశలు చిగురించాయి. జిల్లాల పునర్ర విభజనపై వేసిన కమిటీకి ఎప్పటికీ ఈ ప్రాంత నాయకులు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ స్వయంగా ర్యాలీలో పాల్గొని నాటి ఉద్యమానికిఊతమిచ్చారు. అభివృద్ధి పూజ్యంగా ఉన్న నరసాపురానికి కూటమి సర్కారు మేలు చేయాలంటే జిల్లా కేంద్రం మంజూరు చేయడం ఒక్కటే మార్గం. బ్రిటిష్ కాలంలో ఏర్పడి ఎప్పటికీ ఎదుగు బొడుగు లేకుండా ఉంది. ఈ వీధిలో చూసినా టూలేట్ బోర్డులే. లేకుంటే ఫర్ సేల్ బోర్డులు కనబడతాయి. నరసాపురం గతంలో కామెంట్ చేసిన విధంగానే చచ్చుబడిపోయింది. పట్టణం ముందడుగు వేయాలంటే జిల్లా కేంద్రం రావటం తప్ప మరో మార్గం లేదు. భీమవరం జిల్లా



కేంద్రంగా ఉన్న లేకపోయినా వ్యాపార పరంగా ఆ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. జిల్లా కేంద్రం ఒక రకంగా భీమ వరానికి బరువే. పైగా జిల్లా కార్యాలయాలు భీమవరంలో పెట్టాలా ఉండిలో పెట్టాలా అనే రగడ కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో తెరమరుగైపోయిన నరసాపురం జిల్లా కేంద్రం టాక్ మళ్ళీ తెరపైకి వచ్చింది. ఇది కల లేక నెరవేరబోయే ఆశ అనేది తేల్చవలసింది కూటమి నేతలే.

## డిసెంబర్ 1 న ఉంగుటూరులో ముఖ్యమంత్రి పర్యటన





ఉంగుటూరు/ఏలూరు ప్రభాతవార్త ఉంగుటూరు మండలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను మంగళవారం ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పరిశీలించారు. ఉంగుటూరు మండలంలో ముఖ్యమంత్రివర్యులు పాల్గొనే కార్యక్రమాలకు అనుకూలమైన ప్రాంతాలు గుర్తించేందుకు ఉంగుటూరు, కైకరం, నారాయణపురం, చేబ్రోలు గ్రామాలలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి డిసెంబర్, 1వ తేదీన ఉంగుటూరు మండలంలో సామాజిక పెన్షన్ల పంపిణీ మరియు, బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించే అవకాశం ఉందని , దీనితోపాటు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రివర్యులు పాల్గొనే కార్యక్రమాలను రూపొందించడానికి, హెలిప్యాడ్ ఏర్పాటుచేసేందుకు అనువైన ప్రదేశం, ముఖ్యమంత్రి పర్యటనలో ఏ గ్రామంలో పెన్షన్ల పంపిణీ మరియు ఇతర కార్యక్రమాలకు అనువైన ప్రాంతాలను గుర్తించే విషయాలపై కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు , ముఖ్యమంత్రి కార్యాలయ సమన్వయాధికారి రఘు తో కలిసి చర్చించి, క్షేత్రస్థాయిలో అనువైన ప్రాంతాలను పరిశీలించారు. గొల్లగూడెం వద్ద హెలిపాడ్, బహిరంగ సభ, కార్యకర్తల సమావేశంనకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం చేబ్రోలు, గోపీనాథపట్నం లలో పేదలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించేందుకు అనువైన ప్రాంతాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, డీఆర్డీఏ పీడీ విజయరాజు, తహసీల్దార్ పూర్ణ ప్రసాద్, ప్రభృతులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్

మొగల్తూరు నవంబర్ 25 (ప్రభాతవార్త) మొగల్తూరు మండలం రామన్నపాలెం కేపీ పాలెం మరియు పేరుపాలెం గ్రామాలలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో మంగళవారం ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని , అనంతరం ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాలలో రైతే రాజు అనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, నీటి భద్రత డిమాండ్ అథారిటీ పంటల ప్రోత్సాహం సాటిలైట్ టెక్నాలజీ ద్వారా పంటల పర్యవేక్షణ రైతులకు అందిస్తున్న వివిధ మద్దతు వివరాలను, గ్రామాలలో రైతులు అన్నదాత సుఖీభవ ఎంపీ కిసాన్ వంటి పథకాలలో ఎదుర్కొంటున్న భూములు నమోదు సమస్యలు ఆధార్ లింక్ ఇబ్బందులు వంటి అంశాలను సంబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, టిడిపి మొగల్తూరు మండలాధ్యక్షుడు గుబ్బల నాగరాజు, జనసేన పార్టీ యూత్ అధ్యక్షుడు ఉప్పులూరి రాంబాబు, గుబ్బల మారాజు, నిప్పులేటి తారక రామారావు, రామన్న పాలెం గ్రామ సర్పంచ్ బందెల ఎలిసా, కె.పి పాలెం సౌత్ పంచాయతీసర్పంచ్ అందే



వెంకటలక్ష్మి దొరబాబు, తదితరులు బిజెపి జనసేన టిడిపి కార్యకర్తలు అభిమానులు స్థానికులు వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మద్ది ఆలయనికి పోటెత్తిన భక్త జన సమూహం

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : మంగళవారం సందర్భముగా జంగారెడ్డిగూడెం మండలము, గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్ధము చుట్టు ప్రక్కల గ్రామముల నుండియే గాక సుదూర ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకునినారు. ఈ రోజు శ్రీ స్వామి వారి దర్శనార్ధం ఈ రోజు మద్యాహ్నం/సాయంత్రం గం. 3-00 వరకూ విచ్చేసిన సుమారు 1900 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రము నందు అన్నప్రసాద వితరణ జరుపబడినది. ఈ రోజు మద్యాహ్నం/సాయంత్రం గం. 3-00 వరకూ శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వివిధ సేవల రూపేణా రూ. 2,15,450/-లు ఆదాయము వచ్చినది. శ్రీ స్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యములూ కలుగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు



ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి R.V. చందన తెల్పినారు.

## రైతునురాజును చేసేది కూటమి ప్రభుత్వమే - తెదేపా నేత మోరంపూడి

చాట్రాయి, నవంబర్ 25,ప్రభాతవార్త రైతును రాజు చేయగలిగిన సత్తా కూటమి ప్రభుత్వానికి ఉందని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. సోమవారం చాట్రాయి మండలం, చనుబండ గ్రామంలో "రైతన్నా! మీకోసం" కార్యక్రమం వీఏఏ నాగమణి, ఐసీఆర్పీ మాధవి, ఎల్ఏస్ఏ పవనకుమారి ల ఆధ్వర్యంలో కూటమి నాయకులు అతిధులుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఏఏ నాగమణి అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులు మీ ఖాతాలో జమ అయ్యాయా అని వివరాలు అడిగి యాప్ లో నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న 5 సంవత్సరాల్లో రైతును రాజును చేసేందుకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనే 5 విధానాలతో కూటమి ప్రభుత్వం కార్యాచరణ అమలు చేస్తోందని కొనియాడారు. వ్యవసాయం,ఉద్యాన,పశు సంవర్ధక,మత్స్యరంగాలు రాష్ట్ర జీఎస్డీపీ లో 35 శాతం వరకు వాటా అందిస్తూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తోందని, అందువల్ల ఈ రంగాన్ని పరిపుష్టం చేయడం కూటమి ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా చంద్ర బాబు భావించి మన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించడానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతన్నా!మీకోసం కర పత్రాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో చీదిరాల మారేశ్వర రావు, కందుల కృష్ణ, నక్కా రాము, గుడిమళ్ళ బ్రహ్మయ్య,ములగలపాటి శ్రీను,విస్సంపల్లి



రాజా, ముద్దుల శ్రీనివాస రావు, జోగు వెంకటేశ్వర రావు, దుర్గారావు, నారాయణ రావు, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం

. అత్తిలి నవంబర్ 25( ప్రభాతవార్త ) : అత్తిలిలో వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అత్తిలి కి చెందిన ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్, రాజ రాజేశ్వరి దంపతులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు ఐలూరి రామం, కృష్ణ ఆధ్వర్యంలో కళ్యాణోత్సవాన్ని ఘనంగా జరిపారు. కళ్యాణాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అంతకుముందు కళ్యాణం నిర్వహించే ప్రసాద్ దంపతులు మేళ తాళాలతో గ్రామంలో ఊరేగుతూ కళ్యాణ వేదికకు వచ్చారు. కళ్యాణం అనంతరం స్వామివారికి సమర్పించే తలంబ్రాలు కోసం పెద్ద సంఖ్యలో మహిళలు ఎగబడ్డారు. ఈ తలంబ్రాలు వండుకుంటే సంతానం లేని వారికి సంతానం, పెళ్లి కాని



వారికి పెళ్లి అవుతుందని నమ్ముతారు. స్వామి వారి షష్ఠి తిరునాళ్ళు సందర్భంగా ఇరువురు సిఐలు, నలుగురు ఎస్సైలు, 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై పి. ప్రేమ రాజు తెలిపారు. షష్ఠి పందిరిలో 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## పెనుగొండలో ఐఎంసీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారి రైతులతో విస్తృత సమావేశం:

పెనుగొండ, నవంబర్ 25 ( ప్రభాతవార్త ): పెనుగొండ పట్టణంలో ఐ ఎం సి ఇంటర్నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ (ఐఎంసీ ) ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారి ఆధ్వర్యంలో రైతులకు సంబంధించిన ఒప్పంద వ్యవసాయ నియమాలు, ప్రయోజనాలు, బాధ్యతలపై ఈరోజు విస్తృతస్థాయి అవగాహన సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎంసీ సంస్థ నుంచి పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐఎంసీ ఐఎల్ కాకినాడ డైరెక్టర్ వై. హెచ్. ఎస్. సతీష్, చెన్నై నుండి వచ్చిన ఐఎంసీ ఐఎల్ బిజినెస్ మార్కెటింగ్ సూపరింటెండెంట్ కె. బలరాం, రాజమండ్రి ఐఎంసీ ఐఎల్ ప్రాజెక్ట్ మేనేజింగ్ డైరెక్టర్ జై కుమార్ చక్రవర్తులు పాల్గొని రైతులకు ఒప్పంద పద్ధతుల్లో సాగు ప్రక్రియలు, కంపెనీ అందించే సహాయాలు, నిధుల విడుదల, సాంకేతిక మార్గదర్శకాలు, ఉత్పత్తి కొనుగోలు విధానాల గురించి సమగ్రంగా వివరించారు. మండల తహసీల్దార్ జి. అనితకుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఒప్పంద వ్యవసాయం రైతులకు ఆదాయపరంగా ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో స్థిరమైన ఆదాయం కలిగించే ప్రాజెక్టులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. పెనుగొండ పంచాయతీ సర్పంచ్ నక్కా శ్యామలా సోని సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, పంచాయతీ అభివృద్ధికి, స్థానిక సమస్యల పరిష్కారానికి ఐఎంసీ సంస్థ కూడా సహకారం అందించాలని కోరారు.



ఇందుకు సంబంధించి ఆమె ఐఎంసీ ప్రతినిధులకు వినతిపత్రం అందజేశారు. రైతులకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలు అందిస్తామని ఐఎంసీ అధికారులు హామీ ఇచ్చారు. సమావేశంలో పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 5 లక్షల భీమా అందజేత

పెనుగొండ, నవంబర్ 25, ప్రభాతవార్త: కార్యకర్తల సంక్షేమమే తమ పార్టీకి ముఖ్య ధ్యేయమని యువనాయకులు వెంకట్ స్పష్టం చేశారు. ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన పెనుగొండకు చెందిన పూతినీడి ఏడుకొండలు కుమారుడు నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, పార్టీ తరఫున ?5,00,000 ప్రమాద భీమాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ, "పార్టీ జెండా మోస్తూ ప్రజల మధ్య పనిచేస్తున్న కార్యకర్తలు మా వెన్నెముక. అలాంటి వారి కుటుంబాలు ఎక్కడా తడబడకుండా అండగా నిలబడటం తెలుగుదేశం పార్టీ నిబద్ధత"



అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెనుగొండ మండల టీడీపీ అధ్యక్షుడు గుత్తుల లోకేశ్వరరావు, కార్యదర్శి ఉప్పలపాటి చంటి, పూతినీడి ఏడుకొండలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 50 సంవత్సరాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

అత్తిలి -నవంబర్ 25 ( ప్రభాతవార్త): అత్తిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1975 -76 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల 50 సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనం అత్తిలి లైన్స్ క్లబ్ లో జరిగింది. తాము చదువుకున్న రోజుల్లో చేసిన అల్లర్లను, ఆటపాటలను ముచ్చటించుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గుర్తు తెచ్చుకున్నారు. హైదరాబాదు, బెంగళూరు తదితర ప్రాంతాలలో నుండి వచ్చిన పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకొని వారి స్థితిగతులను



తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో మృతి చెందిన ఐదుగురు పూర్వ విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో తమ బాల్య సంగతులతో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో కుడిపూడి ప్రభాకర్ రావు, చొప్పా వెంకటేశ్వరరావు, పొన్నాడ రామచంద్రరావు కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్తిలి కి చెందిన బండి భాస్కరరావు, బండి మల్లేశ్వరరావు, గుత్తికొండ సత్యనారాయణ, తిప్పా కోటేశ్వరరావు, వైట్ల కనకదుర్గ ప్రసాద్, పి. రామచంద్ర రావు తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## ఆపద్బాంధవుడు బూరుగుపల్లి


ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం :జంగారెడ్డిగూడెం రాజీవ్ నగర్ కు చెందిన యాళ్ల ప్రవీణ్ అనే వ్యక్తికి గత మూడు రోజులు క్రితం బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయిన కారణంగా రాజమండ్రి డెల్టా హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగినది విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు బూరుగుపల్లి సూరిబాబు తక్షణమే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయాలని రాజీవ్ నగర్ కు చెందిన కొంతమంది నాయకులకు విషయం తెలియజేయగా రాజీవ్ నగర్ నాయకులు కొంతమంది సూరిబాబు చొరవతో హుటాహుటిన హాస్పిటల్ కి వెళ్లి హాస్పిటల్లో ప్రవీణ్ ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని మీకు మేమున్నాము అధైర్య పడవద్దని ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆ కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక



సహాయం అందజేశారు. రాజీవ్ నగర స్థాపించిన నాటినుండి నేటి వరకు ఆ ఏరియా ప్రజలు ఎవరు ఇబ్బందిలో ఉన్న నేనున్నానని ఆదుకోవడంలో ముందడుగు వేస్తారు సూరిబాబు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి సూరిబాబు, ఈర్ని సూరిబాబు, యడ్లపల్లి ఏడుకొండలు, దోసరాజు సక్కు, పేరం రాణి, పాల్గొన్నారు.

## భారీ వాహనాలను చెక్ పెట్టండి మహాప్రభో


ప్రభాతవార్త, చాట్రాయి : అత్యధిక లోడుతో భారీ వాహనాలు చాట్రాయి వైపు తిరుగుతుండగా వాటికి చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక లోడుతో ఈ రోడ్డులో ప్రయాణం చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ లోడు లారీల వల్ల రోడ్డు ఛిద్రమైపోతున్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు నాలుగు మాసాల క్రితం అధిక లోడుతో ఈ రోడ్లు తిరగటానికి వీలులేదని బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆపి వేలాది రూపాయలు ఫైన్ వేసి ఇక తిరగవద్దు అని చెప్పినప్పటికీ మళ్లీ షరా మామూలే అయిపోయింది. భారీ వాహనాలు నిత్యం 50కు పైగా తిరుగుతున్నప్పటికీ అధికారులు ఎందుకు పట్టించుకోరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో ఫైన్ వేసిన మళ్లీ ఎందుకు తిరుగుతున్నాయని అధికారులు అమ్యామ్యాలు తీసుకుని అనుమతులు ఇచ్చారా అని ఆరోపిస్తున్నారు. అధిక లోడుతో పాటు అత్యధిక శబ్దం వచ్చే హారన్లు ఉపయోగించటం వల్ల సెంటర్లో చిన్నపిల్లలు పెద్దలు ఉలిక్కిపడి పోతున్నారు. అవసరం లేకపోయినా హారన్ కొట్టి ప్రజలుకు శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాహనాలు తిరిగిన తర్వాత రోడ్లన్నీ గుంతలు పడి ఇబ్బందులు పడుతున్నామని పలువురు తెలియజేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే నెంబర్ ప్లేట్లు లేకుండా కూడా తిరుగుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు



స్పందించి ఈ భారీ వాహనాలను ఈ రోడ్లో నిలుపుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నూజివీడు, నవంబర్ 25 ప్రభాతవార్త: రైతుల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని, అన్న నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి రైతుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని నూజివీడు ఏఎంసీ మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నూజివీడు మండలం రావిచెర్ల గ్రామములో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద రావిచెర్ల గ్రామ సర్పంచ్ అయిన కాపా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు మరీదు శివనాగమణి, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లావు మురళీమోహన్రావు, గ్రామ వైస్ సర్పంచి



ముల్లంగి మోషే, మాజీ ఎంపీటీసీలు వై సాంబశివరావు, ఎం చెన్నకేశవరావు , రైతులు, వ్యవసాయ అధికారులు రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం ఉద్దేశాన్ని రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: తాడేపల్లిగూడెం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, 11వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాషా ఆదేశాల మేరకు స్థానిక వీకర్స్ కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు ప్యానెల్ లాయర్ ఈ. మోషే నిర్వహించారు. ఈ సదస్సు ను సిడిపిఓ టి ఎల్ సరస్వతి నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న రూరల్ సీఐ రవికుమార్, పి ఓ సి ఎస్ ఓ యాక్ట్, సైబర్ క్రైమ్, గృహింస వరకట్నం కేసులు గురించి వివరించారు . ప్యానల్ లాయర్ మోషే ఉచిత న్యాయ సహాయ ల గురించి వివరించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని ఆచరించాలి ఎమ్మెల్యే బొలిశెట్టి




తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: ప్రజలందరూ సనాతన ధర్మాన్ని ఆచరించాలని స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం 11వార్డు సత్యవతి నగర్ లో ఉన్న కనకమహాలక్ష్మి అమ్మవారి 33 వ వార్షికోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఆవిష్కరించారు. డిసెంబర్ 12 నుంచి 17 వరకు అమ్మవారి వార్షికోత్సవాలు జరుగుతాయని చెప్పారు. ఆధ్యాత్మిక సాంస్కృతిక, ఉత్సవాల ద్వారా సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాళ్ల గోపికృష్ణ, కార్యదర్శి యాదాల శివాజీ నాయుడు, కోశాధికారి బుర్ర మురళీధర్, పైబోయిన రఘు, తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ యూనివర్సిటీలో క్రీడలు ప్రారంభం



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ పశు వైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వెంకటరామన్నగూడెం పశు వైద్య పాలిటెక్నిక్ కళాశాలలో 13వ ఇంటర్ కాలేజియట్ పాలిటెక్నిక్ గేమ్స్, క్రీడలు, సాంస్కృతిక, సాహిత్య పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు జరిగిన ప్రారంభోత్సవాన్ని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ జె.వి. రమణ ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల పశు వైద్య పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. పది కళాశాలలకు చెందిన సుమారు 270 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.కార్యక్రమానికి యూనివర్సిటీ డి.ఎస్.ఏ డాక్టర్ వైకుంఠరావు, బిఆర్ఎస్ విభాగాధిపతి డాక్టర్ కె. ఆనందరావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సమత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హార్టికల్చర్ విభాగ అధ్యాపక బృందం, విస్తరణ విభాగాధిపతి గోవిందరాజు, హార్టికల్చర్ స్టూడెంట్ డీన్ డాక్టర్ సూర్యకుమారి కూడా పాల్గొన్నారు. అథ్లెటిక్స్, సాంస్కృతిక మరియు సాహిత్య విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నారు. క్రీడలు క్రమశిక్షణ, జట్టు సహకారం పెంపొందిస్తాయని డాక్టర్ వైకుంఠరావు తెలిపారు. విద్యార్థుల ప్రతిభావికాసానికి ఈ వేదిక మంచి అవకాశం అని ఉపకులపతి డాక్టర్ జె.వి. రమణ పేర్కొన్నారు. హార్టికల్చర్ విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశుభ్రమైన జిల్లాగా రాష్ట్రం లో మొదటిస్థానంలో నిలపాలి:కలెక్టర్



భీమవరం నవంబర్ 25ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా పరిశుభ్రమైన జిల్లాగా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లాకలెక్టర్ నాగరాణి అన్నారు. పారిశుధ్య నిర్వహణపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.తడి చెత్త, పొడి చెత్త విభజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని,వ్యర్థ పదార్థాల నుండి సంపద సృష్టించే ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు ప్రతి మండలంలో నిర్వహణలోకి తీసుకురావాలన్నారు. అందరికీ ఇల్లు పథకంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంభండితాధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు పరిశుభ్రమైన త్రాగునీరు అందించేందుకు అధికారులు దృష్టి పెట్టాలి చెప్పారు. ముఖ్యంగా శానిటేషన్ కార్మికులకు ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒంటరి మహిళలు, మంచానికి పరిమితమైన వ్యాధిగ్రస్తులు, దివ్యాంగ కుటుంబాలను గుర్తించి ఈ సర్వేలో ఉండే విధంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు.చెత్త సేకరణలో పారిశుధ్య కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తడి చెత్త, పొడి చెత్త విభజన చేసి ప్రజలు అందించే విధంగా ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా కూడా బహిరంగంగా చెత్త కాల్చకూడదన్నారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థ పదార్థాల నుండి సంపద సృష్టించే ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లను ప్రతి మండలంలో డిసెంబర్ 10 నాటికి కనీసం రెండు షెడ్లను నిర్వహణలోకి తీసుకురావాలన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ ఎం.రామనాథరెడ్డి, గృహ నిర్మాణ సంస్థ డిఈపి శివరామరాజు, జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగులు కంటి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి:కలెక్టర్ నాగరాణి



భీమవరం నవంబర్ 24 ప్రభాతవార్త :కంటి చూపు విషయంలో అశ్రద్ధ చేయకుండా వైద్యులు చెప్పిన విధంగా జాగ్రత్తలు పాటించాలనిజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిఅన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టరేట్ ఉద్యోగుల కొరకు ఉద్దరాజు వెంకట సుబ్బరాజు మెమోరియల్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అవయవాలలో కన్నా కళ్ళు ఎంతో ముఖ్యమైనవని, ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నేడు ఆధునిక జీవన శైలిలో అధిక ఒత్తిడి, ఆహార అలవాట్లు కారణం అనేక వ్యాధులు సంభవిస్తున్న అన్నారు. ముఖ్యంగా వయసుతో నిమిత్తం లేకుండా బిపి, షుగర్ లతో ఎక్కువ మంది బాధపడుతున్నారన్నారు. చాలా వ్యాధులు కంటి చూపుపై ప్రభావం చూపుతాయి అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. నేడు ఈ వైద్య శిబిరంలో సుమారు 350 మంది వరకు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. ప్రముఖ కంటి వైద్యులు డా.రమణ రాజు కంటి ఆరోగ్యం పై ఇచ్చిన సలహాలు, సూచనలు పాటించి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు. భుజించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతిరోజు పప్పు ధాన్యాలు, ఆకుకూరలు తీసుకుంటే కంటి వ్యాధులు రావన్నారు. కంటి వైద్య శిబిరంలో చేసిన ఏర్పాటులకు పరిశీలించారు. కంటి చూపు విషయంలో అశ్రద్ధ చేయకుండా వైద్యులు చెప్పిన విధంగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉద్యోగస్తులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ సమావేశ మందిరం పక్కనే ఉన్న మహిళల టాయిలెట్స్ పరిశీలించి టాయిలెట్స్ ను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, మహిళ టాయిలెట్స్ లో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డిని ఆదేశించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం -సొసైటీ చైర్మన్ కౌరు శ్రీరామమూర్తి



పెనుగొండ, నవంబర్ 25 ప్రభాతవార్త: రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పెనుగొండ మండలం సిద్ధాంతం వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ కౌరు శ్రీరామమూర్తి తెలిపారు. మంగళవారం సిద్ధాంతం గ్రామంలో "రైతన్న మీకోసం" వారోత్సవాల సందర్భంగా రైతులకు సమాచార కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీరామమూర్తి మాట్లాడుతూ,"రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. అందుకు ఐదు ప్రధాన అంశాలపై కేంద్రీకృతమైన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ఈ వారోత్సవాలను ప్రభుత్వం ప్రారంభించింది. ప్రతి రైతు ఇంటికీ వెళ్లే సర్వే సిబ్బందికి రైతులు తగిన సమాచారాన్ని నిజాయితీగా ఇవ్వాలి. సర్వే ద్వారా లబ్ధిదారుల వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలి" అని అన్నారు.సర్వే విధానంలో ఎలాంటి లోపాలు చోటుచేసుకోకుండా చూడాలని అధికారులు, సిబ్బందికి సూచించిన ఆయన, రైతుల సమస్యలు, అవసరాలు, ఆశలు తెలుసుకునే కార్యక్రమం ఇదేనని తెలిపారు.రైతుల తక్షణ, దీర్ఘకాలిక సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కడలి సత్యనారాయణ, కట్ట శ్రీనివాసరావు, దార్లంక మారుతి, ఉప్పలపాటి శాంతారావు, వ్యవసాయ విభాగ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ ఛాంపియన్షిప్ లో మెరిసిన తాడువాయి విద్యార్థులు



ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగిన స్టేట్ లెవెల్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో పశ్చిమగోదావరి జిల్లా బాయ్స్ గర్ల్స్ తృతీయ స్థానం సాధించారు దీనిలో ప్రముఖ భూమిక పోషించిన తాడువాయి విద్యార్థులు జె కీర్తన కె కార్తీక్ లను మరియు శిక్షణ ఇచ్చినటువంటి పీడీ %చీ%. నాగేంద్ర బాబు ని ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి %వా.ఎ.వా%.నరసమాంబ పాఠశాల కమిటీ చైర్మన్ %జీ%.వీర్రాజు మరియు గ్రామ పెద్దలు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

# దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి - ఎం. ఇ. ఓ శ్రీనివాస్



చాట్రాయి, నవంబర్ 25,ప్రభాతవార్త : దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలో మరింత వేగంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉందని మండల విద్యాశాఖ అధికారి 1 ఎం శ్రీనివాస్ అన్నారు. పోతనపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన అర్జున్, సీతా దంపతులు విద్యార్థులకు స్వెటర్లు విరాళంగా ఇవ్వగా మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలో అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాలలోని మధ్యాహ్నం భోజనాన్ని రుచి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం పథకం ఏజెన్సీ విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి సుబ్రహ్మణ్యేశ్వరుడి షష్టి మహోత్సవాలు ప్రారంభం.



ముదినేపల్లి. నంబర్ 25.( ప్రభాతవార్త). జిల్లాలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవస్థానంలో ఒకటైన సింగరాయపాలెం, చేవూరుపాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీవల్లి దేవ సేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక షష్టి మహోత్సవం నేటి నుంచి డిసెంబర్ 7వ తారీకు వరకు అంగరంగ వైభవంగా జరుగునని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి రుద్రరాజు గంగా శ్రీదేవి పత్రికా ముఖముగా తెలిపారు తెలిపారు. మంగళవారం స్వామివార్లను పెండ్లి కుమారులను చేయుట బుధవారం అమ్మవారి దివ్య కళ్యాణం మహోత్సవం నిర్వహించబడుతుందని, అదేవిధంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అంతరాయం కలవకుండా స్వామివారిని తిలకించేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశామని, ముఖ్యంగా మహిళలకు పుణ్య స్థానాలు చేసేందుకు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఎటువంటి దొంగతనాలు జరగకుండా పోలీస్ పహారా, సి సి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని నిన్ను తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మట్టపర్రులోని అదిఆంధ్ర పేట చర్చికి 30 సిమెంట్ బస్తాలు అందజేత



పోడూరు, నవంబర్ 25,ప్రభాత వార్త: మండలం మట్టపర్రు గ్రామానికి చెందిన అదిఆంధ్ర పేటలో నిర్మాణం జరుగుతున్న నూతన చర్చికి ధర్మారావు ఫౌండేషన్ ఉదారంగా ముందుకు వచ్చింది. చర్చీ నిర్మాణ పనులకు అవసరమైన సిమెంట్ కోసం సంఘ సభ్యులు జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు దృష్టికి వెళ్లగా సానుకూలంగా స్వీకరించిన మంత్రి సూచన మేరకు ఫౌండేషన్ తరపున 30 సిమెంట్ బస్తాలను అందజేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుండే ధర్మారావు ఫౌండేషన్ ఈ చర్యకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు. చర్చి నిర్మాణం వేగవంతం కావడానికి ఈ సాయం ఎంతో ఉపయోగపడుతుందని సంఘ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కూటమి నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి, ఆధ్యాత్మిక వాతావరణాన్ని బలపరచడంలో ఈ సాయం కీలక పాత్ర పోషిస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# పోడూరు గ్రామంలో రైతన్న - మీకోసం



పోడూరు, నవంబర్ 25,ప్రభాత వార్త:: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న %-% మీకోసం కార్యక్రమం భాగంగా మంగళవారం పోడూరు గ్రామంలోని అంబటివాని చెరువు ప్రాంతాన్ని మండల తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సందర్శించారు. అనంతరం రామాలయం వద్ద రైతు కుటుంబాలతో సమావేశమై ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సయ్యద్ మౌలాన ఫాజిల్ రైతులకు ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ మద్దతు ధర, ఆధునిక వ్యవసాయ యంత్రాల వినియోగం, వరిసాగుతో పాటు రాగులు, జొన్నలు వంటి ప్రత్యామ్నాయ పంటల ప్రాధాన్యం, ఎరువుల వినియోగాన్ని తగ్గించే విధానాలు మొదలైన అంశాలను వివరించారు. అలాగే పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ ద్వారా అందుబాటులో ఉన్న వివిధ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# షష్టి కల్యాణోత్సవాల్లో పాల్గొన్న తణుకు ఎమ్మెల్యే ఆరు మిల్లి.

అత్తిలి-నవంబర్ 25 (ప్రభాతవార్త ):అత్తిలిలో జరుగుతున్న వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు సందర్భంగా నిర్వహించిన కల్యాణ మహోత్సవం లో తణుకు శాసనసభ్యుడు ఆరు మిల్లి రాధాకృష్ణ దంపతులు పాల్గొన్నారు. కళ్యాణ్ నిర్వహించిన ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్ దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఉంగుటూరు మాజీ శాసనసభ్యుడు పుప్పాల వాసు బాబు కూడా కల్యాణోత్సవాల్లో పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి




వేలేరుపాడు, నవంబర్ 25,ప్రభాత వార్త : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్లను నోటిపై చేయడాన్ని వేలేరుపాడు సిఐటియు మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మడివి దుర్గారావు మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడుకోవడం కోసమే బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని మరోసారి తేటతెల్లమైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ల కోడ్లను తెచ్చిందని మండిపడ్డారు.నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ పాల్గొని మద్దత్తు తెలియజేశారు. సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక విధానాలపై, లేబర్ కోడ్ల రద్దుకు భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిఐటియు మండల అధ్యక్ష సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు బొగారి వెంకటేశ్వర్లు, సువ్వేటి లత, పిట్టా ముత్తమ్మ,నాగమణి, లక్ష్మి, మాస లక్ష్మి, నర్సమ్మ, సుజాత, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొత్త వెంకటేశ్వర్లు, గుమ్మల వెంకటనర్సయ్య, బాబులం తదితరులు ఉన్నారు.

# "అన్నదాత సుఖీభవ" పై అవగాహన,



పెనుమంట్ర-ప్రభాతవార్త :మండలంలోని జుత్తిగ గ్రామంలో "రైతన్న మీకోసం" అన్నదాత సుఖీభవ గురించి స్థానిక తహసిల్దార్ వై రవికుమార్ ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సాగు పద్ధతులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు గొలుగూరి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ వీరవల్లి రాంబాబు, బిజెపి నాయకులు బ్రహ్మానంద రెడ్డి, సోం భాస్కర్ రెడ్డి, నల్లిమిల్లి నర్సిరెడ్డి, వీరవల్లి సత్యనారాయణ, కర్రి శ్రీనివాస్ రెడ్డి, కర్రి హనుమంతు రెడ్డి, సాయిబాబా రెడ్డి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు పిలుపు,
పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్:9704502377

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ.



ఆగిరిపల్లి నవంబర్ 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని వట్టిగుడిపాడులో అయ్యప్ప పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగ నిర్వహించారు. సాయి గురు స్వామి 18 కలిశాలతో పడిపూజ నిర్వహించారు. ఆగిరిపల్లి శర్మ గురు స్వామి భజన పాటలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. రామాలయం సెంటర్ ఉత్సవ కమిటీ అధిక సంఖ్యలో అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.

# పోటీల్లో యస్.వి.కె.పి కళాశాల సత్తా చాటిన విద్యార్థులు

పెనుగొండ, నవంబర్ 22( ప్రభాతవార్త ):మహిళల టేబుల్ టెన్నిస్ అంతర్ కళాశాలల పోటీలు మరియు అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తరపున తమ కళాశాలనే ఆతిథ్య కళాశాలగా ఎంపిక చేసినందుకు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రసన్న శ్రీ కి కళాశాల పాలకవర్గ అధ్యక్షులు తాడి నాగిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈనెల 22వ తేదీన యస్.వి.కె.పి కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాలల మహిళల టేబుల్ టెన్నిస్ పోటీలలో యస్.వి.కె.పి మరియు డా. కె.ఎస్. రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (%బూ%) జట్టు తృతీయ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. వై.వి.వి. అప్పారావు ప్రకటించారు.అలాగే, పురుషుల విభాగంలోని అంతర్ కళాశాలల టేబుల్ టెన్నిస్ పోటీలు ఈనెల 24వ తేదీన ముక్తేశ్వరంలో ఉన్న శ్రీ వై.వి.యస్ & శ్రీ బి.ఆర్.యమ్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో జరిగాయి. ఈ పోటీలలో యస్.వి.కె.పి కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారని కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ డా. కలిదిండి రామచంద్ర రాజు అభినందనలు తెలిపారు.అంతర్ విశ్వవిద్యాలయ స్థాయి పోటీలలో పాల్గొనే అర్హతను మహిళల విభాగంలో జి. రేణుక, పురుషుల విభాగంలో కె. సురేంద్ర సంపాదించినట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా. బి. బాపిరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ సుబ్రహ్మణ్యరాజు, విశ్రాంత తెలుగు విభాగాధిపతి మరియు పూర్వ విద్యార్థుల సంఘ అధ్యక్షులు రంకిరెడ్డి రామ్మోహనరావు, కళాశాల సూపరింటెండెంట్ సంక్రాంతి సూర్యనారాయణ తదితరులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల పై అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

ప్రభాతవార్త జంగారెడ్డిగూడెం : స్థానిక చత్రపతి శివాజీ త్రీ శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు అధ్యక్షతన పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మానవ హక్కులపై అంతర్జాతీయ అంతర్జాల సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. ప్రసాద్ బాబు మాట్లాడుతూ మానవ హక్కులకు సంబంధించిన అంతర్జాతీయ అంతర్జాల సదస్సు నిర్వహించినందుకు పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి ఎమ్. శ్రీనివాసరావు కు అభినందనలు తెలియజేశారు.మానవ హక్కులు ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కును ఇస్తాయని జాతి, లింగ, కుల, మత వంటి ఎలాంటి భేదాలు లేకుండా అందరూ సమాన హక్కులతో జీవించేలా చేస్తాయని అందరూ హక్కులను సద్వినియోగం చేసుకొని ఆనందం గా జీవించాలని అన్నారు. ప్రొఫెసర్ బ్రహ్మనాయుడు వెల్స్ యూనివర్సిటీ యునైటెడ్ కింగ్డమ్ నుంచి మాట్లాడుతూ మాగ్నా కార్టా ఇది 1215 లో ఇంగ్లాండ్ రాజు జాన్, బారన్‌ల ఒత్తిడితో జారీ చేసిన ఒక చారిత్రక పత్రం అని ఇది పౌరుల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛలకు సంబంధించిన తొలి లిఖిత పత్రం మరియు రాచరిక అధికారాన్ని పరిమితం చేసింది అని అన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించిందని అన్ని దేశాలు పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా ఈ పత్రం లో నిర్దేశించారని, ప్రతి వ్యక్తి మన హక్కులను ఉపయోగించుకోవాలని డెవలప్మెంట్ అంటే ప్రతీ మనిషి తన హక్కులను ఉపయోగించుకుంటూ సంతోషంగా ఉండటం అని అన్నారు.ప్రొఫెసర్ బి. అశోక్ పోలీస్ అకాడమీ స్పెయిన్ మాట్లాడుతూ సమానత్వం సౌభ్రాతత్వం అనేది అన్ని దేశాల్లో ఉండాలని ఎన్ని పోరాటాలు చేసినప్పటికీ సమానత్వం అనే విషయం అందుపట్టలేని విషయం అని అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వివక్షత ఉండటం ఆశ్చర్యకరమని దక్షిణ అమెరికాలో అయినా ఆఫ్రికా లో అయినా ఆసియాలో అయినా మహిళలకు ఎక్కడా సమానత్వం లేదని చాలా ప్రాంతాలలో హింసకు గురి అయ్యేది మహిళలే అని యుద్ధ సమయాలలో మహిళలు ఎన్నో రకాల హింసలకు,అరాచకత్వాలకు గురవుతున్నారని కానీ మహిళా శక్తిని తెలుసుకోవాలంటే రష్యన్ విప్లవంలోనే తెలుసుకోవాలని ఏదిఏమైనాప్పటికీ కుల, మత, జాతి, లింగ విభేదాలు లేకుండా అన్ని ప్రాంతాలలో ప్రజలకు సమానత్వం అనేది రావాలి అని అన్నారు.కాలేష్ బెహరా డి. ఎస్. కాలేజ్ ఒడిస్సా నుంచి మాట్లాడుతూ మానవ హక్కుల చట్టపరమైన నిబంధనలు జాతీయంగా మరియు అంతర్జాతీయంగా విస్తృతమైన చట్రాన్ని కలిగి ఉన్నాయని భారతదేశంలో, భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులను కల్పించడం ద్వారా మానవ హక్కుల పరిరక్షణకు ప్రధాన ఆధారాన్ని అందిస్తుందని దీనితో పాటు మానవ హక్కుల పరిరక్షణ చట్టం వంటి చట్టాలు మానవ హక్కుల ఉల్లంఘనలను నివారించడానికి ప్రత్యేక యంత్రాంగాలను ఏర్పాటు చేసి పనిచేస్తున్నాయని అన్నారు.డా. డి. రవీంద్ర సతీష్ బాబు అసోసియేట్ ప్రొఫెసర్ యోగివేమన యూనివర్సిటీ కడప మాట్లాడుతూ మంచి మానవ సంబంధాలు సమాజ అభివృద్ధికి మరియు వ్యక్తుల సంపూర్ణ అభివృద్ధికి సహాయపడతాయని, సమర్థవంతమైన మానవ సంబంధాల నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఒక వ్యక్తి ఇతరులతో మెరుగ్గా సహకరించవచ్చు మరియు ఆరోగ్యకరమైన బంధాలను నిర్మించుకోగలుగుతాము అని, మానవ సంబంధాలు సక్రమంగా ఉన్నప్పుడు మానవ హక్కులు రక్షించుకోగలుగుతామని అన్నారు.

# రైతులు కోసం ప్రత్యేక యాప్ ఆవిష్కరణ.



అత్తిలి- నవంబర్ 25( ప్రభాతవార్త): రైతన్న మీకోసం కార్యక్రమం కింద రైతులకు వ్యవసాయం లాభసాటిగా కావాలంటే చేయాల్సిన కార్యక్రమాలపైఎ పి ఏ ఐ ఎం ఎస్ యాప్ ను ఆవిష్కరించినట్లు అత్తిలి వ్యవసాయ అధికారి టి కే రాజేష్ తెలిపారు. రైతు సేవా కేంద్రంలో రైతులను కలిసి వారికి ప్రభుత్వం వారు అందించే సేవలు తెలియజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించినట్లు చెప్పారు.వారం రోజులలో మండలంలో గల 11 వేల మంది రైతులను కలిసి ప్రభుత్వ కార్యక్రమాలు, రైతు సేవా కార్యక్రమాలను తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 400 మంది కుటుంబాలను కలిసినట్లు తెలిపారు. చివరగా గ్రామసభలు నిర్వహించి వ్యవసాయ కార్యక్రమాలపై కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తామని తెలిపారు.

# జనసేనలోకి 'చిక్కాల'



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: జనసేన పార్టీలోకి తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలను గ్రామానికి చెందిన చిక్కాల సత్యనారాయణ వెళ్ళనున్నారు. ఈయన గతంలో ఆరుగొలను సొసైటీ త్రీ మెన్ కమిటీ చైర్మన్గా కొనసాగారు. గతంలో వైసిపి పార్టీలో నాయకునిగా కొనసాగారు. అయితే ఈయన జనసేన పార్టీలోకి వెళ్ళనున్నట్లు తెలిసింది. ఈనెల 28, 29 తేదీల్లో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో చిక్కాల సత్యనారాయణ జనసేన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈయన జనసేన పార్టీలోకి రావడం పట్ల పలువురు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పైరసీలో రాటుదేలిన నేరగాడు రవి

● కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా సినిమాలు పోస్టింగ్

● ఇంకా నడుస్తున్న వెబ్‌సైట్లు ● వెబ్-3 టెక్నాలజీతో ప్రమాదం: అదనపు సిపి శ్రీనివాస

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అనేక సినిమాలతో పాటు ఓటిటి కంటెంట్లను పైరసీ చేస్తూ సినీ రంగాన్ని సంక్షోభంలో నెట్టిన పైరసీ కేటుగాడు ఇమ్మంది రవి గోల్‌మాల్ వ్యవహారాలపై నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్ సంచలన విషయాలను వెల్లడించారు. మంగళవారం బషీర్‌బాగ్‌లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇమ్మంది రవి రాటుదేలిన నేరగాడని అన్నారు. రవి తన గోల్‌మాల్ కార్యకలాపాల కోసం మొదట ఐ బొమ్మ డొమైన్‌ను ఎన్‌జల అనే కంపెనీలో రిజిస్టర్ చేసుకున్నాడని, దీని తరువాత మరో కంపెనీ నుంచి హోస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. ఐ బొమ్మ వెబ్‌సైట్ సొంతంగా కాకుండా మరో కంపెనీ నుంచి హోస్ట్ చేసినట్లు తమ విచారణ లో వెలుగు చూసిందని, ఇందుకోసం అనేక అడ్డదారులు తొక్కాడని ఆయన తెలిపారు. ఇక రవి కంటెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం ద్వారా సినిమాలను పోస్ట్ చేసేవాడని, తనను ఎవరూ పట్టుకోలేదని రవి అనుకునేవాడని, అయితే చట్టం నుంచి అతను ఎంతో కాలం తప్పించుకోలేక పోయాదని శ్రీనివాస్ వెల్లడిం చారు, పైరసీ వల్ల రవి ఇప్పటి వరకు సుమారు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించినట్లు తమ విచారణలో తేలిందని ఆయన అన్నారు. రవి ఐ బొమ్మతో పాటు బప్పం వెబ్‌సైట్‌ల ద్వారా సినిమాలను పోస్ట్ చేసేవాడని ఆయా వెబ్ సాఫ్ట్‌వేర్‌లో రీడైరక్ట్ స్క్రిప్ట్ రాశాడని, దీంతో పాటు గేమింగ్, బెట్టింగ్ వెబ్‌సైట్లకు వినియోగదారుల సమాచారం వెళ్లేదని ఆయన తెలిపారు. రవి అరెస్టు వెనుక అతని భార్య ఇచ్చిన సమాచారం పోలీసులకు ఉపయోగపడిందనేది అవాస్తవమని ఆయన తెలిపారు. అతన్ని తాము సొంత సమా చారంతోనే పట్టుకున్నామని శ్రీనివాస్ తెలిపారు. ఈకేసులో రవి భార్యను తాము విచారించలేదని ఆయన తెలిపారు. ఇక పైరసీ కేసుల విచారణ చాలా సంక్లిష్టతతో కూడుకున్నదని శ్రీనివాస్ చెప్పారు. రవి ఒంటరిగాడని లక్ష డాలర్లు వెచ్చించి కరేబియన్ దీవుల్లో పౌరసత్వం పొందాడని, చట్ట ప్రకారం ఇతను ఇప్పుడు భారత పౌరుడు కాదని ఆయన తెలిపారు. తాను చేసిన నేరాల తాలూకు భయంతో రవి వారానికి ఒక దేశం మారుతుం డేవాడని, ఈ క్రమంలోనే అతను ఈజీ మనీకి అలవాటు పడ్డాడని, జల్సా జీవితం గడుపుతుండే వాడని ఆయన అన్నారు. మన దేశ చట్టాల ప్రకారం విదేశీయులు ఇక్కడ నేరాలకు పాల్పడితే అది నేరమేనని, వారిపై విచారణ సాగుతుందని, నేరగాళ్ల అప్పగింతపై అనేక దేశాలతో మనకు ఒప్పందాలు న్నాయని శ్రీనివాస్ తెలిపారు. కాగా రవి వెబ్‌సైట్లక నిఖిల్ అనే వ్యక్తి డిజైన్ చేసేవాడని అదనపు పోలీసు కమిషనర్ తెలిపారు.

### పైరసీ వెబ్‌సైట్లు ఇప్పటికీ నడుస్తున్నాయి...

ఇదిలావుండగా రవి అరెస్టు తరువాత కూడా పైరసీ వెబ్‌సైట్లు నడుస్తున్నా యని అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్ వెల్లడించా రు. తమిళ్ ఎంవి, మూవీరూల్జ్ లాంటి పలు పైరసీ వెబ్‌సైట్లు ఇప్పటికీ కొనసాగుతూనే వున్నాయని, వీటి నిర్వాహకులను పట్టుకునేందుకు ప్రయత్న ం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఐ బొమ్మ పాపులర్ అయ్యాక దాని పేరును చాలా మంది వాడుకుంటున్నారని, సినిమాల సమీక్షలకు ఈ వెబ్ సైట్‌ను వాడుకోవడం పెరిగిందని ఆయన తెలిపారు. త్వరలో వెబ్ 3 టెక్నాలజి రాబోతుం దని, ఇది వచ్చేస్తే సినీ పైరసీని పట్టుకోవడం చాలా కష్టమని, ఈ విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీనివాస్ తెలిపారు.

### ఐ బొమ్మ రవిని మరో వారం రోజుల కస్టడీ కోరుతూ పోలీసుల పిటిషన్

పైరసీ కేటుగాడు ఐ బొమ్మ రవిని మరో వారం రోజుల పాటు కస్టడీలోకి అనుమతించాలని సిటీ సైబర్ క్రైంపోలీసులు మంగళవారం నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలుచేశారు. మొదటి దఫాగా రవిని గత గురువారం నుంచి సోమవారం వరకు ఐదురోజుల పాటు పోలీసులు విచారించడం తెలి సిందే. ఈవిచారణలో రవి పెద్దగా సహకరించ లేదని, ఈ నేపథ్యంలో అతని గోల్‌మాల్ వ్యవ హారాలపై మరింత సమాచారం సేకరించాల్సి వున్నందున మరోవారం రోజులపాటు కస్టడీకి అనుమతించాలని పోలీసులు కోర్టును కోరారు. దీనిపై బుధవారం విచారణ జరగనుంది.

# మ్యూల్ ఖాతాల ద్వారా రూ.24 కోట్ల దోపిడీ

రాజస్థాన్ సైబర్ నేరగాళ్లకు ఖాతాలిచ్చిన 8మంది అరెస్టు





సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు ఇచ్చిన నేరగాళ్ల నుంచి స్వాధీనం చేసు కున్న వస్తువులను మీడియాకు చూపుతున్న నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** రాజస్థాన్‌లోని బడా సైబర్ నేరగాళ్ల సైబర్ నేరాలకు సహకరించడంతో పాటు వారి దోపిడీకి ఉపయోగప డేందుకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు సమర్పించిన హైదరాబాద్ వాసులు ఎనిమిది మందిని సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం 127 మ్యూల్ ఖాతాలు సైబర్ నేరగాళ్లకు అందగా వీటి ద్వారా 24 కోట్ల 20 లక్షల రూపాయలకు పైగా అమాయకుల డబ్బులను నేరగాళ్లు దోచుకున్నారు. మ్యూల్ ఖాతాల విషయంలో కొంతకాలంగా కఠినంగా వుంటున్న పోలీసు విభాగం ఈ తరహా నేరాలకు పాల్పడుతున్న వారిపై నిఘా వుంచి వీ రిని అరెస్టు చేసింది. ఈ సందర్భంగా మ్యూల్ ఖాతాలు ఇచ్చిన వారి నుంచి పెద్ద సంఖ్యలో పాస్ పుస్తకాలు, క్రెడిట్, డెబిట్ కార్డులతో పాటు మరి కొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను నగర అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్ మంగళవారం మీడి యాకు వెల్లడించారు. రాజస్తాన్‌కు చెందిన కన్నయ్య, రమేష్, పూనం అనే సైబర్ నేరగాళ్ల దేశ వ్యాప్తంగా తిరుగుతూ అమాయకులను, అత్యాశపరులను ఎంచుకుని వారికి కొంత కమీషన్ ఆశ చూపుతూ మ్యూల్ ఖాతాలు తెరిపిస్తుంటారు. ఈక్రమంలో 2023లో కన్నయ్య హైదరాబాద్‌కు రాగా ఒక ఆటోలో సికింద్రాబాద్ ప్రాంతంలో వెళ్లాడు. ఈ ఆటో డ్రైవర్ బోడుప్పల్‌కు చెందిన పూజారి జగదీష్ (31)తో మాటలు కలిపి, అతని ఆర్థిక పరి స్థితిని తెలుసుకుని తనతో చేతులు కలపాలని, సైబర్ నేరాలకు సహకరించాలని, ఇందుకోసం మ్యూల్ ఖాతాలు తెరిచి, వాటిని తమకు ఇవ్వాలని కోరాడు. ఇందుకు జగదీష్ అంగీకరించడంతో పాటు తన కుటుంబసభ్యులు, సన్నిహితుల చేత మొత్తం 127 మ్యూల్ ఖాతాలను తెరిచాడు. వీటి ద్వారా వచ్చిన పాస్ బుక్కులు, ఎటిఎం కార్డులు, ఇతరత్రా అన్నింటిని జగదీష్ కన్నయ్యకు ఇచ్చాడు. ఇలా జగదీష్ ఇచ్చిన 127 మ్యూల్ ఖాతాల ద్వారా కన్నయ్య బృందం దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో పలురకాల సైబర్ నేరాలకు పాల్పడి మొత్తం 24 కోట్ల 10 లక్షల 16 వేల 618 రూపాయలను దోచుకుంది. ఇదే సమయంలో మ్యూల్ ఖాతాల నుంచి 23 కోట్ల 99 లక్షల 31 వేల 550 రూపాయలను నేరగాళ్ల ముఠా విత్ డ్రా చేసుకుంది. మ్యూల్ ఖాతాలలో వున్న 16 లక్షల 31 వేల 155 రూపాయలను పోలీసులు జప్తు చేశారు. అయితే ఎఫ్ఐఆర్‌లలో వున్న సైబర్ నే రాల తాలూకు డబ్బులు కోటీ 60 లక్షల 56 వేల 201 కావడం గమనార్హం. కాగా కన్నయ్య బృందానికి మ్యూల్‌ఖాతాలు ఇచ్చిన నేరగాళ్లలో జగ దీష్‌తో పాటు బోడుప్పల్ నివాసి గురుదాస్ సునీల్ కుమార్ (27), గుంటి మన్‌దీప్ (27), పర్లపల్లి నిఖిల్ (29), పొలాస్ ప్రవీణ్ (29), జూబ్లీహిల్స్ కు చెందిన బల్వంత్ బాలాజి (27), బీబీనగర్‌కు చెందిన బొల్లు బాలు (21), అంబర్‌పేట్‌కు చెందిన బత్తుల పవన్ (24) లను అరెస్టు చేశారు. ఎని మిది మంది తమ స్నేహితులు, కుటుంబ సభ్యుల పేరిట పలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించి చెక్కు పుస్తకాలు, ఎటిఎం కార్డులు, పాస్ బుక్కులు, పాన్ కార్డులు, ఆధార్ కార్డులను సైబర్ నేరగాళ్ల బృందానికి ఇవ్వడంతో వారు యధేచ్ఛగా సైబర్ నేరాలకు పాల్పడి రెండేళ్ల వ్యవధిలో 24 కోట్ల రూపాయలను దోచుకున్నారు. కాగా మ్యూల్ ఖాతాలు తెరిచినందుకు ప్రతీ ఖాతాకు 1500 రూపాయల నుంచి మూడు వేల రూపాయలను సైబర్ నేరగాళ్ల ముఠా అందించేది. దీంతో పాటు సైబర్ నేరాలు జరిగినపుడు కొంత కమీషన్ ఇచ్చేది. పట్టుబడ్డ నిందితుల నుంచి 11 బ్యాంకు పాస్ పుస్తకాలు, 14ఎటిఎం కార్డులు, 12 చెక్కు బుక్కులు, ఆరు సిం కార్డులు, ఎనిమిది సెల్‌ఫోన్లు, ఒక తాబ్, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. పట్టుబడ్డ సైబర్ నేరగాళ్లు రాచకొండలోని వనస్థలిపురం, సైబరాబాద్‌లోని రాజేంద్రనగర్, కర్నాటకలోని ఎలహంక, సెన్ సెంటర్, బిల్వారాలో నేరాలకు పాల్పడినట్లు తేలింది. సైబర్ నేరగాళ్లకు ఎవ రైనా మ్యూల్ ఖాతాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు పోలీసు కమిషనర్ (క్రైం అండ్ సిట్) శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సైబర్ క్రైం డిసిపి అర విందబాబు, టాస్క్‌ఫోర్స్ అదనపు డిసిపి అందె శ్రీనివా సరావు, ఎసిపిలు జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎపి లాజిస్టిక్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు

# రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

● ఐదు అంశాలను అనుసంధానించనున్న ఎపి లింక్ ● ఎపిలింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలి ● సచివాలయంలో ఉన్నత సమీక్షలో సిఎం చంద్రబాబు



విజయవాడ నవంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ లాజిస్టిక్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మంగళవారం సచివాలయంలో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసే హోల్డింగ్ కంపెనీ తరహాలో ఏపీలింక్ వ్యవహరించనుంది. మొత్తంగా ఐదు రంగాలను ఈ కార్పొరేషన్ అనుసంధానించనుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్లు, అంతర్గత జలరవాణా, గిడ్డంగులు.. వీటిని అనుసంధానిస్తూ లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడంతో పాటు... లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా ఏపీ లింక్ బాధ్యత తీసుకోనుంది. ఇక రాష్ట్రంలోని లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల అమలు, సమన్వయం, పర్యవేక్షణకు ఏపీ లింక్ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించనుంది. ఈ కార్పొరేషనుకు ఓ ఎండీ, వివిధ అనుబంధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సలహా కమిటీ, క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులను అమలు చేయడానికి జిల్లా స్థాయి సెల్స్ ఏర్పాటు చేయనున్నారు. ఈ వివరాలను ఐ అండ్ ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖ్యమంత్రికి వివరించారు. ఏపీ లింక్ ద్వారా లాజిస్టిక్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చూడాలని, అలాగే క్షేత్ర స్థాయిలో వివిధ రంగాలకు అవసరమైన లాజిస్టిక్స్ అందించే విషయంలో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# మన సంస్కృతి, నాగరికత భారతదేశానికి పునాది



విజయవాడ, నవంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి: మన సంస్కృతి, నాగరికత భారత దేశానికి పునాదిగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సనాతన ధర్మం యొక్క లోతైన జ్ఞానం మనకు సహనం, శాంతి, సామరస్యంతో పాటు సృష్టి పట్ల లోతైన గౌరవాన్ని నేర్పిందని తెలిపారు. వలస పాలకులు, తూర్పు భారతదేశ వ్యాపారులు కలిసి మన భౌతిక సంపదను దోచుకోవడమే కాకుండా న్యూనత, తక్కువ ఆత్మ గౌరవం వంటి విత్తనాలను కూడా నాటారని అన్నారు. మేధో, సాంస్కృతిక విధ్వంసాన్ని థామస్ బాబింగ్టన్ మెకాలే వంటి వ్యక్తులు చాకచక్యంగా ప్రణాళిక చేసి అమలు చేశారని చెప్పారు. వారు ఇంగ్లీషును సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నాడని, మన సొంత వారసత్వం గురించి సిగ్గుపడటం నేర్పిన మేధో.. సాంస్కృతిక బానిసత్వానికి ఒక బ్లూప్రింట్ వంటి వారని అభివర్ణించారు. వలసవాదులు భౌతికంగా వెళ్లిపోయిన చాలాకాలం తర్వాత ఈ వలస మనస్తత్వానికి సంబంధించిన హ్యాంగోవర్ ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మన సొంత గుర్తింపును తిరిగి పొందేందుకు.. నిర్ణయాత్మక చొరవ తీసుకున్నందుకు సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రేస్‌కోర్స్ రోడ్ పేరును లోక్ కళ్యాణ్ మార్గ్‌గా మార్చడం ప్రజల దృష్టిని సంక్షేమం వైపు మారుస్తుందన్నారు. ఈరోజు శ్రీరామ జన్మభూమి ఆలయంలో ధ్వజారోహణం (జెండా ఎగురవేయడం) కార్యక్రమం.. సాంస్కృతిక పునరుజ్జీవనం, నాగరికత ధృవీకరణను సూచిస్తుందని చెప్పారు. మనందరిలో భారత్ భవిష్యత్తు ఉందని.. మన మూలాలతో తిరిగి కనెక్ట్ అవుదామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.

# గంజాయి విక్రేతల ముఠా అరెస్టు

4 కేజీల గంజాయి, 8 సెల్ ఫోన్లు, రూ.2700 నగదు, బైకు స్వాధీనం

అనంతపురం కలెక్టరేట్, నవంబరు 25 ప్రభాతవార్త: అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన అనంతపురం త్రీటౌన్ పోలీసులు. విశాఖ జిల్లా తునిలో కొనుగోలు చేసి అక్రమంగా రైలులో తరలించడం అనంతపురం, బాగేపల్లిలో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని త్రీ టౌన్ సిఐ రాజేంద్ర యాదవ్, వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు చెప్పారు. మంగళవారం సిఐ ఆధ్వర్యంలో గంజాయి విక్రేతల ముఠా ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ చెప్పారు అరెస్ట్ అయిన వారిలో అనంతపురం జిల్లా వాసులు హాజీ రహమత్, కురుగుంట బువ్వమ్మ, ఎట్టి మనోజ్ కుమార్, షేక్ అస్లాం బాష, బందలవాడ రవి కుమార్, ఏలూరు సాలోమన్, జ్యోతుల ప్రవీణ్ కుమార్, సోల్లెం దినేష్ గౌడ్, ప్రస్తుతం అరెస్టయిన వారిలో ఎట్టి మనోజ్ కుమార్, షేక్ అస్లాం బాష గంజాయి, తదితర మత్తు పదార్థాలకు, జల్సాలు, చెడు అలవాట్లకు లోనయ్యారు. ఇందుకు సరిపడా ఆదాయం లేకపోవడంతో ఎలాగైనా సులువుగా డబ్బు సంపాదించాలని భావించి నెల క్రితం హాజీ రహమత్, కురుగుంట బువ్వమ్మతో పరిచయం ఏర్పరుచుకున్నారు. మిగితా నలుగురు నిందితులను కూడా కలుపుకుని ముఠాగా ఏర్పడ్డారు. డబ్బు సులువుగా అక్రమ మార్గం ద్వారా సంపాదించాలని పథకం పన్నుకున్నారు. వీరిని



జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసులు రావు పర్యవేక్షణలో అనంతపురము త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేంద్రనాథ్ యాదవ్, సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం 5.00 గంటల సమయంలో అనంతపురము రూరల్ మండలము, రాజీవ్ కాలనీ నుండి నేషనల్ పార్కుకు పోవు దారిలో నాగులకట్ట వద్ద అరెస్టు చేసామని పోలీసులు చెప్పారు. వీరందరిని విశాఖ జిల్లా తునిలో కొనుగోలు చేసి అనంతపురంలో విక్రయిస్తున్న ఏడుగురు గంజాయి విక్రేతల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న అనంతపురము త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ జి.రాజేంద్రనాథ్ యాదవ్, సబ్‌ఇన్‌స్పెక్టర్ సి, వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు.

# ఊగిసలాటకు తెరదించండి

### ఏదో ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది: సీఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, నవంబరు 25:** కర్ణాటకలో సీఎం మార్పు ఊహాగానాలకు సాధ్యమైనంత తొందరగా తెరదించాలని, ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కాంగ్రెస్ హైకమాండ్ కు విజ్ఞప్తి చేశారు. నవంబర్‌లో సీఎం మార్పు ఉండవచ్చునని ఎప్పటి నుంచో ఊహాగానాలు మొదలయ్యాయి. నవంబర్ నెల ముగింపునకు వచ్చినా ఆ ఊహాగానాలకు ఇంకా తెరపడటం లేదు. ఈ ఊహాగానాలపై సిద్ధరామయ్య మరోసారి స్పం దించారు. ఆ వార్తలకు శుభం కార్డు వేసేలా త్వరలో నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. 2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ గద్దెనెక్కిన నాటి నుంచి రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. నవంబర్ 20తో ఆ రెండున్నరేళ్ల గడువు ముగిసింది. దాంతో కర్ణాటక రాజకీ యాలు వేడెక్కాయి.

## దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆశిష్ మెహ్రోత్రా



**తార్నాక, నవంబరు 25 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ (ఐ.ఆర్.ఎస్.ఈ.ఈ.) 1992 బ్యాచ్ అధికారి ఆశిష్ మెహ్రోత్రా సికింద్రా బాద్‌లోని రైల్ నిలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దక్షిణ మధ్య రైల్వేలో సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరిం చడానికి ముందు ఆయన న్యూఢిల్లీలోని ఉత్తర రైల్వేలో చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్ (సి.ఈ.డి.ఈ)గా బాధ్యతలను నిర్వర్తించారు. న్యూఢిల్లీ లోని నార్తన్ రైల్వేలో చీఫ్ ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ ఇంజనీర్‌గా పటియాలాలోని లోకోమోటివ్స్ వర్క్స్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా సేవలను అందించారు. ఇందులో ఆయన విద్యుత్ పంపిణీ మరియు మౌలిక సదుపా యాల నిర్వహణ రంగంలో గణనీయమైన కృషి చేశారు. మెహ్రోత్రా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎనర్జీ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీని చేశారు. భారతీయ రైల్వేలలో బలమైన విద్యానేపథ్యంతో పాటు విస్తృతమైన వృత్తిపరమైన అనుభవాన్ని ప్రతిబింబిస్తూ వారు మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎం.బి.ఎ) ను కూడా పూర్తి చేశారు. ఆయన భారతీయ రైల్వేలలో న్యూఢిల్లీ లోని ఐ.ఆర్.సి.ఓ.ఎన్ కు చీఫ్ జనరల్ మేనేజర్, రైల్వేబోర్డులో డైరెక్టర్ (సేఫ్టీ), న్యూఢిల్లీ డి.ఎం.ఆర్.సి జాయింట్ జనరల్ మేనేజర్ అండ్ జనరల్ మేనేజర్, వంటి వివిధ ముఖ్య మైన పదవులలో సేవలను అందించారు. ఆయనకు 1995లో ప్రతిష్టాత్మకమైన ప్రెసిడెంట్ మెడల్ (ఆర్.ఎస్.సి), 2000లో ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్స్ అవార్డు, 2006లో రైల్వే మంత్రి అవార్డు మరియు 2023లో అతి విశిష్ట రైల్ సేవా పురస్కార్ ప్రధానం చేశారు.

# కర్రెగుట్టల్లో సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్

### మావోయిస్టుల అడ్డాలో భద్రతా బలగాల స్థావరం




కర్రెగుట్టల్లో ఏర్పాటు చేసిన సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్‌లో భద్రతా బలగాలు

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను ఏరివేసే లక్ష్యంతో వున్న భద్రతా బలగాలు మరో ముందడుగు వేశాయి. నిన్నటి వరకు మావోయిస్టుల అడ్డాగా వున్న కర్రెగుట్టల్లో పారామిలటరీ బలగం సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటయ్యింది. తె లంగాణ, ఛత్తీస్‌ఘడ రాష్ట్రాల మధ్య విస్తరించి వున్న కర్రెగుట్టల్లో ఇటీవల పలుమార్లు భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించడం తెలిసిందే. ఈ సందర్భంగా పలుమార్లు ఎదురుకాల్పులు కూడా జరిగాయి. ఈ కాల్పుల్లో పలువురు మావోయిస్టులు మరణించగా మరికొందరు గాయపడినట్లు వార్తలు వచ్చాయి. అయితే భద్రతా బలగాల రాకను గమనించిన మావోయిస్టులు ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయడంతో ఇక్కడ బేస్ క్యాంప్‌ను ఏర్పాటు చేయాలని సిఆర్‌పిఎఫ్ ఉన్నతాధికారులు నిర్ణయించారు. దాడుల సమయంలో మావోయిస్టుల పలు రహస్య భూగర్భ స్థావరాలు, ఆయుధాలు బయట పడ్డాయి. ఆయుధాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు నక్సలైట్ల స్థావరాలను ధ్వంసం చేశారు. కాగా కర్రెగుట్టల్లో భవిష్యత్తులో మావోయిస్టులు రాకుండా వుండేందుకు సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్‌ను పోలీసు శాఖ ఏర్పాటు చేసింది. ములుగు జిల్లా వాజేడు మండలం మోర్క్కూరు వద్ద ఏర్పాటైన ఈ బేస్ క్యాంప్‌ను సిఆర్‌పిఎఫ్ దక్షిణ విభాగం ఐజి త్రివిక్రం మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. సిఆర్‌పిఎఫ్ 39వ బెటాలియన్‌గా దీనికి నామ కరణం చేశారు. ఈ సందర్భంగా త్రివిక్రం మీడియాతో మాట్లాడుతూ కర్రెగుట్టల్లో అతి తక్కువ సమయంలోనే భద్రతా బలగాలు పట్టు సాధించాయని అన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో నక్సలైట్ల సమస్య వుండదని ఆయన హామీ ఇచ్చారు. కర్రెగుట్టల్లో సిఆర్‌పిఎఫ్ బేస్ క్యాంప్ ఏర్పాటుతో నక్సలిజం ఫ్రీ ఇండియా దిశగా మరో కీలక ముందడుగు పడిందని ఆయన తెలిపారు. ఒకప్పుడు నక్సల్స్ అడ్డాగా వున్న కర్రెగుట్టలను ప్రజల కోసం సురక్షిత ప్రాం తంగా తీర్చిదిద్దుతామని ఆయన వెల్లడించారు. త్వరలో కర్రెగుట్టపై రోడ్డును నిర్మిస్తామని, గుట్టల పై భాగంలోనూ సిఆర్‌పిఎఫ్ క్యాంపు వుండేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈప్రాంతంలో అభివృద్ధి జరిగేలా ప్రజలుకూడా సహకరించాలనిఆయన కోరారు.

# అపార్ట్‌మెంట్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య

### మార్కులు తక్కువ వచ్చాయని తండ్రి మందలింపే కారణం

**హైదరాబాద్ (తార్నాక)త,నవంబరు 25 ప్రభాతవార్త:** మార్కులు తక్కువ వచ్చాయని తండ్రి మందలిం చడంతో ఓ విద్యార్థిని అపార్ట్మెంట్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని హబ్సిగూడలో జరిగింది. ఈ సంఘట నకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ పోలీసుల కథనం ప్రకారం. హబ్సి గూడ కాకతీ యనగర్‌లో నివాసముండే కె.సుకుమార్ రెడ్డి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నాడు. సుకుమార్ రెడ్డి భార్యతో పాటు పెద్ద కూతురు కర్క సిరి వైష్ణవి(15), కుమారుడు వార్విన్ రెడ్డి ఉన్నారు. కాగా వైష్ణవి శ్రీచైతన్య స్కూల్ హబ్సిగూడ బ్రాంచ్‌లో పదవతరగతి చదువుతుంది. ఆమెకు మ్యాథ్స్‌లో మా ర్కులు తక్కువవచ్చాయి. దీనితో మంగళవారం సాయంత్రం తండ్రి కూతురు ను మందలించి భవిష్యత్ కోసం కష్టపడి చదు వుకోవాలని చెప్పాడు. దీనితో బాలిక తీవ్ర మనోవేదనకు, ఒత్తిడికి గురై మంగళవారం తెల్లవారుజామున వారుండే అపార్ట్‌మెంట్ 4వ అంతస్తు టెర్రాస్‌పై నుంచి దూకి మృతి చెందింది. ఇది గమనించిన ఆమె తండ్రి సుకుమార్ రెడ్డి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# నాతో పెట్టుకుంటే దేశం మొత్తం బిజెపి పునాదులు కదిలిస్తా

**బనగావ్(పశ్చిమబెంగాల్), నవంబరు 25:** పశ్చిమ్ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు వ్యతిరేకంగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. బనగావ్‌లో నిర్వహించిన ఈ ర్యాలీలో కేంద్ర ఎన్నికల కమిషన్ , బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీయంగా బిజెపితనతో పోరాడలేదని, తనను ఓడించడం వారికి అసాధ్యమని బెంగాల్ సీఎం స్పష్టం చేశారు. అంతేకాదు, బెంగాల్‌లో తనకు సవాల్ విసరాలని చూస్తే దేశం మొత్తం బిజెపి పునాదులను కదిలిస్తానని దీదీ హెచ్చరించారు. రాజ్యాంగ బద్ధమైన ఎన్నికలకమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించడంలేదని ఆరోపించారు. ఎన్ని కల కమిషన్ బిజెపి కమి షన్‌గా మారిం దని తీవ్రస్థాయిలో దుయ్య బ ట్టారు. బీహార్ లో ఎస్ఐఆర్ వల్లే ఫలితాలు ఆలా వచ్చా యని, అక్కడబిజెపి గేమ్‌ను ప్రతిపక్షాలు అంచనా వేయలేక పోయా యని మ మతా బెనర్జీ అభిప్రా యపడ్డారు. అంతేకాక, ఎన్నిక లకు కొద్దిరో జుల ముందు మహిళలకు రూ. 10,000 ఇవ్వడంపై కూడా దీదీ ప్రస్తావించారు. "నేను ముందు గానే చెప్పేస్తున్నా గుజరాత్‌లో (ప్రధాని నరేంద్ర మోదీస్వస్థలం) బీజేపీ ఓడిపో బోతోంది బెంగాల్‌లో గెలవడానికి వారు గుజరాత్‌ను కోల్పోవాల్సి వస్తుందని దీదీ జోస్యం చెప్పారు. ఒకవేళ అక్రమ బంగ్లాదేశీయులను తొలగించడమే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లక్ష్యమైతే బీజేపీ అధికారంలో ఉన్న రా ష్ట్రాల్లో ఈ ప్రక్రియను ఎందుకు నిర్వహిస్తున్నారని దీదీ నిలదీశారు. అంటే 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వ రాష్ట్రాల్లో చొరబాటుదారులు ఉన్నారనేది బీజేపీ అంగీకరిస్తోందా? అని ప్రశ్నించారు. ఇంతకాలం సరిహద్దు జిల్లాల్లో అక్రమ వలసదారులు నిజంగానే ఉండి ఉంటే ఇంటర్నేషనల్ బోర్డర్‌ను కాపాడే బాధ్యతఎవరిదని నేను అడగాలనుకుంటున్నాను? విమానాశ్రయాలు, కస్టమ్స్ అన్నీ కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి. కానీ నేను ఇక్కడ ఉన్నంత వరకు వాళ్లు మిమ్మల్ని వెళ్లగొట్టడానికి నేను అనుమతించనని దీదీ ఉద్ఘాటించారు. రాష్ట్రంలోని మతువా కమ్యూనిటీ మెజారిటీ ప్రాంతాల్లోని ఓటర్లు 'పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)'కింద తమను తాము విదేశీయులు గా ప్రకటించుకుంటే తక్షణమే ఓటర్ల జాబితా నుంచివారి పేర్లు తొలగిస్తారని బెంగాల్ సీఎం అన్నారు. ఎస్ఐఆర్ ముగిసి రాష్ట్రంలో ముసాయిదా ఓటర్ల జాబితా వెలువడిన తర్వాత ఈసీ, బిజెపి సృష్టించిన గందరగోళాన్ని ప్రజలు గుర్తిస్తారని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియను ఎన్నికలకు ముందు చేయాల్సిన అవసరం ఏముంచిందని, రెండు, మూడేళ్లపాటు నిర్వహిస్తే తాము సహకరిస్తామని చెప్పారు.



## 'ప్రియ'మైన మంచినీళ్ల సీసా



నువ్వు ఎప్పుడూ పక్కనే ఉండాలని ఆశ. అందుకే ఎక్కడికి వెళ్తే అక్కడికి నిన్ను తీసుకెళ్తుంటా. కానీ ఎందు కిలా నన్ను వేధిస్తున్నావ్? బండిలో పెడితే జారిపోతావ్. బ్యాగులో పెడితే కారిపోతావ్. పోనీ నేనే పట్టుకుందాం అంటే మర్చిపోతా. మర్చిపోయి నీ కోసం సినిమా క్లైమాక్స్‌లో హీరో, హీరోయిన్‌ని వెతుక్కున్నట్టు వెతుకునకంటా. ఏం చేయడం చెప్పు? నిన్ను కొనడం ఇష్టం. కడగడం మాత్రం కష్టం. ముందు బద్ధకం అడ్డుపడుతుంది. తర్వాత నీ మూత పరీక్ష పెడుతుంది. అందులో వేళ్లకు దొరకని జిడునడ ఎంతో తోమనా పోదు. నీలో నీళ్లు పోసి బ్రష్ పెట్టి పైకి తీసేనత చాలు. ఆ సబ్బునీళ్లు నాకు స్నానాలు చేయించేసునతన్నాయ్. ఎందుకిలా? పాతవి పారేయలేను. కొత్తవాటికి ఫ్రిడ్జ్‌లో చోటులేదు. మూతలు విరిగి కొన్ని, అడుగులు కరిగి కొన్ని ఇలా ఎన్నని? సరే నీకు, నాకు ఎన్నియినా ఉండనీ కానీ.. కాసనత ఎప్పుడూ పక్కనే పద్ధతిగా ఉండవోయ్! నా మంచి.. మంచి నీళ్ల సీసా కదూ! మన శరీరంలో నీరు కేవలం 2 శ్శాతం తగ్గినా.. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, సామర్థ్యం తగ్గడం మొదలవుతుంది. సరిపడా నీళ్లు తాగడం జీర్ణవ్యవస్థను, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అధికశక్తిని ఇవ్వడంతోపాటు బరువును అదుపులో ఉంచుకునేందుకు దోహదపడుతుంది. మరి ఎక్కడికి వెళ్లినా వెంట మంచినీళ్ల సీసా తీసుకెళ్తారు కదూ! ◻

## చలివేళ జాగ్రత్తలు



చలి మొదలైంది. చర్మం పొడిబారొద్దని ఎన్నెన్ని జాగ్రత్తలు తీసుకుంటామె. అప్పటివరకూ వాడుతున్న క్రీముల్నీ మార్చేస్తుంటాం. మరి మాడు పరిస్థితేంటి?

చలి ప్రభావం మాడు చర్మం మీదా పడుతుంది. ఫలితమే తలలో పొట్టులా రాలడం, దురద వగైరా. దీన్ని పట్టించుకోవడం మానేస్తే.. కురులు రాలడానికీ దారితీస్తుంది. దీన్ని మనం చుండ్రు అనుకుంటాం కానీ కాదు. అక్కడి చర్మం పొడిబారడం వల్ల వచ్చే సమస్యలివి. తగ్గాలంటే తేమ అందించాలి. ఇందుకోసం జొజొబా, ఆర్గన్ వంటి ఫ్యాటీయాసిడ్లు ఎక్కువగా ఉండే నూనెలను కొబ్బరినూనెలో కలిపి రాయొచ్చు. లేదంటే నచ్చిన నూనెకు లావెండర్, టీట్రీ వంటి ఎసెన్షియల్ ఆయిల్లను రెండు మూడు చుక్కలు కలిపి రాసుకున్నా మంచిదే. పొట్టు రాలడం కనిపించగానే చాలామంది యాంటీ డాండ్రఫ్ సాంపూలకు ఆరిపోతారు. ఇది మంచిది కాదు. పైగా మాడు మరింత పొడిబారుతుంది. కాబట్టి, సల్ఫేట్లు లేని షాంపూలకు మారండి. ఎంత హాయిగా అనిపించినా వేడి ఎక్కువగా ఉన్న నీటిని స్నానానికి వాడొద్దు. ఇవి తేమను హరించడమే కాదు, జుట్టునీ గడ్డిలా మారుస్తాయి. కాబట్టి, వీటికీ దూరంగా ఉండాలి గాల్లో తేమ తగ్గడం వల్లే ఈ సమస్యలంతా. వీలుంటే ఇంట్లో హ్యుమిడిఫయర్ ఏర్పాటు చేసుకుంటే ఇంకా మేలు. అలాగే హీటింగ్ స్టైల్స్, రసాయనాల ఉత్పత్తులకు ఈ కాలం వీలైనంత దూరంగా ఉండాలి. దాంతోపాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే అవిసెలతోపాటు గుడ్డు, నట్స్, బాదం వంటివి ఎక్కువగా తీసుకోవాలి. అప్పుడే మాడు ఆరోగ్యంగా ఉండి, కురులూ బలహీనమవకుండా ఉంటాయి. గమనించుకుంటారుగా మరి? ◻

## ఐర్లాండ్ తొలి మహిళా ప్రెసిడెంట్



**ప్రపంచవ్యాప్తంగా మహిళా శక్తినీ నాయకత్వాన్నీ చాటుతూ.. తాజాగా ఐర్లాండ్‌కి అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు కేథరీన్ కొన్నోలి. మేరీ రాబిన్సన్, మేరీ మెక్ అలీస్‌ల తరవాత ఆ దేశానికి ఎంపికైన మూడో మహిళా ప్రెసిడెంట్ ఈమె!**

'ఐరిష్ భాష పునరుద్ధరణ, వాతావరణ పరిరక్షణ, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు ఉండేలా చూడటం, వలస రాజ్యాల వారసత్వ నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తా'నని ప్రమాణం చేశారు కేథరీన్ కొన్నోలి. గత బ్రిటిష్ పాలనకు నిలయంగా ఉన్న డబ్లిన్ కోటలో 68 ఏళ్ల ఈ మాజీ న్యాయవాది.. ఐర్లాండ్ 10వ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు తీసుకున్నారు. స్వతంత్ర వామపక్ష శాసన సభ్యులుగా పోటీచేసి మరీ అధ్యక్ష పదవికి ఎంపికవడం చెప్పుకోదగ్గ విశేషం. ప్రతిపక్ష వామపక్ష పార్టీలన్నింటినీ ఏకం చేసి, యువ ఓటర్లను ఉత్తేజపరిచి, అధికార పార్టీ అభ్యర్థి హీథర్ హంఫ్రీస్‌ను 64 శాతం ఓట్లతో ఓడించారు. ఇంతవరకూ ఏ ప్రెసిడెంట్‌కీ ఇంత మెజారిటీ రాలేదట. 'ఏకాభిప్రాయాన్ని వ్యతిరేకించడానికీ భయపడని అధ్యక్షులు ఐర్లాండ్‌కి అవసరమంటూ ఈమె చేసిన ప్రచారం ఫలించిందనే చెప్పాలి. నిజానికి ఐర్లాండ్‌లో అధ్యక్ష పదవి నామమాత్రమే. కానీ ఆ దేశ మూడో అధ్యక్షురాలిగా, తొలి మహిళా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన మేరీ రాబిన్సన్ విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. తరవాత ఆ పదవిలోకి వచ్చినవాళ్లూ ఆ పదవి పరిమితులను విస్తరింపజేసి జాతీయ, అంతర్జాతీయ సమస్యల్ని చర్చించి పరిష్కారం చూపగలిగేలా చేశారు. ఆ పద్ధతినే కొన్నోలీ కూడా కొనసాగించాలని భావిస్తున్నారు. ఈ పదవిలో ఈమె ఏడేళ్లు ఉంటారు.

**తొమ్మిదో సంతానం :** ఈమె తండ్రి ఓడలు, పడవల తయారీలో పనిచేసేవారు. తల్లి గృహిణి. వీళ్లకి ఏడుగురు అమ్మాయిలు, ఏడుగురు అబ్బాయిలు. తొమ్మిదో సంతానం కొన్నోలి. తొమ్మిదేళ్ల వయసులో తల్లి మరణించడంతో తండ్రి, అక్కల సంరక్షణలోనే పెరిగారు. 'ఆదర్శ విలువలున్న కుటుంబంలో పుట్టి పెరిగాను. మా నాన్న మమ్మల్ని ఎంతో కష్టపడి పెంచారు. అంత పెద్ద కుటుంబంలో పెరిగాను కాబట్టి అందరి అభిప్రాయాల్నీ గౌరవిస్తూ ముందుకెళ్లడం నాకు సహజంగానే వచ్చింది' అంటారీమె. విద్యార్థి దశలోనే వృద్ధులకు చెందిన స్వచ్ఛంద సంస్థలతో పనిచేసిన కొనోనలి.. సైకాలజీలో మాస్టర్స్ చేశాక కొంతకాలం క్లినికల్ సైకాజిస్ట్‌గానూ పనిచేశారు. న్యాయవిద్య మీద ఆసక్తితో అదీ పూర్తిచేసి న్యాయవాదిగానూ సేవలందించారు. మారథాన్ రన్నర్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కూడా. మంచి వక్త. 2020లో ఐరిష్ పార్లమెంట్‌కు డిప్యూటీ స్పీకర్‌గానూ ఎన్నికయ్యారీమె. తాజాగా తనదైన ప్రచార వ్యూహాలతో సోషల్ మీడియా స్టార్‌గానూ మారిన ఈ కొతనత ప్రెసిడెంట్.. ఐర్లాండ్ పాలన యంత్రాంగంలో ఎలాంటి మార్పు తీసుకురానున్నారో వేచి చూడాల్సిందే. ! ◻

## సుబ్రహ్మణ్యషష్ఠి

శివుని రెండవ కుమారుడైన సుబ్రహ్మణ్యస్వామి కుమారస్వామి, కార్తీకేయుడు, స్కందుడు, షణ్ముఖుడు, మురుగన్, గుహుడు అనే మొదలగు పేర్లతో పిలవబడుతున్నాడు. మార్గశిర శుద్ధ షష్టిని సుబ్రహ్మణ్య షష్టి అని అంటారు. దీనినే ,సుబ్బరాయుడు షష్టి అని ,తమిళులు దీనిని స్కంద షష్టి అని అంటారు. దేవేంద్రుడు మార్గశిర శుద్ధ షష్ఠినాడు దేవసేనతో సుబ్రహ్మణ్యస్వామి వారికి అత్యంత వైభవంగా వివాహము జరిపించిన రోజునే "శ్రీ సుబ్రహ్మణ్య షష్ఠి" గా వ్యవహరిస్తారు. కుమారస్వామి మాతృగర్భం నుండి పుట్టిన వాడు కాదు, కథా క్రమంలో పుత్రుడిగా పార్వతి పరమేశ్వరులు స్వీకరించారు. పూర్వం మూడులోకాలను భయభ్రాంతులచే పీడిస్తున్న "తారకా సురుడు" అనే రాక్షసుని బారి నుండి రక్షణ పొందుటకై దేవతలు బ్రహ్మదేవుని శరణువేడారు. అప్పుడు ఆ బ్రహ్మ వారికి ఒక సూచన చేసాడు. ఈ తారకాసురుడు అమిత తపోబల సంపన్నుడు, బలశాలి కావునా చంపడం మన తరంకాదు కాని ఈశ్వర తేజాంశ సంభవుని వల్లనే వీడికి మరణము ఉంటుంది అనిచెప్పాడు. కావున మీరు శివుడికి హిమవంతుని పుత్రిక అయిన పార్వతీదేవితో వివాహం జరిపించండి. వారికి కలుగు పుత్రుడే తారకాసురుని సంహరించగల సమర్థుడు అవుతాడు అని తరుణోపాయం చెప్పాడు. దేవతలు శివున్నిఒప్పించి పార్వతితో పెళ్లి జరిపించారు. ఒకనాడు పార్వతీ పరమేశ్వరులు ఏకాంత ప్రణయా నందగా ఉన్నసమయంలో అగ్నిదేవుడు పావురం రూపంలో వారి ఏకాంత మందిరంలోకి ప్రవేశిస్తాడు. అది గమనించిన పరమ శివుడు తన దివ్య తేజస్సు ను ఆ అగ్నిహోత్రునిలోకి ప్రవేశపెడతాడు. దానిని భరించలేక ఆ దివ్య తేజమును గంగానదిలో విడచి పెడతాడు. ఆ తేజము ఆ సమయమందు ఆ నదిలో స్నానమాడుచున్న షట్కృత్తికల దేవతల గర్భాన ప్రవేశిస్తుంది. ఆ రుద్రతేజమును వారు భరించలేక పొదలలో విసర్జిస్తారు. ఆరుముఖాల తేజస్సు తో ఒక దివ్యమైన బాలుడుగా ఉద్భవిస్తాడు. ఈ విషయం తెలుసుకున్న పార్వతీ పరమేశ్వరులు రుద్రాంశ సంభూతునిగా ఆ షణ్ముఖుని అక్కున చేర్చుకుని కైలాసం తీసుకుని వెళతారు. ఆరుముఖాలు కలవాడు అగుటవల్ల షణ్ముఖుడని, కార్తికేయుడని, అతడు గౌరీశంకరుల పుత్రుడగుటచే కుమారస్వామి అని, సుబ్రహ్మణ్యస్వామి అని పేర్లతో పిలువబడ్డాడు.

- పాలపర్తి సంధ్యారాణి

## మెరిసే చర్మానికి ద్రాక్ష గింజల నూనె



మచ్చలు, ముడతలు లేని, వృద్ధాప్య ఛాయలు దరిచేరని మృదువైన మెరిసే చర్మం ప్రతి మహిళ కోరిక. అందుకు అనుగుణంగా ఎన్నో చర్మసంరక్షణ విధానాలను పాటిస్తుంటారు కూడా. కానీ ద్రాక్ష గింజల నూనెను వాడి చూశారా.. దీనివల్ల బోలెడు ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు నిపుణులు..అవేంటంటే..

✦. దీని తేలికైన స్వభావం అన్ని నూనెల్లా చర్మరంధ్రాలకు అడ్డుపడదు. ఇట్టే చర్మంలో ఇంకిపోతుంది కూడా. జిడ్డు ఉండదట. అందుకే ఏ కాలంలో అయినా దీన్ని మాయిశ్చరైజర్‌గా ఉపయోగించొచ్చు. మేకప్ తీశాక క్లీన్‌అప్‌లకూ వాడొచ్చట.

✦ ఈ నూనెలోని న్యూట్రియంట్లు, యాంటీఆక్సి డెంట్లు, విటమిన్ ఇ, పాలీఫినాల్స్.. వంటివి ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటినిక సహాయపడతాయి. కాలుష్యం వల్ల చర్మంపై పేరుకుపోయే పిగ్మెంటేషన్‌ను తొలగిస్తాయి.

✦ దీనిలో ఉడే లినోలిక్ ఆమ్లం చర్మ రంధ్రాలు ఉత్పత్తి చేసే నూనెలను సమతులనయం చేస్తుంది. తద్వారా ముఖానికి తాజాదనాన్ని అందిస్తుంది.

✦ ఆస్ట్రింజెంట్ ముడతలు, సాగే గుణం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది అన్ని చర్మరకాలకు అనువైనది. రాత్రుళ్లు నిద్రోయే ముందు ముఖం చల్లని నీళ్లతో శుభ్రం చేసుకుని రెండు నంచుచి మూడు చుక్కలు అప్లైచేసి.. పది నిమిషాలు తేలికగా మసాజ్ చేస్తే చాలు. మెరిసే చర్మం మీ సొంతమవుతుంది. ◻

## నాటు కోడి మసాలా



ఆసక్తి, అభిరుచి ఉండాలే గానీ.. చికెన్‌తో ఎన్నో రకాలు చేయొచ్చు. నాటుకోడితో మసాలా కూర చేశారంటే ఇంటిల్లిపాదికీ నచ్చేస్తుంది.

**కావలసినవి :** నాటు కోడి మాంసం ఎముకలతో సహా-750 గ్రాములు, ఉల్లిపాయలు-3 టొమాటోలు-4, ఉప్పు-రుచికి తగినంత, వెల్లుల్లి రెబ్బలు-8, అల్లం-అంగుళం ముక్క ఎండుమిర్చి-10, మిరియాల పొడి-టీస్పూన్, ధనియాల పొడి-టేబుల్ స్పూన్, పసుపు-అర టీస్పూన్, నెయ్యి-2 టేబుల్ స్పూన్లు, నూనె టేబుల్ స్పూన్, కొత్తిమీర-గుప్పెడు.

**తయారీ :** చికెన్ ముక్కలను కడిగి, ఉప్పు, పసుపు వేసి అరగంట మ్యారినేట్ చేయండి. అల్లం, వెల్లుల్లి, ఎండుమిర్చి మిరియాలను వేయించండి. అవి చల్లారాక.. మెత్తగా నూరి.. మసాలా పేస్ట్ సిద్ధం చేయండి. ఉల్లి, టొమాటోలను సన్నగా తరగాలి. ప్యాన్‌లో నెయ్యి, నూనె వేసి ఉల్లి తరుగును బంగారురంగు వచ్చే వరకూ వేయించండి. అందులో టొమాటో ముక్కలు జోడించండి. అవి మెత్తగా ఉడికాక. సిద్ధం చేసుకున్న మిర్చి మసాలా పేస్ట్‌ను చేర్చండి. నిమిషం తర్వాత.. మ్యారినేట్ చేసిన చికెన్ ముక్కలు జతచేసి ఐదు నిమిషాలు వేయించండి. కొన్ని నీళ్ల పోసి మూత పెట్టి సన్నసెగమీద 30 నుంచి 40 నిమిషాలు ఉడికించండి. చివర్లో కొత్తిమీర వేసి దించేయండి. నాటు కోడి అయితేనే టేస్ట్ అద్భుతంగా ఉంటుందని గుర్తుంచుకోండి. నెయ్యి వాడటం వల్ల మసాలాకు స్మోకీ ఫినిష్ వస్తుంది. మిరియాలు సరిపడవు అనుకుంటే కొంచెం మోతాదు తగ్గించవచ్చు. కానీ అసలు రుచికి వీటి ప్రభావం తోడవుతుంది. నూనె తేలుతూ బంగారు రంగులో పసందుగా కనిపించే ఈ కోడి కూరను కొత్తిమీర, నిమ్మచెక్కలతో గార్నిష్ చేసి పక్కన అన్నం బౌల్ ఉంచారంటే.. నోరూరిస్తూ ఎప్పుడెప్పుడు తిందామా అనిపిస్తుంది. ◻

# తెర

## 'పెద్ది' చికిరి చికిరికి భారీ హైప్



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ భారీ పాన్ ఇండియా మూవీ పెద్ది నుండి ఫస్ట్ సింగిల్ చికిరి చికిరి సాంగ్ ప్రపంచవ్యాప్తంగా ఒక వేడుకగా మార్చింది. విడుదలైన నిమిషం నుండే ఈ పాట ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను అదరగొట్టింది. అకాడమీ అవార్డు విన్నర్ ఎ.ఆర్. రెహమాన్ స్వరపరిచిన చికిరి చికిరి ఖండాలలో ప్రతిధ్వనించింది. భాషా సరిహద్దులను అప్రయత్నంగా దాటింది. వైరల్ బీట్‌లు, జానపద మూలాలున్న పల్స్, సినిమాటిక్ సౌండ్‌స్కేప్ ప్రపంచంలోని ప్రతి మూల నుండి శ్రోతలను అలరించాయి. అన్ని భాషల్లో సాంగ్ 100+ మిలియన్ల వ్యూస్ ని క్రాస్ చేసింది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్న పెద్ది విడుదలకు ముందే భారీ హైప్ సృష్టించింది. తొలి సింగిల్‌నే గ్లోబల్ చార్ట్‌బస్టర్‌గా మారడంతో, సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశాన్ని తాకాయి. రాబోయే ఏడాది పెద్ది బిగ్గెస్ట్ గ్లోబల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'ఆంధ్ర కింగ్ తాలూకా' స్పెషల్ మూవీ



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ ఖిఆంధ్ర కింగ్ తాలూకాఖి తో అలరించబోతున్నారు. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. హైఆక్టేన్ ఎనర్జీ, రొమాన్స్, అభిమానులతో కూడిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర ఆన్‌స్క్రీన్ సూపర్‌స్టార్ పాత్రను పోషిస్తున్నారు. వివేక్ మెర్విన్ స్వరపరిచిన ఈ సినిమా సంగీతం ఇప్పటికే అందరినీ ఆకట్టుకుంది, నాలుగు పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారాయి. ట్రైలర్ అద్భుతమైన రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలోకి వస్తుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ మహేశ్ బాబు పి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాకి ఆంధ్ర కింగ్ తాలూకా అనే టైటిల్ పెట్టడానికి కారణం ?**

ఈ టైటిల్ కి చాలా మీనింగ్ ఉంది. అది మీరు సినిమా చూస్తున్నప్పుడు అర్థమవుతుంది. ఇప్పటివరకు ఈ సినిమా నుంచి బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ కి చాలా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది.

**ఆంధ్ర కింగ్ క్యారెక్టర్ కోసం ఉపేంద్ర గారిని తీసుకోవడానికి కారణం?**

రానా గారు ఉపేంద్ర గారితో ఒక ఇంటర్వ్యూ చేయడం చూశాను. అందులో ఉపేంద్ర గారు నేను బయటకంటే సినిమాలోనే రియల్ మనిషి అని చెప్పారు. ఆ మాట నాకు చాలా కనెక్ట్ అయింది.

**ఈ కథ రామ్ గారికి చెప్పినప్పుడు ఆయన రియాక్షన్ ఏమిటి?**


మైత్రి మూవీ మేకర్స్‌కి ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎక్సైట్ అయ్యారు. రామ్ గారు అప్పటికే చాలా పెద్ద స్టార్ డైరెక్టర్స్‌తో వర్క్ చేశారు. నేను ఒక సినిమా మాత్రమే చేసిన దర్శకుడిని. ఆయన కాల్ చేసి 20 నిమిషాల్లో కథ చెప్పగలవా అని అన్నారు. నేను అప్పటికే పూర్తి కథని రాసుకున్నాను. ఆయనకి ఏది చెప్పాలి ఏది చెప్పకూడదని రాత్రంతా ఆలోచించాను. ఆయనకి కలిసి కథ చెప్పాను. పూర్తి కథ విన్నారు. తర్వాత మైత్రి మూవీ మేకర్స్ నుంచి నాకు కాల్ వచ్చింది. 'ఆయన ఫస్ట్ సిట్టింగ్లో ఒకే చేసిన కథ ఇదే' అని చెప్పారు. చాలా ఆనందంగా అనిపించింది

## సేతుపతి షూటింగ్ పూర్తి



వెర్సటైల్ హీరో విజయ్ సేతుపతి, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ క్రేజీ కాంబినేషన్‌లో మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పూరిసేతుపతి షూటింగ్ పూర్తయింది. ఇంటెన్స్ మాస్‌యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రారంభమైన ఈ చిత్రం చిత్రీకరణ చివరి రోజు పూరి, విజయ్ సేతుపతి, చార్మీ కౌర్ మధ్య ఎమోషనల్ మూమెంట్స్ కి సంబధించిన వీడియోను టీం విడుదల చేసిందివీడియోలో, పూరి, మొత్తం యూనిట్‌తో కలిసి పనిచేయడాన్ని తాను ఎంతగా మిస్ అవుతున్నానో విజయ్ సేతుపతి తెలియజేస్తూ, ఈ ప్రయాణాన్ని మెమరబుల్, ఆనందకరమైన అనుభవంగా చెప్పారు. పూరి, చార్మీ తమ భావాలను పంచుకున్నారు.

## 'స్వయంభు' శివరాత్రికి



పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ కార్తికేయ 2తో దేశవ్యాప్తంగా ప్రశంసలు పొందిన నిఖిల్, ఇప్పుడు తన ప్రతిష్టాత్మక 20వ చిత్రం 'స్వయంభు'తో ప్రేక్షకులను ఆకర్షించబోతున్నాడు. భారీ స్థాయిలో నిర్మించబడిన ఈ హిస్టారికల్ యాక్షన్ ఎపిక్ కి భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహించారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్ పై భువన్, శ్రీకర్ నిర్మించారు. ఠాగూర్ మధు సమర్పిస్తున్నారు. టాప్ క్లాస్ నిర్మాణ విలువలు, పవర్ ఫుల్ పాన్‌ఇండియా విజన్ తో వస్తున్న స్వయంభు నిఖిల్ అత్యంత ప్రతిష్టాత్మక వెంచర్లలో ఒకటిగా నిలుస్తుంది. ఈ రోజు మేకర్స్ భారీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. రెండు సంవత్సరాల ప్రయాణం,170 రోజుల ఇంటెన్స్ షూటింగ్ తర్వాత ఈ మహత్తర చిత్రీకరణ పూర్తి చేసిందని టీం గర్వంగా ప్రకటించింది.

## అఖండ 2 బ్లాక్ బస్టర్



అఖండ 2లో బాలయ్య బాబు విశ్వరూపం చూస్తారు. ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌కి గూస్‌బంప్స్ రావడం ఖాయం: ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్ గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా ఖిఅఖండ 2: తాండవంఖి. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2: తాండవం' 2D, 3D రెండు ఫార్మాట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫైట్ మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.అఖండ 2' ఫైట్స్ ఎంత కొత్తగా ఉండబోతున్నాయి ? అఖండకి మించిన అంచనాలు అఖండ 2 పై ఉన్నాయి. అఖండలో బాలకృష్ణ గారి పాత్రని అఖండగా పరిచయం చేశారు.

## 'ద్రౌపది 2' ఫస్ట్ లుక్



నేతాజి ప్రొడక్షన్స్, జిఎం ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ల మీద రిచర్డ్ రిషి హీరోగా సోల చక్రవర్తి నిర్మింస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది 2' ఈ మూవీని మోహన్. జి తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. హీరోయిన్ రక్షణ ఇందుచూడన్ పోషిస్తున్న ద్రౌపది దేవీ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ద్రౌపది దేవిగా రక్షణ ఎంతో గాంభీర్యంగా, ఎంతో హుందాగా కనిపిస్తున్నారు. ఆమె కట్టూబొట్టూ, ఆహార్యం ఇలా అన్నీ కూడా మెప్పించేలా ఉన్నాయి. వెనకాల బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్న సెట్ వర్క్‌ని చూస్తుంటే సినిమా స్కేల్ ఏంటో అర్థం అవుతోంది. భారీ బడ్జెట్‌తో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మాత గొప్పగా ఈ మూవీని నిర్మిస్తున్నాడని తెలుస్తోంది.

## 'జిగ్రీస్' 14న రిలీజ్



నాన్న బిజినెస్, అమ్మ గృహిణి. నాన్నకు కూడా సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది. అయితే ఆయనకు వీలు కాలేదు. నేను కూడా చిన్నప్పటి నుంచి నటనపై ఉన్న ఇష్టంతో అష్టాచమ్మా చిత్రంలో హీరో చిన్నప్పటి పాత్రలో నేను నటించాను. కొన్ని షార్ట్ ఫిల్మ్స్‌లో యాక్ట్ చేశాను. మహేంద్ర చక్రవర్తిగారి దగ్గర యాక్టింగ్‌లో శిక్షణ తీసుకున్న తర్వాత సినీ ఇండస్ట్రీలో అవకాశాల కోసం మరింత గట్టిగా ప్రయత్నించాను. RRRకోసం రాజమౌళిగారు ఆడిషన్స్ చేస్తున్నారని తెలిసింది. అయితే నాకు చిన్న యాక్సిడెంట్ కారణంగా చెయ్యి ఫ్రాక్చర్ అయ్యుండింది. అయినా కూడా ఆడిషన్ చివరి రోజు అని తెలిసి వెళ్లాను. అప్పటికే చాలా మంది ఆడిషన్స్ చేసున్నారు. నేను ఫ్రాక్చర్‌తో ఉన్నప్పటికీ ఆడిషన్‌లో పాల్గొన్నాను. అది నచ్చటంతో ఆ మూవీలో ఓ చిన్న రోల్ చేశాను. అది ఎడిటింగ్‌లో పోయింది. అయితే ఆ మూవీకి చేసిన ఆడిషన్.. ఆ సమయంలో నా సిట్యువేషన్ ఇవన్నీ నాలో తెలియని కాన్ఫిడెన్స్ పెంచి ఎనర్జీనిచ్చింది. ఎందుకంటే ఫ్రాక్చర్ అయ్యిందిగా నేను వెళ్లకుండా ఉండుంటే అవకాశం నాకు దక్కేది కాదు. కష్టపడ్డాను కాబట్టి అంత పెద్ద సినిమాలో యాక్ట్ చేసే చాన్స్ వచ్చింది. ఏదేమైనా యాక్టర్‌గా నిరూపించుకోవాలనే పట్టుదలకు.. ఇంకా ఎక్కువ కష్టపడితే కచ్చితంగా మంచి అవకాశాలు వస్తాయనే ధైర్యం వచ్చింది. దీంతో 100కి పైగా ఆడిషన్ వీడియోస్ షూట్ చేసి యూ ట్యూబ్‌లో అప్ లోడ్ చేశాను.

# సుల్తాన్ అజ్లాన్ కప్‌లో భారత్ ఓటమి

## 2-3 తేడాతో బెల్జియం విక్టరీ




**న్యూఢిల్లీ:** సుల్తాన్ అజ్లాన్ షా కప్-2025 టోర్నమెంట్‌లో భారత్ బెల్జియం చేతిలో పరాజయం పాలైంది. సుల్తాన్ అజ్లాన్ షా కప్‌లో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో భారత పురుషుల హాకీ జట్టును బెల్జియం 2 -3 తేడాతో ఓడించింది. భారత్ తరపున అభిషేక్, శిలానంద్ లక్రా గోల్స్ కొట్టగా, బెల్జియం తరపున రోమన్ దువేకోట్ రెండు సార్లు, నికోలస్ డి కెర్పెల్ ఒక గోల్ మొత్తంగా 3 గోల్స్ చేశారు. భారత్ తొలి క్వార్టర్‌లో రెండు పెనాల్టీ కార్నర్‌లతో సహా బెల్జియం ఒత్తిడిని బాగా ఎదుర్కొంది. గోల్ కీపర్ పవన్ కీలక సేవ్‌లను అందించాగా, భారత్ క్రమంగా మరింత నియంత్రణ సాధించింది. అయితే 17వ నిమిషంలో దువేకోట్ పవన్‌ను ఓడించి బెల్జియం ఆధిక్యంలోకి వెళ్లింది. దిల్‌ప్రీత్ సింగ్ ద్వారా గోల్ సాధించినట్లు భారత్ భావించినా, ఆ గోల్ రద్దయింది. దీంతో బెల్జియం హాఫ్ టైం ముగిసే సమయానికి 1-0 ఆధిక్యంలో ఉంది. పునఃప్రారంభం తర్వాత భారత్ ప్లేయర్ అభిషేక్ 33వ నిమిషంలో గోల చేసి స్కోరును సమం చేశాడు. మూడవ క్వార్టర్ చివరిలో కెర్పెల్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చడంతో బెల్జియం తిరిగి ఆధిక్యంలోకి వచ్చింది. నాల్గవది ప్రారంభంలో దువేకోట్ ఆధిక్యాన్ని పెంచుకున్నాడు. భారత్ పట్టుదల కొనసాగించడంతో 57వ నిమిషంలో రబిచంద్ర సింగ్ క్రాస్ నుండి లక్రా ఒక గోల్‌ను వెనక్కి తీసుకున్నాడు. ఇది ఉత్కంఠభరితమైన ముగింపును ఏర్పాటు చేసింది. చివరి నిమిషాల్లో మోహిత్ హెచ్ఎస్ కీలకమైన సేవ్ చేసి బెల్జియన్ నాల్గవ గోల్‌ను సాధించి గెలుపొందింది.


### వరల్డ్ యూత్ ఛాంపియన్‌షిప్‌లో

# తొలిసారి ఫైనల్స్‌కు భారత్

## బాలికల విభాగంలో కాంస్యం



**న్యూఢిల్లీ:** ప్రపంచ యువ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ ఫైనల్‌కు చేరుకుంది. భారత టేబుల్ టెన్నిస్ చరిత్రలో తొలి సారిగా, అండర్ 19 బాలుర జట్టు రొమేనియాలో జరిగిన ఈ టోర్నీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్స్‌లో బలీయమైన ప్రత్యర్థి చైనీస్ తైపీని ఓడించింది. రైజింగ్ స్టార్లు అంకుర్ భట్టాచార్జీ, పిబి అభినందన్ మరియు ప్రియానుజ్ భట్టాచార్యలతో కూడిన భారత జట్టు 3-2 తేడాతో విజయం సాధించిబంగారు పతకపోరుకు దూసుకెళ్లింది. సెమీఫైనల్‌లో భట్టాచార్జీ భారతదేశానికి మంచి ఆరంభాన్ని అందించాడు, హ్సు హ్సి యెన్‌చియాపై తన మొదటి మ్యాచ్‌ను 3-2 తేడాతో గెలుచుకున్నాడు. తదుపరి మ్యాచ్‌లో కువో గువాన్‌హాంగ్ అభినందన్‌ను 3-1 తేడాతో ఓడించడంతో చైనీస్ తైపీ సమం చేసినప్పటికీ, భట్టాచార్య లిన్ చిన్‌టింగ్‌పై పోరాడి 3-2 తేడాతో భారత్‌ను తిరిగి ఆధిక్యంలోకి తెచ్చాడు. అయితే చైనీస్ తైపీ మరోసారి పోరాడి సమం చేసింది. కువో భట్టాచార్జీని వరుస గేమ్‌లలో 3-0 తేడాతో ఓడించాడు. కానీ మొదటి మ్యాచ్‌లో ఓడిపోయిన అభినంద్, హ్సుపై 3-0 తేడాతో విజయం సాధించి భారత్‌కు ప్రసిద్ధ విజయాన్ని నమోదు చేశాడు. అంతకుముందు, క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ ఫ్రాన్స్‌ను 3-0 తేడాతో ఓడించి, చైనీస్ తైపీతో సెమీఫైనల్ పోరుకు సిద్ధమైంది. కాగా భారత అండర్ 15 బాలికల జట్టు సెమీఫైనల్లో దక్షిణ కొరియా చేతిలో 0-3 తేడాతో ఓడిపోయి కాంస్య పతకానికి పరిమితమైంది. అంకోలికా చక్రవర్తి, దివ్యాంశి భౌమిక్, అనన్య మురళీధరన్‌లతో కూడిన భారత జట్టు దక్షిణ కొరియన్లకు ఏమాత్రం సరితూగలేకపోయింది. ఈ అమ్మాయిలు అంతకుముందు క్వార్టర్ ఫైనల్స్‌లో జర్మనీని 3-1 తేడాతో ఓడించారు.




### ఫిఫా ప్రపంచ కప్:

# ఫైనల్‌కు పోర్చుగల్

**న్యూఢిల్లీ:** ఫిఫా అండర్17 ప్రపంచ కప్ టోర్నీలో పోర్చుగల్ పెనాల్టీ షూటౌట్‌లో బ్రెజిల్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. దీంతో ఈ నెల 27న జరిగే ఫైనల్‌లో ఆస్ట్రియా, పోర్చుగల్ తలపడనున్నాయి. అదే రోజు బ్రెజిల్, ఇటలీ మధ్య మూడో స్థానం కోసం మ్యాచ్ జరుగుతుంది. పోర్చుగల్, ఆస్ట్రియా రెండు జట్లూ తొలిసారి ఫైనల్‌కు చేరుకోవడంతో అండర్17 ఫిఫా ప్రపంచ కప్‌లో కొత్త ఛాంపియన్ వస్తాడు. సడన్ డెత్‌లో పోర్చుగల్ బ్రెజిల్‌ను 6-5 తేడాతో ఓడించగా, ఆస్ట్రియా ఇటలీని 2-0 తేడాతో ఓడించింది. టోర్నమెంట్‌లో అత్యధిక గోల్స్ చేసిన మోజర్ (ఏడు ఆటల్లో ఎనిమిది గోల్స్) ఈ మ్యాచ్‌లో 57వ నిమిషంలో స్కోరింగ్‌ను ప్రారంభించి త్రూ బాల్‌ను గోల్‌గా మార్చాడు. రెండవ అర్ధభాగంలో స్టాపేజ్ సమయంలో అద్భుతమైన ఫ్రీ కిక్‌తో ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. ఇక పోర్చుగల్, బ్రెజిల్ మధ్య జరిగిన మరో సెమీఫైనల్ చాలా క్లిష్టంగా మారింది. మొత్తం ఆటలో 35 ఫౌల్‌లు ఉండగా, 4 షాట్లు మాత్రమే ప్రతి వైపు నుండి రెండు లక్ష్యాన్ని చేరుకున్నాయి. అయితే, పోర్చుగల్ గోల్ కీపర్ రొమారియో కున్హా ఎట్టకేలకు గోల్‌ను కాపాడుకున్నాడు. మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌లకు దారితీసిన రెండు ప్రయత్నాలను అడ్డుకున్నాడు. రెండు జట్లు మొదటి నాలుగు స్పాట్ కిక్‌లను గోల్‌గా మార్చాయి. కున్హా పోర్చుగల్ తరపున ఐదవ పెనాల్టీని మిస్ చేసి, దాన్ని బార్ మీదుగా షూట్ చేశాడు. బ్రెజిల్ ఆట గెలిచే పరిస్థితిలో రువాన్ పాబ్లో వుడ్‌వర్క్‌ను కొట్టాడు. జోస్ నెటో పోర్చుగల్ తరపున ఏడవ పెనాల్టీని గోల్ చేశాడు. ఇదే సమయంలో ఏంజెలో కాండిడో బ్రెజిల్ తరపున గోల్ చేయడంలో విఫలమయ్యాడు. దీంతో పోర్చుగల్ తన మొట్టమొదటి అండర్ 17 ప్రపంచ కప్ ఫైనల్‌కు చేరుకుంది.

# టెస్టులో విజయం దిశగా సౌతాఫ్రికా

## 522 రన్స్ వెనుకబడిన టీమిండియా



**న్యూఢిల్లీ:** భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం దిశగా దూసుకువెలుతోంది. 549 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. సాయి సుదర్శన్ (2), కుల్దీప్‌యాదవ్ (4) లు క్రీజులో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించడానికి ఆఖరి రోజు 8 వికెట్లు అవసరం కాగా భారత్ గెలవాలంటే 522 పరుగులు చేయాల్సి ఉంది. 549 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు శుభారంభం దక్కలేదు. ఓ సిక్స్, ఓ ఫోర్ కొట్టి ఊపుమీద కనిపించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ 13 రన్స్‌కే ఔట్ అయ్యాడు. మార్కో జాన్సెన్ బౌలింగ్ షాట్‌కు యత్నించగా బంతి బ్యాట్ ఎడ్జ్ తీసుకుని వికెట్ కీపర్ చేతుల్లో పడింది. దీంతో భారత్ 17 పరుగుల వద్ద తొలి వికెట్‌ను కోల్పోయింది. ఇక మరికాసేపటికే ఆరంభం నుంచి ఇబ్బంది పడుతున్న కేఎల్ రాహుల్ (6) స్పిన్నర్ సైమన్ హార్మర్ చేతిలో క్లీన్ బౌల్డ్ అయ్యాడు.

దీంతో భారత్ 22 రన్స్‌కు 2 వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడింది. నైట్ వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్‌తో కలిసి వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ మరో వికెట్ పడకుండా రోజును ముగించారు. అంతకముందు నాలుగో రోజు 26/0 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 5 వికెట్ల నష్టానికి 260 పరుగుల వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. సఫారీ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ (94) తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. టోని డి జోర్జి (49), రికెల్‌టన్ (35), వియాన్ ముల్డర్ (35 నాటౌట్) రాణించారు. భారత్ బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు, వాషింగ్టన్ సుందర్ 1 వికెట్ పడగొట్టాడు. కాగా ఈ మ్యాచ్‌లలో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగులు చేసింది. ఆ తరువాత భారత్ 201 పరుగులకు ఆలౌటైంది. దీంతో 288 పరుగుల ఆధిక్యం సఫారీలకు లభించింది.

### టి20 వరల్డ్ కప్‌లో

# పాక్‌తో భారత్ బిగ్ ఫైట్

## ఫిబ్రవరి 15న దాయాదుల పోరు




**న్యూఢిల్లీ:** సొంతగడ్డపై జరగనున్న టీ20 వరల్డ్ కప్ 2026లో భారత్, పాకిస్థాన్ మధ్య మరోసారి బిగ్ ఫైట్ జరగనుంది. ఫిబ్రవరి 15న ఈ హై వోల్టేజ్ మ్యాచ్ మ్యాచ్ శ్రీలంక వేదిక కాబోతోంది. ఈ మేరకు మంగళవారం షెడ్యూల్ ఖరారైంది. తొలిసారి ఈ మెగా టోర్నీకి అర్హత సాధించిన 20 టీముల్లో భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్, కెనడా, ఇటలీ, నెదర్లాండ్స్, జింబాబ్వే, నమీబియా, ఒమన్, నేపాల్, యూఏఈ ఉన్నాయి. ఐదు జట్లు 4 గ్రూప్ లుగా విభజించబడతాయి. తొలి 2 స్థానాల్లో నిలిచిన జట్లు తదుపరి రౌండ్‌కు అర్హత సాధిస్తాయి. సూపర్8లో మొత్తం 8 జట్లు 4 జట్లతో రెండు గ్రూప్‌లుగా విభజించబడతాయి. ఒక్కో జట్టు మిగిలిన టీముతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. నాలుగింటిలో టాప్2 లో ఉన్న జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. ఈ టోర్నీలో ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. వీటితో పాటు, యూఎస్ఏ, నమీబియా, నెదర్లాండ్స్ కూడా ఇందులో ఉన్నాయి. పాకిస్థాన్ తమ మ్యాచ్ లన్నీ శ్రీలంకలోని ఆడనుంది. టీమిండియా షెడ్యూల్ చూస్తే ఫిబ్రవరి 7న ప్రారంభ మ్యాచ్ లో యూఎస్ఏ తో తలపడుతుంది. ముంబై వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. ఫిబ్రవరి 12 న నమీబియాతో ఢిల్లీ వేదికగా, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఫిబ్రవరి 15న కొలంబోలో, లీగ్ దశలో చివరి మ్యాచ్ నెదర్లాండ్స్‌తో అహ్మదాబాద్ వేదికగా ఆడనుంది. సూపర్8కు అర్హత సాధిస్తే వరుసగా మూడు మ్యాచ్‌లు అహ్మదాబాద్, చెన్నై, కోల్‌కతా వేదికలుగా జరుగుతాయి. భారత జట్టు సెమీ ఫైనల్ కు వస్తే ముంబైలో, ఫైనల్ మ్యాచ్ అహ్మదాబాద్ లో ఆడనుంది.

# ఆల్‌టైమ్ రికార్డు స్థాయికి రిలయన్స్




**ముంబయి, నవంబరు 25:** భారత స్టాక్ మార్కెట్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు రికార్డులు సృష్టిస్తున్నాయి. దేశంలోనే అత్యంత విలువైన ఈ కంపెనీ షేరు, మంగళవారం ట్రేడింగ్‌లో ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికిచేరి ఇన్వెస్టర్లకు లాభాల పంట పండించింది. ఈ ర్యాలీతో కంపెనీ మార్కెట్ విలువ రూ. 21 లక్షల కోట్లకు చేరింది. ఈరోజు ఉదయం ట్రేడింగ్‌లో రిలయన్స్ షేరు దాదాపు 2 శాతం లాభపడి, ఇంట్రాడేలో రూ. 1559.60 వద్ద జీవితకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఇదే ఈ షేరుకు 52 వారాల గరిష్ఠ ధర కూడా కావడం విశేషం. ఈ స్టాక్ 52 వారాల కనిష్ఠ ధర రూ. 1114.85 కాగా, అక్కడి నుంచి సుమారు 40 శాతం మేర వృద్ధి చెందింది. రిలయన్స్ షేరు తాజా ర్యాలీకి ప్రముఖ గ్లోబల్ బ్రోకరేజీ సంస్థ జెపి మోర్గాన్ ఇచ్చిన నివేదికే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. జెపి మోర్గాన్ ఈ స్టాక్‌కు ఓవర్‌వెయిట్ రేటింగ్ ఇచ్చింది. అంతేకాకుండా ప్రస్తుత ధర నుంచి 11 శాతం అధికంగా రూ. 1727 టార్గెట్ ధరను అంచనా వేసింది. ఈ సానుకూల నివేదికతో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు ఆసక్తి చూపుతున్నారు. దీనికితోడు ఇటీవల వెలువడిన రెండో త్రైమాసిక (క్యూ2) ఫలితాల్లో కంపెనీ నికర లాభం 9.6 శాతం పెరగడం కూడా షేరుకు కలిసొచ్చింది. గత కొంతకాలంగా ఈ షేరు నిలకడగా కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 27 శాతం, గత ఐదేళ్లలో 60 శాతానికి పైగా లాభాలను అందించింది.

# రెపోరేట్లు తగ్గుతాయన్న సంకేతాలు!



**ముంబయి, నవంబరు 25:** రుణ గ్రహీతలకు త్వరలో శుభవార్త అందే సూచనలు కనిపిస్తున్నాయి. వడ్డీ రేట్లను మరింత తగ్గించేందుకు బలమైన అవకాశాలు ఉన్నాయని భారత రిజర్వుబ్యాంకు (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. రెపో రేటు కోతకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని కీలక సంకేతాలిచ్చారు. అక్టోబర్‌లో జరిగిన ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపిసీ) సమావేశంలోనే భవిష్యత్ రేట్ల కోతపై సూచనలు ఇచ్చామని, ఆ తర్వాత వెలువడిన స్థూల ఆర్థిక గణాంకాలు కూడా సానుకూలంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా, అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతం వద్ద రికార్డు కనిష్టానికి చేరడం రేట్ల తగ్గింపునకు మార్గం సుగమం చేస్తోందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఆహార పదార్థాల ధరలు తగ్గడం, వినియోగ వస్తువులపై పన్నుల కోత వంటివి ఇందుకు దోహదపడ్డాయి. 2025 ప్రథమార్ధంలో ఎంపిసి రెపో రేటును 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన విషయం తెలిసిందే. ఆగస్టు నుంచి దాన్ని స్థిరంగా కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చేనెల (డిసెంబర్)లో జరగనున్న కమిటీ సమావేశంలో రేట్ల కోతపై తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ వెల్లడించారు. ప్రస్తుతం రెపో రేటు 5.5 శాతంగా ఉంది. ఒకవేళ డిసెంబర్‌లో 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే అది 5.25 శాతానికి చేరుతుంది. అదే జరిగితే గృహ, వాహన, ఇతర రుణాలపై ఇఎంఐల భారం గణనీయంగా తగ్గుతుంది. ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యల నేపథ్యంలో ప్రభుత్వ పదేళ్ల బాండ్ల రాబడులు నాలుగు పాయింట్లు తగ్గి 6.48 శాతానికి చేరాయి.



# లేఆఫ్‌ల బాటలో యాపిల్ కూడా!

**శాన్‌ఫ్రాన్సిస్కో, నవంబరు 25:** ప్రపంచంలోనే అత్యంత విలువైన టెక్నాలజీ కంపెనీ యాపిల్ తన గ్లోబల్ సేల్స్ ఆపరేషన్స్‌లో డజన్లకొద్దీ ఉద్యోగాలను తొలగించింది. సాధారణంగా భారీ లేఆఫ్స్‌కు దూరంగా ఉండే యాపిల్‌లో ఈ పరిణామం అత్యంత అరుదు అని చెపుతున్నారు. రెండు వారాల్లో ప్రభావిత ఉద్యోగులకు యాజమాన్యం సమాచారం అందించినట్లు వార్తలు వెలువడ్డాయి. ప్రధానంగా కార్పొరేట్ సంస్థలు, పాఠశాలలు, ప్రభుత్వ ఏజెన్సీలతో పనిచేసే సేల్స్ బృందాలపై ఈ కోతల ప్రభావం పడింది. వీరితో పాటు, కొత్త కస్టమర్లకు ఉత్పత్తి డెమోలు ఇచ్చే బ్రీఫింగ్ సెంటర్ల సిబ్బందిని కూడా తొలగించారు. అయితే, మొత్తం ఎంతమందిని తొలగించారనే దానిపై కంపెనీ స్పష్టతను ఇవ్వ లేదు. ఈ విషయంపై యాపిల్ స్పందిస్తూ తమ కార్పొరేట్ సేల్స్ నిర్మాణాన్ని పునర్ వ్యవస్థీకరిస్తున్నట్లు ధ్రువీకరించింది. మరింత ఎక్కువ మంది కస్టమర్లతో అనుసంధానం కావడానికి, మాసేల్స్‌బృందంలో కొన్నిమార్పులు చేస్తున్నాం. దీనివల్ల తక్కువసంఖ్యలో ఉద్యోగాలపై ప్రభావం పడుతుంది. మేము నియామకాలు కొనసాగిస్తున్నాం. ప్రభావితమైన ఉద్యోగులు కొత్త పాత్రలకు దరఖాస్తు చేసుకోవచ్చని యాపిల్ ప్రతినిధి ఒకరు తెలిపారు. తొలగించిన వారిలో 20నుంచి 30 ఏళ్ల అనుభవం ఉన్న మేనేజర్లు కూడా ఉన్నారు. ఉద్వాసనకు గురైన వారు జనవరి 20లోగా కంపెనీలో మరో ఉద్యోగం వెతుక్కోవాల్సి ఉంటుంది, లేదంటే సెవరెన్స్‌తో పాటు వారిని విధులనుంచి తొలగిస్తారు. ఒకవైపు రికార్డు స్థాయిలో దాదాపు 140 బిలియన్‌డాలర్ల ఆదాయాన్ని ఆర్జిస్తూనే, యాపిల్ ఈనిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగామారింది. అమెజాన్, మెటా వంటి ఇతర టెక్ దిగ్గజాలు కూడా ఇటీవల ఉద్యోగాల కోతలు ప్రకటించిన నేపథ్యంలో యాపిల్ కూడా అదే బాట పట్టడం ఆందోళన కలిగిస్తోంది.

### జిడిపిలో 6%కి కుటుంబీకుల

# ఆదాయ వనరులు

## 2025లో రూ.9.9 లక్షలకోట్లు అని ఆర్థికశాఖ అంచనా




**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశంలో కుటుంబీకుల ఆదాయం ఇప్పటివరకూ ఉన్న పరిస్థితులను పరిశీలిస్తే రూ.9.9 లక్షలకోట్లుగా ఉంది. అంటే జిడిపిలో 6శాతంగా ఉన్నట్లు అంచనా. అంతకుముందు సంవత్సరంలో 5.3శాతంగా ఉన్న ఈ రాబడులు ఈఏడాది గణనీయంగా పెరిగాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇక కుటుంబాల్లో నెలకొన్న ఆర్థిక రుణాలు కూడా గత ఏడాదితో చూస్తే గణనీయంగా తగ్గాయన్నారు. మొత్తంగా 2025 ఆర్థిక సంవత్సరంలో 15.7 లక్షలకోట్ల వ్యయాలుమాత్రమే ఉన్నట్లు తెలిపారు. నికరంగా కుటుంబాల్లో ఆస్తులు 9.9 లక్షలకోట్లకు పెరిగినట్లు తేలింది. రెండేళ్లక్రితం కుటుంబాల్లో ఉన్న పొదుపు జిడిపిలో 4.9శాతంగా నమోదయ్యాయి. 1970 తర్వాత అత్యంత తక్కువస్థాయిలో గృహవాసుల్లో పొదుపు నమోదుకావడం ఇదే తొలిసారి. అలాగే ఇక కుటుంబీకుల్లో రుణభారం కూడా అంతకుముందు త్రైమాసికంలో రూ.18.8 లక్షలకోట్లవరకూ ఉంటే అదికాస్తా జిడిపిలో 4.7శాతానికి తగ్గింది. అంటే 15.7 లక్షలకోట్లుగా ఉంది. వీటన్నింటిని పరిగణనలోనికి తీసుకుని పరిశీలిస్తే రుణభారం గణనీయంగా 16 శాతంనుంచి 12శాతానికి తగ్గినట్లు తెలుస్తోంది. అరక్షిత, రిటైల్‌రుణాల్లో నిబంధనలు కఠినతరం చేయడం కూడా ఇందుకు ఒకకారణంగా చెప్పుకోవచ్చు. ఇక బంగారం తనఖా రుణాలు మాత్రం పెరుగుతున్నాయి. అత్యధికంగావేగంగా లభించే రుణసదుపాయం కావడంతో కుటుంబీకులు బంగారంపై తాకట్టురుణాలకు ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. ఇక మార్కెట్ అనుసంధానిత ఉత్పత్తులపరంగా చూస్తే కుటుంబీకుల ఆర్థికవనరుల్లో 15.1శాతంగా ఉన్నాయి. గత ఏడాది 8.7శాతంగాను, 2023లో 7.3శాతంగాను నమోదయ్యాయి. దీన్నిబట్టిచూస్తే గృహవాసులకు మూలధన మార్కెట్లపై విశ్వాసం పెరుగుతోంది. అదే సమయంలో బ్యాంకు డిపాజిట్ల వాటా కూడా 35.2శాతం తగ్గింది. తక్కువ రిటర్నులు ఇచ్చే సాంప్రదాయ పొదుపు పథకాలనుంచి డిపాజిటర్లు బదలీ కావడమే ఇందుకు మూలం.

### నిరుద్యోగ సమస్యకు కొత్త కార్మికచట్టాలతో

# పరిష్కారం



## ఎస్బీఐ రీసెర్చి నివేదిక వెల్లడి

**న్యూఢిల్లీ,నవంబరు 25:** నిరుద్యోగ సమస్యకు అమలులోకి వచ్చిన కార్మిక చట్టాలు పరిష్కారం చూపే అవకాశం ఉందని భారతీయ స్టేట్‌బ్యాంకు రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. ఈచట్టాల అమలుతో నిరుద్యోగం 1.3 శాతం వరకు తగ్గి, దాదాపు 77 లక్షల కొత్త ఉద్యోగాలు వస్తాయని తాజాగా విడుదల చేసిన నివేదికలో అంచనావేసింది. ఈ ఉపాధి కల్పనతో పాటు వినియోగం కూడా భారీగా పెరగనుందని ఎస్‌బిఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ తెలిపారు. ఒక్కో వ్యక్తి రోజువారీ వినియోగం రూ.66 పెరిగి, దేశవ్యాప్తంగా వినియోగ వ్యయం సుమారు రూ.75,000 కోట్లకు చేరుకుంటుంది. ఇది వినియోగానికి పెద్ద మద్దతునిస్తుందని ఆయన వివరించారు. దేశంలో 44 కోట్లమంది అసంఘటిత రంగంలో పనిచేస్తుండగా, వీరిలో 31 కోట్ల మంది ఈశ్రమ్ పోర్టల్‌లో నమోదయ్యారు. కొత్త చట్టాల వల్ల వీరిలో కనీసం 20 శాతం మంది, అంటే దాదాపు 10కోట్ల మంది సంఘటిత రంగం లోకి మారతారని నివేదిక అంచనా వేసింది. దీంతో దేశంలో సంఘటిత రంగ కార్మికుల వాటా 60.4 శాతం నుంచి 75.5 శాతానికి పెరుగుతుందని పేర్కొంది. రాబోయే 23 ఏళ్లలో సామాజిక భద్రత పరిధి 8085 శాతానికి చేరుకోవచ్చని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం 2019,2020 సంవత్సరాల్లో పార్లమెం టులో ఆమోదించిన నాలుగు కార్మిక కోడ్‌లను ఈ నెల 21నుంచి అమలులోకి తెచ్చిన విషయం తెలి సిందే. ఈ సంస్కరణలు కార్మికులు, యాజమా న్యాలు ఇద్దరికీ సాధికారత కల్పిస్తాయని, తద్వారా దేశం మరింత పోటీతత్వంతో స్వావలంబన దిశగా పయనిస్తుందని నివేదిక అభిప్రాయపడింది.

# మూడోరోజూ మార్కెట్లకు తప్పని నష్టాలు!



**ముంబయి, నవంబరు 25:** దేశీయ ఈక్విటీ మార్కెట్లు వరుసగా మూడోరోజు కూడా స్వల్ప నష్టాలతో గట్టెక్కాయి. నెలవారీ డెరివేటివ్స్ కాల పరిమితి ముగుస్తుండటం, రూపాయి కొంతమేర మెరుగుపడటం వంటివి మార్కెట్లలో అమ్మకాలకు బీజంవేసాయి. ఎస్అండ్‌పి బిఎస్ఇ సెన్సెక్స్ 313.70 పాయింట్లు క్షీణించి 84,587.01 పాయింట్లకు చేరింది. నిఫ్టీ 50 సూచీ 74.70 పాయింట్లు క్షీణించి 25,884.80 పాయింట్లుగా ట్రేడింగ్ ముగించింది. మూడు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1.22శాతం, నిఫ్టీ 1.17 శాతం క్షీణిం చాయి. ఆదాని సంస్థలు 2.71శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.92శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 0.73 శాతం నష్టపోయాయి. ఇక బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.19శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్‌సూచీ కూడా 0.20శాతం వరకూ పెరుగుదల సూచించింది. మార్కెట్లపరంగా చూస్తే బిఎస్ఇలో 2095 కంపె నీల షేర్లు పెరిగాయి. 2076 కంపెనీలు కొంతమేర క్షీణించాయి. 171 కంపెనీలషేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. పదేళ్ల బెంచ్‌మార్క్ బాండ్లు 0.54శాతం క్షీణించి 6.490కి చేరాయి. విదేశ ఈ కరెన్సీ మార్కెట్‌లో డాలరుతో రూపాయి మారకం విలువలు 89.18వద్ద మారకం నడిచింది. ఎంసి ఎక్స్‌లో గోల్డ్ ఫ్యూయచర్స్ డిసెంబరు ఐదో తేదీనాటికి 0.87శాతంగా పెరిగి 1,24,927కి చేరింది. ఇక అమెరికా పదేళ్ల బాండ్లుకూడా 0.17 శాతం పెరిగి 4.028గా నడిచింది. ఇక స్టాక్స్ పరంగాచూస్తే ముత్తూట్ మైక్రోఫిన్ 5.95శాతంగా ఉంది. భారత్ ఎలక్ట్రానిక్స్ కూడా 1.57శాతంగా ఉంది. మాక్స్ ఇండియా 2.41శాతంగా పెరిగితే ఏసిఎంఇ సోలార్ హోల్డింగ్స్ 1.67శాతంగా ఉంది. తెఇఒలయ రోష్ని 1.91శాతం పెరిగింది. అలాగే స్పందన స్ఫూర్తి ఫైనాన్షియల్స్ 3.29శాతం పెరిగింది. కంపెనీకి కొత్త ఎండి రాక కూడా కొంత మద్దతునిచ్చింది. గ్లెన్‌మార్క్ ఫార్మాక్యూటికల్స్ 2.10శాతంగా ఉంది. డెస్కో ఇన్‌ఫ్రాటెక్ 5.39 శాతం ర్యాలీతీసింది. వన్‌పాయింట్‌వన్ సొల్యూ షన్స్ మూడుశాతం పెరిగాయి. ఇక ఐపిఒల పరంగాచూస్తే సుదీప్‌ఫార్మా అంచనాలకు మించి బిడ్లు రాబట్టింది. 98,72,92,575 షేర్లకు బిడ్లు వచ్చినట్లు ప్రకటించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.